ప్రముఖ భాషాశాస్త్రవేత్తలు

ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న



దళిత సాహిత్య పీఠం
విశాఖపట్నం

ప్రముఖ భాషాశాస్త్రవేత్తలు

ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న

దళిత సాహిత్య పీఠం
విశాఖపట్నం

ప్రముఖ భాషాశాస్త్రవేత్తలు

ప్రొఫెసర్ **వెలమల సిమ్మన్న** ఎం.ఏ., పి.హెచ్.డీ.,

డిప్లొమోస్ : సంస్కృతం, హిందీ, తమిళం, ఉర్దూ, లింగ్విస్టిక్స్,
ట్రాన్స్‌లేషన్, ఫంక్షనల్ ఇంగ్లీష్.

ప్రథమ ముద్రణ : 2006 సం॥
ప్రతులు : 500
వెల : 100/-
ప్రతులకు : శ్రీమతి వి. పార్వతి ఎం.కామ్., ఎం.ఏ.,
4 - 39 - 12 / 3, మునిసిఫ్ వారి వీధి,
పెదవాల్తేరు, విశాఖపట్నం - 17

విశాలాంధ్ర బుక్ హౌస్ (అన్ని బ్రాంచీలు)
ప్రజాశక్తి బుక్ హౌస్ (అన్ని బ్రాంచీలు)
నవోదయ బుక్ హౌస్ (హైదరాబాద్)
నవయుగ బుక్ హౌస్ (హైదరాబాద్)

ఫోన్ : 0891 - 2538528
సెల్ : 9440 641617

రచయిత పరిచయం

విద్య	:	ఎమ్.ఎ	1979
		పిహెచ్.డి.	1985
డిప్లమోలు	:	1. సంస్కృతం	1981
		2. హిందీ	1983
		3. తమిళం	1984
		4. ఉర్దూ	1987
		5. లింగ్విస్టిక్స్	1988
		6. ట్రాన్స్‌లేషన్	1991
		7. ఫంక్షనల్ ఇంగ్లీషు	1993
అవార్డ్స్	:	1. రఘుపతి వెంకట రత్నంనాయుడు బెస్ట్ థీసిస్ అవార్డు	1985
		2. బెస్ట్ రీసెర్చర్ అవార్డు	1995

ముద్రిత పరిశోధన వ్యాసాలు : నూట అరవైకి పైగా

రేడియో ప్రసంగాలు : ముప్పై ఐదుకి పైగా

ముద్రిత గ్రంథాలు	:	1. దర్శిని	1994
		2. అడివిబాపిరాజు కథలు, కవిత్వం - పరిశీలన	1995
		3. కళాతపస్వి బాపిరాజు	1996
		4. తెలుగు శబ్ద పరిణామం	1997
		5. తెలుగు భాషా చంద్రిక	1998
		6. జాషువా పిరదౌసి - ఒక పరిశీలన	1999
		7. బాలవ్యాకరణం (సంజ్ఞ, సంధి, సమాస పరిచ్ఛేదాలు - విశ్లేషణ)	2000
		8. రస తరంగిణి	2000
		9. తెలుగు సాహిత్య విమర్శ	2001
		10. తెలుగు భాషా కౌముది	2001
		11. తెలుగు భాషా తత్త్వం	2002

	12.	సాహితీ కిరణాలు	2002
	13.	బాపిరాజు భాషా వైదుష్యం	2002
	14.	ప్రపంచ భాషలు	2003
	15.	సంధి - తులనాత్మక పరిశీలన	2003
	16.	సహృదయలహరి	2003
	17.	తెలుగు భాషా దర్పణం	2004
	18.	తెలుగు భాషా సంజీవిని	2004
	19.	తెలుగు భాషా చరిత్ర	2004
	20.	భాషా శాస్త్ర వ్యాసాలు	2004
	21.	విమర్శ - వివేచన	2004
	22.	నాటకం- పరిశీలన	2005
	23.	ఆధునిక సాహిత్య విమర్శ	2005
	24.	తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు	2005
	25.	ప్రముఖ భాషా వేత్తలు	2006
	26.	తెలుగు భాషా దీపిక	2006
అముద్రిత గ్రంథాలు :	1.	బాలవ్యాకరణం - శాస్త్రీయ వ్యాఖ్యానం	
	2.	తెలుగులో వాక్యం	
	3.	భాషా శాస్త్రవిజ్ఞానం	
	4.	అనువాదం	
	5.	భాషా చారిత్రక వ్యాసాలు	
	6.	సాహితీ స్రవంతి	
	7.	సాహితీ మంజరి	
	8.	తెలుగు జర్నలిజం	
	9.	తెలుగు భాషా సాహిత్యాలు - పాశ్చాత్యుల కృషి	
	10.	లోచనం	
	11.	సాహితీ సౌరభాలు	
	12.	సాహితీ మంజూష	
సంకలన గ్రంథాలు :	13.	బాపిరాజు గేయాలు	
	14.	బాపిరాజు వ్యాసాలు	
	15.	లలిత కళానిధి	
	16.	సవ్యసాచి	

అభిరుచి : బోధన, పరిశోధన

అంకితం

సహృదయులు

సహస్రాధికపుస్తక సమీక్షాదక్షులు

సౌజన్య సౌహార్ద సంశోభితులు

సరసోక్తి సంభాషణా చతురులు

స్నేహశీలురు శిష్యవత్సలులు

బహుగ్రంథరచనా ప్రతిభా భాసితులు

"తెలుగు సాహిత్య చరిత్ర" నిర్మాణచణులు

సాహిత్యనాసీలస్రష్ట

పోటీ పరీక్షల ఘనాపాటి

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

ప్రతిభా పురస్కార గ్రహీత

డా॥ ద్వా. నా. శాస్త్రి గార్కి

మైత్రీ పురస్సరంగా



మీ

సిమ్మన్న

నా మాట

ప్రముఖ పాశ్చాత్య భాషాశాస్త్రజ్ఞుల కృషి పరిచయం ఇందులోవుంది.

తెలుగు భాషకు సంబంధించిన ప్రముఖ భాషాశాస్త్ర వేత్తలు ఇందులో చోటు చేసుకున్నారు. విద్యార్థుల ప్రయోజనాల్ని దృష్టిలో వుంచుకొని సరళమైన వ్యావహారికభాషలో ఈ గ్రంథం రూపొందించబడింది.

మీ

సిమ్మన్న

కృతజ్ఞతలు

- గురువర్యులు " ప్రతిభామూర్తి"
  ఆచార్య **కొర్లపాటి శ్రీరామమూర్తి** గార్కి.
- ఆంధ్రవిశ్వకళాపరిషత్ తెలుగుశాఖ అధ్యాపకులకు,
- సూచనలు సలహాలు ఇచ్చిన మిత్రులు డా॥ కొండపల్లి సుదర్శనరాజు, డా॥ ఎమ్. సుబ్బారావు, డా॥ డి. మీరా స్వామి, డా॥ గుమ్మా సాంబశివరావు. డా॥ ద్వా. నా శాస్త్రి, శ్రీ. ఎన్. రామకృష్ణారావు, డా॥ నూతలపాటి చంద్రశేఖర్,
- అన్నివిధాల తోడ్పడిన నా శ్రీమతి వి. పార్వతిగార్కి, చిరంజీవులు ప్రశాంత్, ప్రియాంకలకు,
- ఇంకా స్నేహితులు, సన్నిహితులందరికీ

  నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

మీ

సిమ్మన్న

విషయ సూచిక

1

తెలుగు భాషావికాసానికి కృషి చేసిన ప్రముఖ పాశ్చాత్య భాషావేత్తలు

తెలుగు భాషపై పాశ్చాత్య భాషాశాస్త్రజ్ఞులు నిరంతర నిర్విరామకృషితో కనీ వినీ ఎరుగని శాస్త్రీయ పద్ధతిలో పరిశోధనలు చేసినవారుఎందరో వున్నారు. పాశ్చాత్యులు తెలుగు భాషకు చేసిన సేవ చిరస్మరణీయం, జీర్ణావస్థలో వున్న తాటాకు గ్రంథాల్లోని తెలుగు కావ్యాల్ని సముద్ధరించిన వారు పాశ్చాత్యులు. తెలుగు భాషకు నూతన రీతిలో, శాస్త్రీయ పద్ధతిలో, వాచకాలు వ్యాకరణాలు, నిఘంటువులు రూపొందించినవారు పాశ్చాత్యులు. ముద్రణకళలో తెలుగువారికి ఆదర్శప్రాయులు పాశ్చాత్యులు.

తెలుగు భాషను నేర్చుకున్న పాశ్చాత్యులు మూడు రకాలుగా మనకు కన్పిస్తారు. క్రైస్తవ మత వ్యాప్తికోసం తెలుగు భాషను నేర్చుకొని కృషిచేసినవారు మొదటి రకంగా చెప్పవచ్చు. ఉద్యోగ ధర్మంవల్ల కానీ, వాణిజ్యాది విషయాల సక్రమనిర్వహణకోసం కానీ, తెలుగు భాషను నేర్చుకొని, ఆ భాషల్లో వ్యావహారిక పరిజ్ఞానం తోనే సరిపెట్టుకొన్నవారు రెండో రకం. ఉద్యోగధర్మం వల్ల భాషల నేర్చుకొని, అంతటితో సంతృప్తి పడక భాషాభిమానంతో తెలుగు భాష అభివృద్ధికోసం నిరంతరం నిస్వార్థంగా కృషిచేసిన వారు మూడోరకం. ఒక్క మాటలో చెప్పాలంటే తెలుగు భాషాభివృద్ధికి తెలుగు వాళ్ళకంటే పాశ్చాత్యులే ఎక్కువ కృషిచేశారు.

రాబర్ట్ డొనాబిలి అనే అతడు 1577లో పుట్టాడు. 'తత్వ బోధ స్వామి'గా ఇతనిని ప్రజలు గుర్తించారు. ఇతనికి సంస్కృతం, తెలుగు, తమిళం భాషల్లో నైపుణ్యంవుంది. రోమన్‌లిపివాడి ఈభాషల్లో అనేక తాళ పత్ర గ్రంథాల్ని తయారుచేశాడు. హిందూమత గ్రంథాల్ని బాగాచదువుకున్నాడు. సంస్కృతంలోని వేదాలకు ఫ్రెంచి భాషలో వ్యాఖ్యానం రాశాడు.

బెంజిమిన్ షుల్జ్ (రెవరెండ్) జర్మనీలో 1689లో జన్మించారు. 1719లో భారతదేశం వచ్చాడు. 1728 నుండి మద్రాస్‌లో యస్.పి.సి.కె. తరపున పనిచేశాడు. తెలుగు అక్షరమాల, సంభాషణలు, ప్రార్థన పుస్తకాల్ని ముద్రించారు.

రాస్మస్ క్రిష్టియన్ రాస్క్ 1787లో డెన్మార్క్‌లో పుట్టాడు. ద్రావిడభాషల ఉనికిని గుర్తించిన ప్రముఖ భాషావేత్త రాస్క్. ఇతడు ద్రావిడ భాషల్ని గూర్చి నిశితంగా పరిశీలించాడు. ద్రావిడభాషలు సంస్కృతంనుంచి పుట్టలేదని నొక్కివక్కాణించాడు. అంచేతనే భాషావేత్తలు ఇతన్ని ద్రావిడభాషా వాదానికి మూల పురుషుడుగా కీర్తిస్తారు. ఎల్లిస్ ద్రావిడ భాషల్ని ప్రత్యేక భాషా కుటుంబానికి చెందినవిగా పేర్కొన్నాడు. 1832లో రాస్క్ మరణించాడు.

విలియం హోవెల్ (రెవరెండ్) 1790లో భారతదేశానికి వచ్చాడు. బళ్ళారిలో 1821 ప్రాంతంలో అసిస్టెంటుగా చేరాడు. 1825లో కడపమిషన్ కేంద్రాన్ని ప్రారంభించాడు. ఇతడు కడపలో 1842 వరకు పనిచేశాడు. క్రైస్తవ మతప్రచార సంఘ సభ్యునిగా తెలుగు భాషలోకి అనేక గ్రంథాల్ని అనువాదంచేశాడు. 1834లో ఆంధ్ర వ్యాకరణం లేదా తెలుగు వ్యాకరణ ప్రశ్నోత్తరాలు" అనే గ్రంథాన్ని బళ్ళారిలో ముద్రించాడు. 1867లో మద్రాసులో చనిపోయాడు.

జార్జ్ కర్నల్ మారిస్ 1798 అక్టోబర్‌లో పుట్టాడు ఇతడు 1813 - 15 మధ్యలో రాయల్‌నేవీలో పనిచేశాడు. 1818లో మద్రాస్ వచ్చాడు. 1821లో మచిలీపట్నంలో మేజిస్ట్రేట్‌గా పనిచేశాడు. 1823లో ప్రభుత్వానికి తెలుగు ఉప అనువాదకుడుగా వున్నాడు. పాఠశాలల చదువుకోసం "తెలుగు సెలక్షన్స్" సిద్ధంచేశాడు. భారతదేశంలో గౌరవ ప్రదమైన అనేక ఉన్నత పదవులు చేపట్టాడు. తెలుగు నిఘంటు రూపకల్పన చేశాడు. మద్రాసు జర్నల్ ఆఫ్ లిటరేచర్ అండ్ సైన్స్ సంపాదకుడుగా పనిచేశాడు. మారిస్ 1858లో చనిపోయాడు.

విలియం బ్రౌన్ 1783లో మద్రాస్ వచ్చాడు. అనేక ఉన్నత పదవుల్ని చేపట్టాడు. 1817లో జెంటూ (తెలుగు) వ్యాకరణాన్ని ముద్రించాడు. 1818లో జెంటూ

పదకోశాన్ని ప్రచురించాడు. 1832లో ప్రభుత్వానికి తెలుగు అనువాదకుడుగా పనిచేశాడు. 1837లో పర్షియన్ భాషని అనువదించాడు. ఇతడు 1837లో మరణించాడు.

విలియంకెరె 1793లో భారతదేశానికి వచ్చాడు. ఇతడు బెంగాలి, సంస్కృతం, మరాఠీ, తెలుగు, కన్నడ, పంజాబి మొదలైన ఇతర భారతీయ భాషల్ని నేర్చుకున్నాడు. కెరె అనేక భాషల్లో పదకోశాలు, వ్యాకరణాలు తయారుచేశాడు. భారతదేశంలోని ఆయా భాషా ప్రజలకు ఆయాభాషల్లో బైబిలు అందించాడు. రామాయణాన్ని ఆంగ్లభాషలోకి అనువాదం చేశాడు. తెలుగులోకి అనువాదాలుగా పెంతకోస్తు, కొత్త నిబంధన చేశాడు. 1814లో తెలుగులో వ్యాకరణం రాశాడు. షోర్ట్ విలియం కళాశాలలో సంస్కృతం, బెంగాలీ ప్రొఫెసర్‌గా పనిచేశాడు.

ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 1798లో కలకత్తాలో జన్మించాడు. 1827లో తెలుగు ఛందస్సును ముద్రించాడు. 1829లో 'వేమన' సాహిత్యాన్ని ముద్రించాడు. ప్రభుత్వంలో పర్షియన్, తెలుగు అనువాదకుడుగా వున్నాడు. భారతదేశంలో అనేక ఉన్నత పదవుల్ని చేపట్టాడు. తెలుగులో పాండిత్యం ఉంది, పర్యవేక్షణలో అనేక గ్రంథాల్ని సేకరించి ప్రచురించాడు. తెలుగు-ఇంగ్లీషు, ఇంగ్లీషు-తెలుగు డిక్షనరీలు, పదకోశం, జిల్లా నిఘంటువు తెలుగు వ్యాకరణం తయారుచేశాడు. అనేక తెలుగు ప్రబంధాల్ని వ్యాఖ్యానాలతో ముద్రించాడు మద్రాస్ జర్నల్ ఆఫ్ లిటరేచర్‌కు ఎన్నో మంచి వ్యాసాలు రాశాడు. లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగుకు గౌరవాచార్యులుగావున్నాడు. తానుసేకరించిన అతిముఖ్యమైన 52 గ్రంథాల్ని లండన్‌లోని ఇండియా ఆఫీసు లైబ్రరీకి అందజేశాడు. మద్రాసు గవర్నమెంట్ ఓరియంటల్ మాను స్క్రిప్ట్స్ లైబ్రరీలో ఈయన సేకరించిన పత్రాలు లెక్కకుమించి వున్నాయి. తెలుగు భాషకు బ్రౌన్ చేసిన సేవ అంతాఇంతాకాదు. "1825నాటికి తెలుగు సాహిత్యంలో జీవం లేదు. 30 సంవత్సరాల్లో దాన్ని సజీవంచేశాను" అని చెప్పుకొన్న ఉత్తమ పరిశోధకుడు ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్. 1884లో చనిపోయాడు.

రాబర్ట్ కాల్డ్వెల్ 7-5-1814లో జన్మించాడు. ఇతడు స్కాట్‌లాండ్ దేశానికి

చెందినవాడు. 1830లో భారతదేశానికి వచ్చాడు. కాల్డ్వెల్ హిందీ, తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, మొదలైన భారతీయ భాషల్ని క్షుణ్ణంగా నేర్చుకున్నాడు. ద్రావిడభాషల సంబంధాన్ని సహేతుకంగా నిరూపించి ద్రావిడభాషల తులనాత్మక వ్యాకరణం (A Comparative grammar of the Dravidian Languages) అనే గ్రంథాన్ని 1856లో రాశాడు. ద్రావిడ భాషల తులనాత్మక పరిశీలన ఈ గ్రంథంతోనే ప్రారంభమైంది. అందుకే భాషావేత్తలు కాల్డ్వెల్‌ను తులనాత్మక ద్రావిడ భాషాపితామహునిగా పేర్కొన్నారు. కాల్డ్వెల్ గుర్తించిన ద్రావిడభాషలు 12. ఇందులో ఆరు నాగరిక భాషలు ఆరు అనాగరిక భాషలు.

జి.యు. పోప్ (రెవరెండ్) 1820లో పుట్టాడు. 1840లో భారతదేశానికి వచ్చాడు. వెస్లియన్ చర్చికి చెందిన యస్. పి.జి.లో చేశాడు. తమిళనాడులోనూ బెంగుళూరులోనూ పనిచేశాడు. ఆక్సఫర్డ్‌లో తమిళం, తెలుగు భాషల్ని బోధించాడు. 1810లో చనిపోయాడు.

మెక్రీ మార్టిన్ స్కడ్డర్ 1822లో సింహళంలో జన్మించాడు. మెక్రీ తెలుగు, తమిళ భాషల్లో రచనలుచేశాడు. తెలుగు భాషలో "అధ్యాత్మిక బోధన" 'మోక్షప్రాప్తికి ఖని" రాశాడు. ఇతడు 'హైడల్ బర్గ్ ప్రశ్నోత్తరాలు' (ఒకభాగం), 'లిటర్జీ ఆఫ్ రిఫార్మ్‌డు చర్చి' రాశాడు.

ఫ్రాన్సిస్ వైట్ ఎల్లిస్ 1796లో ఐ.సి.యస్ అధికారిగా మద్రాస్‌లో చేరాడు అనేక ఉన్నత పదవుల్ని చేపట్టాడు. ఇతడు సంస్కృతం, తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో నిపుణుడు, ఎ.డి.కాంబెల్ 1816లో రాసిన తెలుగువ్యాకరణానికి పీఠికరాశాడు. 'దక్షిణ దేశభాషలు' అనే పేరుతో ద్రావిడ భాషల పరస్పర సంబంధంగూర్చి వివరించాడు. ఈ భాషలకు 'దక్షిణ దేశభాషలు' అని పేరు మొట్టమొదట పెట్టింది ఎల్లిస్. ద్రావిడ భాషాపరిశోధనలో కాంబెల్. ఎల్లిస్‌ల కృషి ప్రశంసనీయమైంది. 1819లో రామనాథ్‌లో పొరపాటున విషం తాగి చనిపోయాడు.

జార్జిక్రాన్ తెలుగు ప్రాంతంలో లండన్ మిషన్ వారి తొలి ప్రొటెస్టెంట్. విశాఖపట్నంలో 1805 జులై 18వ తేదిన మిషన్ ప్రారంభించాడు. మిషనరీ పనికోసం

తెలుగు చదవటం, మాట్లాడడం నేర్చుకున్నాడు. శ్రీకాకుళంలో 1906లో చనిపోయాడు.

ఆగస్టస్ డెగ్రాంజస్ (రెవరెండ్) లండన్ బాప్టిస్ట్ మిషనరీలో పనిచేశాడు. తెలుగు మాట్లాడే ప్రాంతాలకు లూక్ సువార్తల్ని అనువదించి తూర్పు దేశాల్లో క్రైస్తవ సహాయంతో మద్రాసు కమర్షియల్ ప్రెస్‌లో ముద్రించాడు. విశాఖపట్నంలో 1810లో చనిపోయాడు.

ఎ.డి. కాంబెల్ రైటర్ గుమాస్తాగా 1807లో భారతదేశానికి వచ్చాడు. అనేక ఉన్నత పదవుల్ని చేపట్టాడు. 1816లో తెలుగు వ్యాకరణాన్ని ముద్రించాడు. 1821లో తెలుగు డిక్షనరీని ప్రచురించాడు. ప్రభుత్వానికి తెలుగు, పర్షియన్ భాషల అనువాదకుడుగా పనిచేశాడు. 1857 ఏప్రిల్ 23 తేదివ చనిపోయాడు.

జె.మెక్రిల్ 1812లో ప్రభుత్వానికి తెలుగు అనువాదకుడుగా పనిచేశాడు. 1817లో కన్నడ అనువాదకుడుగా వున్నాడు. మెక్రిల్ తెలుగులో నిఘంటువును రూపొందించాడు. మెక్రిల్ నిఘంటువు ఆధారంగా ఎ.డి.కాంబెల్ నిఘంటువు తయారుచేశాడు. 1825లో ఇతని తెలుగు వ్యాకరణం ప్రచురించబడింది. ఇతడు కన్నడంలో కూడా నిఘంటువును రూపొందించాడు. 1835లో చనిపోయాడు.

జి.యస్. ట్రైలర్ 1820లో పుట్టాడు. వర్సాపురంలో తెలుగు ముద్రణాలయాన్ని ఏర్పాటుచేశాడు. అనేక పదవుల్ని చేపట్టాడు 1903 మార్చి 4వ తేదివ చనిపోయాడు.

జాన్ ఎడ్మండ్ షార్కి (రెవరెండ్) మచిలీపట్నంలో కేథలిక్ బోధకుడుగా పనిచేశాడు. మచిలీపట్నం నోబెల్ కళాశాలలో అధ్యాపకుడుగా పనిచేశాడు. ఇతడు "హితవాది" తెలుగు పత్రికకు సంపాదకత్వం వహించాడు. తెలుగు భాషలో అనేక గ్రంథాల్ని ప్రచురించాడు. 1867లో చనిపోయాడు.

విలియం ట్రైలర్ (రెవరెండ్) 1815లో భారతదేశానికి వచ్చాడు. అనేక భారతీయ భాషల్ని నేర్చుకున్నాడు. కాలిన్ మెకంజీ సేకరించిన ప్రాచ్యలిఖిత సామగ్రికి

మూడు సంపుటాల్లో కేటలాగు సిద్ధంచేశాడు. మెకంజీసేకరణగూర్చి జర్నల్‌కు వ్యాసాలు కూడా రాశాడు.

ఛార్లెస్ ట్రెవిలియన్ మద్రాస్‌కు గవర్నర్‌గా పనిచేశాడు. ఇతడు భారతీయ భాషలకు రోమన్‌లిపివాడకాన్ని సమర్థించాడు.

జాన్ మర్‌దోక్ 1819లో పుట్టాడు. 1858లో ఏర్పడిన క్రిస్టియన్ వర్నాకులర్ ఎడ్యుకేషన్ సొసైటీలో చేరాడు. 46 సంవత్సరాలు విద్యా సంస్కృతకళాశాలల్లో సేవచేశాడు నైతిక, మతపరమైన విషయాలపై రచనలు చేశాడు. 1904లో చనిపోయాడు.

జాన్ ఎడ్మండ్ షార్కీకి తెలుగుభాషలో మంచి ప్రావీణ్యం వుంది. జె. హాండ్స్ (రెవరెండ్) తెలుగులో అనేక ట్రాక్టులతోపాటు మిషనరీల ఇతర గ్రంథాల్ని ప్రచురించాడు. తెలుగు, కన్నడ భాషల్లో ఇతడు నిపుణుడు.

జాన్ మే (రెవరెండ్) స్కాట్లండ్‌లో 1812 ఏప్రిల్ 23 తేదిన పుట్టాడు. 1840లో విశాఖపట్నం చేరాడు. ఇతడు క్రైస్తవ మత గ్రంథాన్ని తెలుగులోకి అనువదించాడు. పాత నిబంధనలో పెంతకోస్తు, ఇతర భాగాల్ని, పిలిగ్రిమ్స్ ప్రొగ్రెస్ మొదటిభాగాన్ని, తెలుగులోకొన్ని ట్రాక్ట్సును అనువదించి ముద్రించాడు. ఇతడు తెలుగులో క్రైస్తవ గ్రంథాల పున: పరిశీలన సంఘానికి కన్వీనర్. జాన్‌హే బైబిలును తెలుగులోకి అనువదించాడు.

యల్. జ్యాయట్ (రెవరెండ్) 1813 మార్చి 9వ తేదిన అమెరికాలో జన్మించారు. 1847లో భారతదేశంవచ్చాడు. మ్యాత్యూసువార్త మీద వ్యాఖ్యరాశాడు. తెలుగు బైబిల్ రివిజన్ కమిటీలో చాలాఏండ్లు సభ్యుడుగా వున్నాడు.

ఎడ్విన్ లూయీ (రెవరెండ్) ఇంగ్లండ్‌లోని మెల్‌బోర్న్ పోర్ట్‌లో 1843లో పుట్టాడు. 1865లో లండన్ మిషనరీ సొసైటీ తరపున భారతదేశంవచ్చాడు. తెలుగు - హిందూస్థానీ బైబిల్ రివిజన్ సంఘంలో సభ్యుడుగా పనిచేశాడు. కన్నడంలో ట్రాక్ట్స్ తయారుచేశాడు.

రాబర్ట్ టర్లింగ్‌టన్ నోబెల్ 1841లో మచిలీపట్నం చేరాడు. ఇతడు క్రిస్టియన్ మిషనరీ సొసైటీ తెలుగు మిషన్ ప్రారంభించాడు. నోబెల్ కళాశాలకు వ్యవస్థాపక ప్రధానాచార్యులు ఈయన. వారి స్మృతి చిహ్నంగా మచిలీపట్నంలో "నోబెల్ మెమోరియల్ స్కూల్ హాల్" వుంది.

పి. పర్సివల్ (రెవరెండ్) అనేక భారతీయ భాషల్ని నేర్చుకున్నాడు. 1855లో తెలుగు, తమిళంలో ప్రభుత్వ పేట్రనేజ్‌లో 'దినవర్తమాని' సంపాదకుడుగా పనిచేశాడు. తెలుగు, తమిళం, బెంగాలీ భాషల్లో అనేక సామెతలు సేకరించాడు. ఇతడు భారతీయ భాషల పాఠ్యపుస్తకాల సవరణలో పనిచేశాడు. ఇతడు రూపొందించిన ఆంగ్లం - తెలుగు నిఘంటువుకి మంచిపేరు వచ్చింది.

"భారతదేశం ఒక భాషాక్షేత్రం" అని పలికిన ప్రఖ్యాత భాషాశాస్త్రవేత్త ముర్రైబర్సన్ ఎమినో. ఇతడు కెనడాదేశంలోని నోవాస్కోటియా ప్రాంతంలోని లెనెన్ బర్గ్‌లో 1904లో ఫిబ్రవరి 28 తేదిన జన్మించాడు. 2005 సెప్టెంబర్ 27 తేదిన మరణించాడు. ఎమినో ద్రావిడ భాషలపైన విశేషమైన కృషి చేశాడు. భాషాశాస్త్రంలో ఎంతోమందికి ఆదర్శప్రాయుడు ఎమినో.

ఎమినో పెద్దగ్రంథం. (Indian Linguistic materials and oral Texts, The Four parts గా చెప్పబడే Kota Texts. వీరు 1971లో తొలి గీతాంకాలను వివరణాత్మక పద్ధతిలో ప్రచురించాడు. భాషా శాస్త్రం, మాండలికాలు, జానపదం మొదలైన విషయాలపై నిశితంగా పరిశీలన చేశాడు ఎమినో.

ఈయన ద్రవిడియన్ లింగ్విస్టిక్స్‌లో 1955లో Kolami a Dravidian Language పై పరిశోధనచేశాడు.

ఎమినో, థామస్‌బరోలు ఇద్దరూ సంయుక్తంగా రూపొందించిన నిఘంటువు "Dravidian Etymological Dictonary". ఈ నిఘంటువు ద్రావిడభాషల

తులనాత్మక అధ్యాయనానికి పనికివస్తుంది. ఎమినో "India as a linguistic area" అనే గ్రంథాన్ని రాశాడు.

భాషాశాస్త్రంలో అత్యుత్తమ సేవలు అందించిన ఎమినో వివిధ రంగాల్లో ఉన్నత పదవులు, మెంబర్ షిప్పులు, ఫెలోషిప్పులు గౌరవ డాక్టరేట్లు పొందాడు.

గార్డెన్, ప్రిహెట్, ఫాదర్‌బెషి, జె.పి.మోరిస్, హెూవెల్ దొర, రెవ. రికాజ్, ఏ హెచ్. ఆర్డన్‌దొర, ఆల్‌ఫ్రెడ్ మాస్టర్, ఎ.మాష్టర్, పెత్రూనిచెవా, యన్‌ద్జేనిత్, ఎన్. గూరోవ్, మొదలైనవారు తెలుగు భాషకు ఎనలేని సేవ చేశారు.

ఈవిధంగా తెలుగు భాషపై కృషిచేసిన పాశ్చాత్య భాషావేత్తలు ఎందరో వున్నారు. తెలుగు భాషపై పరమ ప్రామాణికంగా శాస్త్రీయపద్ధతిలో విశిష్టమైన అపారమైన కృషిచేసింది పాశ్చాత్యులే అన్నవిషయం మనం మరచిపోకూడదు.

2

తొలి తెలుగు భాషా శాస్త్రవేత్త శ్రీ గిడుగు రామమూర్తి

శ్రీ గిడుగు వెంకట రామమూర్తి గారు మహాపండితులు. గొప్ప పరిశోధకులు. ఉత్తమ విమర్శకులు. భాషాశాస్త్రం, శాసన పరిశోధనలో గిడుగు వారు అందెవేసినచేయి. వీరు బహుభాషా కోవిదులు. బహుభాషా తత్త్వవేత్తలు. తెలుగు దేశంలో పుట్టి తెలుగు భాషను ఉద్ధరించిన పుంభావ సరస్వతి రామమూర్తిగారు. తానునమ్మిన సిద్ధాంతాల్ని తూ.చ తప్పకుండా పాటించిన ఆదర్శమూర్తి గిడుగువారు. వీరి వ్యక్తిత్వం బహుముఖమైంది. విలువైంది. ఉన్నతమైందికూడా.

1863 ఆగష్టు 22వ తేదిన వీర్రాజు వెంకమ్మ పుణ్య దంపతులకు పర్వతాలపేటలో గిడుగువారు జన్మించారు. పర్వతాలపేట శ్రీకాకుళంజిల్లాలో వంశధార నదిదగ్గర వుంది. వీరు ఆరువేలనియోగి బ్రాహ్మణులు. రామమూర్తి గారికి అక్షరాభ్యాసం పర్వతాల పేటలో జరిగింది. వారణాసి గున్నయ్యశాస్త్రి దగ్గర గిడుగువారు చదవడం, రాయడం అలవాటు చేసుకున్నారు. తండ్రిగారి దగ్గర భారత భాగవత రామాయణాలు నేర్చుకొన్నారు.

గిడుగువారి 12వ ఏటనే తండ్రి వీర్రాజుగారు చనిపోతూ వీరి పోషణ బాధ్యతను కాళ్ళకూరి విశ్వనాథంగారికి అప్పగించారు. విశ్వనాథంవారు తమ ఇంటి వద్దనే రామమూర్తిగారికి ఆంగ్లంబోధించారు. రామమూర్తి గారు తన 12వ సంవత్సరంలో బడిలోచేరారు. గిడుగువారు బడిలో చదివింది నాలుగు క్లాసుల చదువు మాత్రమే. లోయర్ ఫోర్తు, అప్పర్ ఫోర్తు, ఫిప్తు, 1879లో మెట్రిక్ పాసయినారు.

మెట్రిక్యులేషన్ పాసయిన తర్వాత రామమూర్తిగారికి కంది కొండ రామదాసు గారి రెండో అమ్మాయి అన్న పూర్ణతో 1879లో వివాహం అయింది. పెళ్ళి నాటికి గిడుగువారి వయస్సు 16 ఏళ్ళు. కొంతకాలం తర్వాత విశాఖ పట్నం కలెక్టర్ ఆఫీసులో పదిహేను రూపాయల జీతంతో గుమస్తాగా చేరారు. పిదప 1880లో పర్లాకిమిడిలో 35 రూపాయిలు జీతం వచ్చే టీచర్‌వృత్తి లో చేరారు. అప్పుడు మిడిల్‌స్కూల్‌ని హైస్కూలుగా చేయడానికి పర్లాకిమిడి రాజావారు నిశ్చయించారు. రామమూర్తిగారు 1882లో ఎఫ్. ఏ పట్టుదలతో చదివి ప్రథమ శ్రేణిలో పాసయినారు. అప్పుడు హైస్కూల్ టీచర్ అయ్యారు. తమస్కూలు కాలేజి అవుతుందని తెలిసి చాలా సంతోషించారు. బి.ఏ పాసయితే లెక్చరర్ పదవి వస్తుందని తలచి దానికి. సంబంధించిన ఆంగ్లం, సంస్కృతం పుస్తకాలు తెప్పించుకొని బాగా చదివారు. 1895లో రామమూర్తిగారు బి.ఏ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. పర్లాకిమిడి రాజాకుమారుడు కుమార రాజాకు రామమూర్తిగారు ట్యూటర్‌గా వుండేవారు.

1893 లో రామమూర్తి గారు పర్లా కిమిడికి ఇరవైమైళ్ళ దూరం లో వున్న ముఖ లింగానికి వెళ్ళారు. అక్కడి దేవాలయరాతి గోడలపైన 740 -1040 కాలం నాటి ప్రాచీన లిపిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేశారు. 1895 -96 కాలంలో రామమూర్తి గారు శాసన పరిశోధనలు చేస్తూ వుండేవారు. వజ్ర హస్తునినడగాం శాసనం, దీర్ఘాసి శాసనాల్ని వీరు ప్రకటించారు. రామమూర్తి గారి దృష్టి శాసనాల పరిశోధన వైపు మళ్ళింది. చిలుకూరి నారాయణరావుగారి శిష్యులయ్యారు. గురుశిష్యు లిద్దరూ చాలా శాసనాల్ని సంపాదించి పరిశోధనచేశారు.

1900 నాటికి రామమూర్తి గారికి సీతాపతి, వీరరాజు, రామదాసు, సూర్యనారాయణ, అనే నలుగురు కొడుకులు పుట్టారు. తండ్రి గారికి, సీతాపతి గారు సహాయంగా వుండేవారు. గిడుగువారు భాషాసేవ, సాహిత్యసేవకు పరిమితం కాక అనేక సంఘ సంస్కరణ కార్యాల్లో పాల్గొన్నారు. 1894 లో రామమూర్తి గారు వయోజన విద్యను ప్రారంభించారు. చదువు కోనివారిని కూర్చోపెట్టి చదివించడంలో వీరికి ఆసక్తి ఎక్కువ. కచ్చేరిలలో నౌకర్లు, కోమటి కొట్లలో పనిచేస్తున్నవారు, బడిబంట్రోతులు, వచ్చేవారు.

1911 లో తమ 48వ ఏటనే రామమూర్తి గారు రిటైర్ అయ్యారు. రామమూర్తి గారికి దైవభక్తి, వుండేది. తన పుట్టిన రోజున తప్పనిసరిగా గుడికి వెళ్లి పూజలు చేసేవారు. ఉద్యోగ పదవీవిరమణ తర్వాత పూర్తి కాలాన్ని తెలుగు, భాషా, సాహిత్యాల పరిశీలనపై దృష్టి పెట్టారు. వీరికి తనపెద్ద కుమారుడు పీతాపతి గారు సహాయం చేసేవారు.

సవర భాషను గూర్చి వాళ్ల ఆచార వ్యవహారాన్ని గూర్చి లోకానికి మొట్ట మొదట తెలిపినవారు రామమూర్తిగారు. సవర భాషను నేర్చు కోవడానికి రామమూర్తిగారికి ఎన్నో ఒడుదుడుకులు ఎదురయ్యాయి. 1880 నుండి 1892 వరకు విసుగు చెందకుండా సవరలతో స్నేహం చేసి భాషను తమవశం చేసుకున్నారు. సవరలను మచ్చిక చేసుకొని వారి ఆచారాన్ని పాటించి వారికి భోజన వసతుల కల్పించి మరీ ఈ భాషను నేర్చుకున్నారు. పరభాష అయిన సవర భాషను నేర్చుకొని ఆ భాష స్వభావాన్ని అధ్యయనం చేసి ఆ భాషలో వాచకాల్ని, రీడర్లను వెలువరించడానికి వీరికి 14 ఏళ్ళు పట్టింది.

సవరభాషను ఆసక్తితో నేర్చుకోవడమేగాక రామమూర్తిగారు అప్పటి ప్రభుత్వాధికారులకు , బ్రిటీషువారికి సవరభాషను ఉచితంగా నేర్పేవారు.' వెల్ష్మన్,' అనే ఫారెస్టు ఉద్యోగస్థుడు తాను పారితోషికం ఇచ్చి చదువుకుంటానంటే "మీరు నాకేమీ పారితోషికం ఇవ్వనక్కరలేదు. నేను మీఇంటికి వచ్చి సవరభాషనేర్పడానికి వీలుండదు. మీరు మాకాలేజికి మధ్యాహ్నం విశ్రాంతి వేళ వస్తే మీకొక గంట సవర పాఠములు చెప్పగలను. " అనిఅన్నారు. దాన్ని బట్టి గిడుగు వారి వ్యక్తిత్వం ఎలాంటి ఉన్నతమైందో మనం తెలుసుకోవచ్చు.

రామమూర్తి గారు సవర భాషలో కథలు, పాటలు, వాచకాలు, నిఘంటివులు రాశారు. దీని కోసంవీరు సవరలు గల కొండ ప్రాంతాల్లో తిరిగారు. ఆకారణంగా మలేరియా జ్వరం కూడా వచ్చింది. మందుగా సేవించిన క్వినైను గుండ వల్ల రామమూర్తి గారికి చెవుడు వచ్చింది. అయినా పరిశోధన ఆపలేదుసరికదా

ఎక్కువచేశారు. అదే గిడుగువారి ప్రత్యేకత. విశిష్టత కూడా. రామమూర్తి గారు సవరభాష పై చేసిన కృషి అమోఘమైంది. విలువైంది.

సవరల అభివృద్ధి కోసం చేసిన కృషిని గూర్చి ప్రభుత్వం నుండి ఏమి ప్రతి ఫలం కోరుతున్నారు. అని గిడుగు వారిని అడిగితే "చదువురాక లోకజ్ఞానం లేక అడవి మృగాలవలె కొండలమీద తిరుగుతున్న సవరల కోసం నాసొంత డబ్బుతో కొద్ది పాటి గవర్నమెంటు గ్రాంటుతో నాకు అందుబాటులోవున్న గ్రామాల్లో పాఠశాలలు నడుపుతున్నాను. వారి అభివృద్ధికి ప్రభుత్వం వారు కొండల మీదనే పాఠశాలలు నడిపి వారి విద్యాభివృద్ధికి సాయపడ" మని అన్నారు. గిడుగు వారి భాషాసేవ, ప్రజాసేవకు ఇది ప్రబలనిదర్శనం. దీన్ని బట్టి రామమూర్తి గారి పరిశోధనకు మూలకారణం ఏమిటో మనం చెప్పవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన పరిశోధనలో మానవతా దృక్పథం చాలా స్పష్టంగా కన్పిస్తుంది.

సవరల భాషా విషయంగా రామమూర్తిగారు చేసిన సేవకు ఫలితంగా వారికి "మెరిట్ సర్టిఫికేట్" ను ప్రభుత్వం బహూకరించింది. 1913 లో జనవరి 1 న తేదిన ప్రభుత్వం "రావుసాహెబు" బిరుదు నిచ్చి ఘనంగా సత్కరించింది. గిడుగువారు సవరభాషా కృషిలో ఎక్కువ భాగం తెలుగువారికి సవరల్ని గూర్చిన విశేషాల్ని తెలపాలన్న జిజ్ఞాసతో కూడు కున్నట్టిది. అయినప్పటికీ సవరల్ని విద్యావంతుల్ని చేయాలన్న సంకల్పంతో గ్రంథాల్ని రాసివారి భాషాభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. అందుకే "సవర తెలుగు భాషలలో గిడుగు రామమూర్తిగారు చేసిన పరిశోధనల ఆధారంగా, ఆయన మహామేధావి. గొప్ప పరిశోధకులు. తెలుగుదేశంలో తెలుగుభాషను గురించి ఆధునిక పద్ధతుల్లో ఆలోచించిన మొట్టమొదటి భాషాశాస్త్రవేత్త" అని ఆచార్య చేకూరి రామారావు గారు అన్నారు. ఇది నూటికి నూరుపాళ్ళు నిజం. సవరభాష, తెలుగుభాష పరిశోధనలో గిడుగువారే మూలవిరాట్.

1912 లో తెలుగు బోధనాభాష, రచనా భాష అనేవిషయాలపై రామమూర్తిగారు యూనివర్సిటీ సిండికేట్లోనూ, బహిరంగసభల్లోనూ ఉపన్యసించారు. గిడుగువారి వాదనను అనేక మంది పండితులు బలపరిచారు.

1913 లో "నిజమైన సంప్రదాయము", " A Memorandam on Modern Telugu"అనే గ్రంథాలు వెలువడ్డాయి.

1914 లో వ్యావహారికాన్ని పాఠ్యగ్రంథాల్లోనూ, రచనా భాషలోనూ ప్రభుత్వం తిరస్కరించడంతో ఉద్యమానికి నాయకులై రామమూర్తి గారు ఊరూరా సభలు సమావేశాలు జరిపేవారు. తాము సేకరించిన ఆధార గ్రంథాల్ని తాళపత్రాల్ని తీసుకొని ఆయా కళాశాలల్లోనూ, పాఠశాలల్లోనూ ఉపన్యసించివారి మంచి ప్రమాణ పత్రాల్ని గ్రహించేవారు.

వ్యావహారికభాషా వాదానికి సారథ్యం వహించి దాని పరిణామ వికాసాలకు ప్రధాన కారకులయ్యారు గిడుగువారు. ఈ వ్యావహారిక భాషావాదం పండితలోకంలో తర్జన భర్జనలకు చర్చలకు గురిఅయింది. చివరకు రామమూర్తి గారిని గూర్చి వ్యక్తిగత దూషణలకు కూడా కొందరు పండితులు దిగారు. దాదాపు యాభై సంవత్సరాలు వాద ప్రతి వాదాలతో సాగిన ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరూ భాషాభిమానులే. గిడుగువారి వ్యావహారిక వాదాన్ని సమర్థించే వారు తాతా సుబ్బరాయశాస్త్రి, పేరికాశీనాధశాస్త్రి, వాసాసూర్యనారాయణశాస్త్రి, బంకుపల్లి సూర్యానారాయణశాస్త్రి, వజ్ఝలచిన సీతారామశాస్త్రి, మల్లాది సూర్యనారాయణశాస్త్రి, పంచాగ్నులఆది నారాయణశాస్త్రి, తిరుపతి వెంకటకవులు, అక్కిరాజు ఉమాకాంతం, తల్లా వజ్ఝలశివశంకర శాస్త్రి, వేటూరి శివరామ శాస్త్రి, దీపాల పిచ్చయ్య శాస్త్రి, కురుగంటి సీతారామయ్య, శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, చిలుకూరి నారాయణరావు, వేటూరి ప్రభాకరశాస్త్రి, కందుకూరి వీరేశలింగం మొదలైనవారు. రామమూర్తిగారి వాదాన్ని వ్యతిరేకంచినవారు జయంతి రామయ్య, వావిలికొలను సుబ్బారావు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, చిలకమర్తి లక్ష్మీనరసింహం, పురాణపండమల్లయ్య శాస్త్రి, పామగంటి లక్ష్మీ నరసింహం, కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి, ఆకొండివ్యాసమూర్తి శాస్త్రి, వేదం వెంకటరాయ శాస్త్రి, వూండ్లరామకృష్ణయ్య, కొమర్రాజులక్ష్మణరావు, ఎపమంద్రనారాయణమూర్తి గారు మొదలైనవారు.

ఈ రోజు తెలుగు భాషలో అన్ని ప్రక్రియల్లో వ్యావహారిక భాషవాడుతున్నారంటే అది అంతా గిడుగు వారిభిక్షే. కాలానుగుణంగా భాషమారుతుంది. మార్పుఅనేది సహజం. ఈ విషయాన్ని గ్రాంధికవాదులకు అన్ని విధాల నచ్చజెప్పి వారిని దారికి తెచ్చారు. వ్యావహారిక వాదం కోసం దూషణ భూషణల్ని సహించి, తన జీవిత కాలంలోనే దాని ఫలితాన్ని కళ్ళరా చూపిన మహామభావులు గిడుగువారు. అందుకే వ్యావహారిక భాషావాదం అంటే గిడుగువారు గుర్తుకువస్తారు.

రామమూర్తి గారు తమ వ్యావహారిక భాషా వాదాన్ని బలపరచుకొనేటందుకు చర్చించిన అనేక విషయాల్లో తెలుగులో గ్రంథ పరిష్కరణ ఒకటి. వారి ఉద్దేశానుసారం వారి వాదానికేకాక తెలుగులో గ్రంథ పరిష్కరణ విధానాన్ని నిర్ణయించుకోవడానికి కూడా ఈ కృషి పనికి వస్తుంది. గిడుగు వారి గ్రంథపరిష్కరణ కృషి భావితరం వారికి ఆదర్శప్రాయం అయింది. ఏ విషయాన్నె శాస్త్రీయ దృక్పధంతో పరిశీలించడం అలవాటు చేసుకున్న గిడుగు వారు "గ్రంథ పరిష్కరణ" అనే ప్రత్యేక శాఖపై కూడా సవివరమైన విమర్శచేశారు. రామమూర్తి గారి గ్రంథపరిష్కరణ పరిశీలన, కూచి మంచి తిమ్మకవిరాసిన" సర్వలక్షణ సారసంగ్రహంతో" ప్రారంభమైయింది. గ్రంథపరిష్కరణలో గిడుగువారి ప్రజ్ఞా పాటవాలు మనకు కన్పిస్తాయి. రామమూర్తి గారు" భారత పరిష్కరణకు పూనుకొని నన్నయ ఆదిపర్వం లిఖిత ప్రతులతో సరిచూడడానికి వావిళ్ళవారు 1914 లో ముద్రించిన ప్రతిని ఆధారంగా చేసుకున్నారు. గిడుగువారు తాము గ్రంథాల్ని పరిష్కరించడమేకాక , తమ కుమారుల్ని శిష్యుల్ని కూడా మంచి పరిష్కర్తలుగా తీర్చిదిద్దారు.

గిడుగు వారు విమర్శించిన అనే ప్రక్రియల్లో "తెలుగు వ్యాకరణం" ఒకటి. వ్యావహారిక భాషా వాదానికి తోడ్పడేటట్టుగా రామమూర్తిగారు ఈ ప్రక్రియను విమర్శించారు. వీరి అమూల్యమైన సూచనలు తర్వాత వ్యాకర్తలు అనుసరించారు. అనుకరించారు. మార్గదర్శకంగా తీసుకున్నారు.

బాల వ్యాకరణాన్ని రామమూర్తిగారు చాలా తీవ్రంగా నిశితంగా విమర్శించారు. పండితులు ప్రమాణగ్రంథంగా బాల వ్యాకరణాన్నిఆధారంగా చేసుకోవడమే దీనికి కారణం. రామమూర్తి గారు తాము సేకరించిన ప్రయోగాలతో "బాలకవి శరణ్యం" అనే గ్రంథాన్ని రాశారు. తెలుగు వ్యాకరణ గ్రంథాలపై విమర్శనాత్మకంగా పరిశీలన చేసిన గిడుగు వారు అవి సమగ్రాలుకావని నొక్కివక్కాణించారు. క్రమ పరిణామాన్ని బట్టి కాలాన్ని బట్టి, దేశ పరిస్థితుల్ని బట్టి వ్యాకరణ గ్రంథాల విస్తరణ ఆవశ్యకమన్న రామమూర్తి గారి ఉద్దేశాన్ని పండితులు కూడా తర్వాత అంగీకరించారు. కొందరు వ్యాకరణ గ్రంథాల విస్తరణ ఆవశ్యకమే అని ఆయా సభలు, సమావేశాల్లో ప్రసంగిస్తూ వచ్చారు. రామమూర్తి గారి ప్రభావానికిలోనై వ్యాకర్తలు వ్యాకరణాలు రాశారు. మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు, గిడుగు వారి ప్రభావానికి లోనైన వారిలో ప్రథములు. మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు రాసిన "ఆంధ్రభాషాశాసనం" (1926) , వఝ్ఝ మూడి గోపాలకృష్ణయ్యగారు రాసిన "వ్యావహారిక భాషా వ్యాకరణం" (1958), వజ్జల వెంకటేశ్వర్లు గారు రాసిన "ఆధునిక ప్రామాణికాంధ్ర వ్యాకరణం (1982) ఈ కోవలోనివే.

బహుజనపల్లి సీతారామాచార్యులు గారు రాసిన "శబ్ద రత్నాకరము" పై రామమూర్తి గారు నిశిత విమర్శ చేశారు. గిడుగు వారు తాము "శబ్ద శత్నాకరం" గూర్చి చేసిన విమర్శను సభాముఖంగానూ, పత్రికా ముఖంగానూ, వెల్లడిస్తూ నిఘంటువును పునర్నిర్మించవలసిన ఆవశ్యకతను ఎప్పటికప్పుడు స్పష్టంచేస్తూ వుండేవారు. "శబ్దరత్నాకరం" (1885) వెలువడిన 50 ఏళ్ళ తర్వాత "సూర్యరాయాంధ్ర నిఘంటువు" (1936) వచ్చింది. ఈ నిఘంటువుపై "ప్రతిభ" పత్రికలో 30 పుటల్లో మంచి విమర్శవ్యాసాన్ని రాశారు. వీరికి ఏ విషయాన్ని తీసుకొన్నా దాని అంతుచూడటం అలవాటు. అదే ఆయనను ఉత్తమ పరిశోధకునిగా నిలబెట్టింది.

1919 లోనే రామమూర్తి గారు "తెలుగు" అనే పత్రికను స్థాపించి తాము సేకరించిన ప్రమాణ పత్రాల్ని మరికొన్ని వ్యాసాల్లో ప్రకటించారు. ఈ పత్రిక ద్వారా

తన భాషాపరిశోధనమ పండితులకు తెలియజేశారు. చివరకు పండితులందరూ గిడుగు వాదాన్ని అంగీకరించారు.

1928 లో మిస్‌మన్రో అనే మిషనరీ దొరసాని సవరకొండలలో పనిచేయాల్సి వచ్చి సవర భాషను రామమూర్తి గారి వద్ద నేర్చుకున్నారు. అప్పుడే ఇంగ్లీషు భాషలో సవర - ఇంగ్లీషు, ఇంగ్లీషు- సవరనిఘంటువులు, సవర వ్యాకరణం రాయవలసిందిగా ప్రభుత్వంవారు రామమూర్తి గారిని కోరారు. రామమూర్తి గారు పట్టుదలతో కృషి చేసి 1936 వరకు ఈ గ్రంథాల్ని వెలువరించారు. ఈ కృషిలో వీరికి పెద్దకుమారుడు సీతాపతి గారు ఎంతగానో తోడ్పడ్డారు.

1923 డిసెంబర్ 22, 23, 24, తేదీల్లో రాయప్రోలు సుబ్బారావుగారి అధ్యక్షతలో రాజమండ్రి లో రామమూర్తిగారి షష్ఠి తమ జన్మదినోత్సవాలు జరిగాయి. రామమూర్తి గారి వ్యాసాలన్నీ, "వ్యాసావళి", పేరుతో "ఆంధ్ర పండితభిషక్కులభాషాభేషజం", "బాలకవి శరణ్యం" "గద్యచింతామణి" అనే గ్రంథాలు ఆవిష్కరించబడ్డాయి. "నవ్య సాహిత్యపరిషత్తు" ఈ సభలోనే స్థాపించబడింది. ఈ సభలోనే రామమూర్తి గారికి "మహోపాధ్యాయ" బిరుదు నిచ్చి సత్కరించారు.

పర్లాకిమిడి ఆంధ్రాలో వుండాలని రామమూర్తిగారు పట్టు పట్టారు. చివరకు పర్లాకిమిడి రాజావారి కోరికకనుసరించి పర్లా కిమిడిని ఒరిస్సాలో చేర్చదానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత పర్లాకిమిడి రాజావారు, రామమూర్తి గారికుటుంబాన్ని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు.

1936 ఏప్రిల్ 1 వ తేదీన ఒరిస్సా రాష్ట్ర ప్రారంభోత్సవానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఆత్మాభిమానం గల గిడుగువారు పర్లాకిమిడిలో వుండలేక పోయారు. రాజమండ్రిలో తమ నాల్గోకొడుకు సూర్యనారాయణ దగ్గరకు చేరుకున్నారు. రాజమండ్రిలో మనుమల సాన్నిధ్యంలో కాలం గడిపారు. 1938 లో రామమూర్తి గారికి ఆంధ్ర విశ్వకళాపరిషత్ వారు కళా ప్రపూర్ణ ఇచ్చి గౌరవించింది. ఇదే సంవత్సరంలో ఆల్ ఇండియా రేడియో మద్రాస్ కేంద్రం నుండి వ్యావహారిక భాషా

వాదంపై 15 నిమిషాలు ప్రసంగించారు. తర్వాత ఈ వ్యాసం ముద్రించబడింది కూడా.

1939 నుండిరామమూర్తి గారి ఆరోగ్యం చెడిపోయింది. తన చివరి రోజులు పెద్ద కొడుకు సీతాపతి దగ్గరవున్నారు. రామమూర్తి గారి కోరిక ననుసరించి 1940 జనవరి 19వతేదీ సాయంత్రం 5 గంటలకు "ప్రజామిత్ర" కార్యాలయంలో పత్రికా ప్రతినిధులసభలో తమ తుది విన్నపాన్ని తెలియజేశారు. 1940 జనవరి 22వ తేదీన ఉదయం 7.20 గంటలకు రామమూర్తిగారు కీర్తిశేషులయ్యారు. గూడవల్లి రామబ్రహ్మంగారు రామమూర్తిగారి "తుదివిన్నపం" తమ "ప్రజామిత్ర" లో ముద్రించి ప్రత్యేక సంచికను ఆరోజేమధ్యాహ్నం 2 గంటలకు ముద్రించారు. పత్రికా ప్రతినిధుల సభలో భరతవాక్యం పలికి ప్రశాంత చిత్తంతో తనువు చాలించిన కారణ జన్ములు రామమూర్తి గారు.

"తెలుగు , సవర భాషల మీద వారు చేసిన అద్భుతమైన పరిశోధనలకంటె, వారు చేసిన అమూల్యమైన శాసన పరిశోధనలకంటె, రచనలలో వాడుకభాషా వ్యాప్తికి వారు చేసిన అనితర సాధ్యమైన కృషికంటె వారి వ్యక్తిత్వం గొప్పది." తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన ధన్యజీవి గిడుగువారు.

3

ఉత్తమ భాషా శాస్త్రవేత్త

డా॥ చిలుకూరి నారాయణ రావు

మహాపండితుడుగా, ఉత్తమఅధ్యాపకుడుగా, మంచి విమర్శకుడుగా, సుప్రసిద్ధ పరిశోధకుడుగా, ప్రముఖ భాషాశాస్త్రవేత్తగా, తెలుగు భాషాసాహిత్యాలకు ఎనలేని సేవచేసి, శాశ్వతమైన కీర్తిని గడించారు కళాప్రపూర్ణ డాక్టర్ చిలుకూరి నారాయణ రావుగారు. వీరు తమ జీవితాన్ని తెలుగుసరస్వతికి అంకితం చేసిన ధన్యజీవులు.

వాఙ్మయ తపస్వి, మహామనీషి అయిన డాక్టర్ రావుగారు సెప్టెంబర్ 10, 1890లో అప్పటి విశాఖపట్నం జిల్లా పొందూరు తాలుకా ఆనందపురం అగ్రహారంలో జన్మించారు. వీరి తండ్రి చిలుకూరి భీమాచార్యులు, తల్లి పన్నమ్మ.

చిలుకూరి వారు పొట్టిగా, సన్నగా వుండేవారు. సరళశాంత స్వభావులు. పట్టుదలగలవ్యక్తి. డాక్టర్‌రావుగారిది ఆస్తి పాస్తులున్న కుటుంబంకాదు. తండ్రి శ్రీమంతుల ఇళ్ళలో దేవతార్చన చేసి కుటుంబాన్ని పోషించేవారు.

నారాయణరావుగారు ఆనందపురంలో ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. తర్వాత శ్రీకాకుళం హైస్కూల్లో మెట్రిక్ చదివి ఫస్ట్‌క్లాసు తెచ్చుకున్నారు. పర్లాకిమిడిలో గిడుగురామమూర్తిగారి ఇంట్లోవుండి ఎఫ్.ఏ పూర్తిచేశారు. వీరు గిడుగు రామమూర్తి పంతులుగారికి ప్రియశిష్యులు.

డాక్టర్ రావుగారు విజయనగరం మహారాజావారి కళాశాలలో వేదాంతాన్ని ముఖ్య విషయంగా తీసుకొని బి.ఏ పూర్తిచేశారు. విద్యా బోధనకి అవసరమైన ఎల్.టి డిగ్రీని కూడా పొందారు. 1914లో మద్రాసు విశ్వవిద్యాలయంలో ఎమ్.ఏ తెలుగు, కన్నడ డిగ్రీల్ని చేశారు.

చిలుకూరి వారు శ్రీకాకుళం హైస్కూల్లో అధ్యాపకుడుగా కొంతకాలం పని చేశారు. ఆసమయంలోనే ఆంధ్రోద్యమంలోనూ, ఆంధ్రగ్రంథాలయోద్యమంలోనూ, చురుకుగా పాల్గొన్నారు. ఆ తర్వాత విశాఖపట్నం సి.బి.ఎమ్ హైస్కూల్లో మూడు సంవత్సరాల కాలం ఉపాధ్యాయుడుగా పనిచేశారు. రెండేళ్ళకాలం స్కూళ్ల ఇన్స్పెక్టర్‌గా పనిచేశారు. నాలుగేళ్ళ పాటు రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ కళాశాలలో తెలుగు అధ్యాపకుడుగా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారు. తర్వాత అనంతపురం జిల్లాలో 1945 వరకు పనిచేశారు.

నారాయణరావుగారు గాంధేయవాది, జాతీయవాది కూడా. ఆయనకి కాంగ్రెస్ అంటే వల్లమాలిన అభిమానం. రాజకీయనాయకులకు ఉపన్యాసాలు రాసి ఇచ్చేవారు. టంగుటూరి ప్రకాశంపంతులుగారు 1936లోనూ, 1937లోనూ, అనంతపురం సందర్శించారు. వీరు అనంతపురం వచ్చినప్పుడు రావుగారింట్లోనే బసచేసేవారు.

డాక్టర్‌రావుగారు స్త్రీ విద్య అవసరం అనీ, స్త్రీలకి స్వాతంత్ర్యం వుండాలనీవాదించారు. అనంతపురం వెళ్ళిన తర్వాత, భార్యలక్ష్మీనరసమ్మగారిని రాజకీయాల్లో ప్రవేశపెట్టి, కాంగ్రెస్ పక్షాన జిల్లాబోర్డు మెంబర్‌గా చేశారు. లక్ష్మీ నరసమ్మగారు ఆనరరీ బెంచి మేజిస్ట్రేట్‌గా పని చేశారు. ఆమె ఆంధ్ర, కన్నడ భాషల్లో కవిత్వం అల్లిన కవయిత్రి కూడా.

చిలుకూరివారు శ్రీకాకుళంజిల్లా అరవవిల్లిలో రెండు పాఠశాలలు నెలకొల్పారు. అందులో ఒకటి రైతు పిల్లలకీ, మరోటి హరిజనుల పిల్లలకీ. వ్యవసాయం మీద కూడా డాక్టర్‌రావుగారు ఎక్కువ మక్కువ చూపేవారు. గంజాంజిల్లాలో జరిగిన నూతన వ్యవసాయ పరిశోధన పోటీలో వీరికి బంగారు పతకం లభించడం దీనికి నిదర్శనం.

నారాయణరావుగారికి న్యాయశాస్త్రంలో కూడా ప్రవేశంవుంది. కోర్టుకేసుల్ని స్వయంగా వాదించేవారు. ఒక మారాయన అనంతపురంలో తమ పొరుగింటాయనతో చిన్న పోట్లాటకు దిగి కోర్టుకెక్కారు. ఆపొరుగింటాయన లాయర్. ఏమైతేనేమి

డాక్టర్‌రావుగారు న్యాయశాస్త్రానికి సంబంధించిన అనేక గ్రంథాల్ని క్షుణ్ణంగా చదివి తమకేసును తామే వాదించుకొని, లాయర్ మీద కేసుగెలిచారు. శభాష్ అన్పించుకున్నారు.

డాక్టర్ రావుగారు అశోకుని ధర్మశాసనాల్ని 1928లో ప్రచురించారు. 1930లో మద్రాసు విశ్వవిద్యాలయం చేత పాఠ్యపుస్తకంగా నిర్ణయించబడిన అమూల్యగ్రంథం ఇది. ఈగ్రంథంలో చిలుకూరివారి కాత్సా, గిర్నారు, షాబాజు, మైసూరు మొదలైన ప్రాంతాల్లో లభించిన పదునాలుగు శిలాశాసనాల్ని "మూలపాలీ" భాషతో సహాసంస్కృత తెలుగు అనువాదాలతో ప్రకటించారు. దీనికి చక్కటి చారిత్రక ఉపోద్ఘాతాన్ని కూడా రాశారు.

ఇదే విధంగా అనంతపురం జిల్లాలోని ఎర్రగుడిలో అశోకుని శిలాశాసనాలు బయల్పడ్డాయి. రావుగారు వాటిని చదివి వ్యాసాల రూపంలో పత్రికల్లో ప్రచురించారు.

నాటిదత్త మండలాలకు "రాయలసీమ" అని నామకరణం చేయడంలో చిలుకూరివారి హస్తం వుంది. పి. రామాచార్యులగారి చేత, నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో "రాయలసీమ" అనే పేరును ప్రతి పాదింపచేసి తీర్మానాన్ని సభ చేత అమోదింపచేసిన దృఢ సంకల్పులు రావుగారు.

"ది రాయల్ ఏషియాటిక్ సొసైటీ" "ది జర్మన్ ఓరియంటల్ సొసైటీ", "ది అమెరికన్ ఓరియంటల్ సొసైటీ" లకు సభ్యులుగా పని చేశారు రావుగారు. P. E. N వారి ఆలిండియా లింగ్విస్టిక్ కమిటీకి వీరు ప్రతినిధులుగా వ్యవహరించారు.

"నవ్య సాహిత్య పరిషత్" వ్యవస్థాపక అధ్యక్షులుగామూ, "ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం" లో సభ్యులుగామూ, "శ్రీకృష్ణదేవరాయ విద్యాపరిషత్తు" వ్యవస్థాపక అధ్యక్షులుగామూ, పనిచేశారు. రాజమహేంద్రవరంలోని "Andhra Historical Research Society" వ్యవస్థాపకుల్లో డాక్టర్‌రావుగారు ఒకరు. అంతే కాకుండా ప్రప్రథమ అధ్యక్షులు కూడా.

చిలుకూరివారు ఆంధ్ర, మైసూరు విశ్వవిద్యాలయాలకు Chairman, Board of Studies గానూ, పనిచేశారు. 1933 ప్రాంతంలో అనంతపురం జిల్లా విద్యాసంఘంలో సభ్యులుగానూ, విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి ఆలోచనా సంఘసభ్యులుగానూ, పనిచేశారు. "తెలుగు భాషా సమితి" రాయించిన విజ్ఞాన సర్వస్వం ఏడు, పన్నెండు సంపుటాల రచనకు కార్య నిర్వాహక సభ్యులుగా పనిచేశారు.

1947లో కాశీ సంస్కృత విద్యాపీఠంవారు రావుగారికి "మహా మహోపాధ్యాయ బిరుదునిచ్చి గౌరవించారు. ఇదే సంవత్సరం ఆంధ్ర విశ్వకళాపరిషత్‌వారు. "కళాప్రపూర్ణ" బిరుదును ఇచ్చి ఘనంగా సత్కరించారు.

తెలుగు భాష తియ్యదనాన్ని ఆంధ్రేతరులకీ, ఇతర దేశస్థులకీ, తెలియ చేయడం కోసం కంకణం కట్టిన మహానుభావుడు డాక్టర్ రావుగారు. కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ, ధార్వాడ, బీజపూర్, బెళ్ళారు మొదలైన ప్రాంతాల్లో తెలుగు భాషాసాహిత్యాల గొప్పతనాన్ని చాటి చెప్పారు. వారణాసి, దర్భంగ మొదలైన దేశాల్లో జరిగిన అఖిలభారత రచయితల్లా మహాసభల్లో , తెలుగు భాష విశిష్టతని విశదపరచారు.

తెలుగు దేశంలో అనేకమంది కవి, పండిత, పరిశోధకుల్ని ప్రోత్సహించారు. అంతేకాక వాళ్ళచేత మంచి కావ్యాల్ని రాయించారు. తాను ఆ కావ్యాలకు పీఠికలు కూడా రాసి, వెలుగులోకి తెచ్చారు. గడియారం వేంకటశేషశాస్త్రిగారు తామురాసిన గ్రంథానికి "శివాజీ చరిత్రం" అని పేరు పెట్టారు. డాక్టర్‌రావుగారు ఆ గ్రంథాన్ని ఆమూలాగ్రంగా చదివి గడియారంవారి పద్యరచనావిధానం తిక్కనలా వుందని నిర్ణయించి, ఆ గ్రంథానికి "శివభారతం" అనే పేరు పెట్టారు.

గడియారం వారి కవిత్వానికి ముగ్ధులైన డాక్టర్‌రావుగారు శివభారతాన్ని ఆవిష్కరింప చేయాలనీ, కవిగారికి గండపెండేరం తొడిగించాలనీ సంకల్పించారు. అదేవిధంగా చేసి చూపించారు కూడా. శివభారత కావ్యా విష్కరణని కన్నుల పండువ గానిర్వహించిన ఘనత సహృదయులైన రావుగారికి దక్కుతుంది.

చిలుకూరి వారి చేత ప్రభావితులైన వారు, వారి అభిమానానికి

పాత్రులైనవారు తెలుగు దేశంలో ఎందరో వున్నారు. వారిలో తిరుమల రామచంద్ర, విద్వాన్ విశ్వం, భూపతిలక్ష్మి నారాయణ, మతంవాసుదేవమూర్తి, ఉమామహేశ్వరులు, జె. చెన్నారెడ్డి, పుట్టపర్తి నారాయణాచార్యులు, నిడదవోలు వేంకటరావు, సంపత్ రాఘవాచార్య, కల్లూరు లక్ష్మీనారాయణరావు, తూమాటి దోణప్ప, సర్దేశాయి తిరుమలరావు, చేకూరి చెన్నకృష్ణయ్య గార్లు ముఖ్యులు.

తెలుగులో మొట్టమొదటి పిహెచ్.డి పట్టాన్ని పొందిన పరిశోధక పితామహులుగా వాసికెక్కారు డాక్టర్‌రావుగారు. "పదకొండవ శతాబ్దపునాటి తెనుగు భాష" అనే అంశం మీద ఆంగ్ల భాషలో సిద్ధాంత గ్రంథాన్ని రాసి 1928లో మద్రాస్ విశ్వవిద్యాలయానికి సమర్పించారు.

వీరు శతాధిక గ్రంథాల్ని రాశారు. వీరి సారస్వత పరివస్య, భాషాశాస్త్రకృషి అనన్య సామాన్యం. రావుగారి ముద్రిత గ్రంథాలుకంటే అముద్రిత గ్రంథాల సంఖ్య ఎక్కువ.

"ఆంధ్ర వాఙ్మయ చరిత్రం" "కవిజీవితగ్రంథములు" సంస్కృతాంధ్ర నిఘంటువు," ఆచ్ఛిక పద నిఘంటువు", "నన్నయ భారత పద కోశం", తెలుగు సామెతలు" "ఆంధ్ర భాషా చరిత్రం", "ఆంధ్రదేశపు జానపదగీతాలు", జైనదర్శనతత్త్వం", "ప్రయోగరత్నాకరం", "మరాఠీ-తెలుగు కోశం", "శూరసేనుడు", "జర్మన్‌భాషా స్వయంబోధిని" మరికొన్ని ప్రామాణిక "చరిత్ర గ్రంథాలు" తెలుగు భాషలో రాశారు. "A survey of Telugu Literature", " Modern Trends in Telugu Literature ', "An Inroduction to the Draviedian Philology" "Dictionary of Science and Technical Terms" మొదలైన ఆంగ్ల గ్రంథాల్ని రాశారు.

వీరు భాషకు సంబంధించి రెండు గ్రంథాలు రాశారు. ఈ రెండు గ్రంథాలు వీరి భాషా శాస్త్ర ప్రతిభకు నిదర్శనం

"An Introduction to the Dravidian Philology" అనే గ్రంథంలో నాలుగు వ్యాసాలు చోటు చేసుకున్నాయి. మొదటి వ్యాసంలో రావుగారు ద్రావిడ

భాషారంగంలో జరిగిన పరిశోధనను నూతన దృక్పథంలో వివరించారు. రెండు, మూడు వ్యాసాలు ద్రావిడ జాతి సంస్కృతులకు సంబంధించినవి. తెలుగు కన్నడ సాన్నిహిత్యాన్ని నాల్గో వ్యాసంలో పొందుపరిచారు.

ఆంధ్ర విశ్వకళా పరిషత్ చేత రెండు భాగాలుగా 1937లో ప్రచురించబడింది చిలుకూరివారి "ఆంధ్ర భాషా చరిత్రం". ఇది పదహారు భాగాలతో ఉన్న 1750 పేజీలగ్రంథం. మొట్టమొదట వచ్చిన పెద్ద భాషాగ్రంథం ఇది. ఈ గ్రంథంద్వారా డాక్టర్‌రావుగారికి తెలుగు దేశంలో అపారమైన గౌరవమర్యాదలు లభించాయి.

ద్రావిడ భాషలు ప్రత్యేక భాషా కుటుంబానికి చెందినవనీ, ఈ ద్రావిడ భాషలకు ఆర్య భాషలకు జన్యజనక భావ సంబంధం లేదని రాబర్ట్ కాల్డ్వేల్ 1856లో "A Compartive grammar of the Dravidian or South Indian family of Languages" అనే గ్రంథంలో సహేతుకంగా నిరూపించారు. అయితే డాక్టర్ రావుగారు కాల్డ్వేల్ సిద్ధాంతాన్ని తమ "ఆంధ్ర భాషా చరిత్రం" లో తీవ్రంగా ఖండించారు. తెలుగు భాష సంస్కృత జన్యమని ప్రతిపాదించారు. ఈనాడు ఈ సిద్ధాంతాన్ని ఏ భాషాశాస్త్రవేత్త అంగీకరించలేదు. అయినా ఈ గ్రంథం రావుగారి భాషా చరిత్ర పరిశోధనకీ, అవిరళమైన కృషికీ, పాండిత్య ప్రకర్షకీ గీటు రాయే! భాషాశాస్త్రాన్ని, సాహిత్యాన్ని సవ్యసాచిత్వంతో నిర్వహించి ఖ్యాతి పొందిన వారిలో డాక్టర్‌రావుగారు ప్రథములు.

చిలుకూరివారి సాహిత్యపరిశోధన, భాషాపరిశోధన రెండూ సూర్య చంద్రులవలె ప్రకాశిస్తూ, నూతన లోకాల్ని ఆవిష్కరిస్తాయి. ఈ రెండు రకాల పరిశోధనతో పాటు రావుగారిలో సాహిత్య సృజనాశక్తి కూడా పుష్కలంగా ఉంది.

నారాయణరావుగారు త్యాగరాజకీర్తనల్ని "Songs of Tyagaraja" అనే పేరుతో అనువదించారు. ఇది వారి అనువాదనైపుణ్యానికీ, ఆంగ్ల భాషాపటిమకీ, త్యాగరాజుగారి మీద వున్న గౌరవానికీ ప్రబలనిదర్శనం.

వీరు "అచ్చి," "పెండ్లి," "వాడే," "అశ్వత్థామ," "అంబ" మొదలైన నాటకాలు రాశారు. ఈనాటకాలు అనంతపురం కళాశాలలోనూ, మైసూరు మహారాజావారి కళాశాలలోనూ, విజయవంతంగా ప్రదర్శించబడ్డాయి.

వ్యావహారిక భాషను నిరసిస్తున్న రోజుల్లో వ్యావహారిక భాషలోనే నాటకాలు రాసి, పలువురి మన్ననల్ని ప్రశంసల్ని అందుకున్నారు, రావుగారు. "కాపువలపు" అనే సంసార, సాంఘిక నాటకంలో జానపదుల మాటల్లోనే, చాల సొగసుగా సంసార సౌఖ్యాన్ని గూర్చి ముచ్చటించారు.

నారాయణరావుగారు తెలుగులోనే కాక సంస్కృతంలో కూడా "విక్రమాశ్వత్థమీయమ్" అనే నాటకాన్ని రాశారు. వీరికి సంస్కృత భాష మీద అభిమానం, అధికారం వున్నాయి అనడానికి ఇది నిదర్శనం.

డాక్టర్ రావుగారు "మహానటుని మయూరనృత్యం" "నా ఉద్వేగం" "ఏయరా! తెడ్డేయరా", "నేను", "My Master" మొదలైన అనేక గేయాల్ని రాశారు. వీరు "తరువాత?" "తెరలు" "తలవ్రాత-నుదుటి వ్రాత" మొదలైన కథల్ని కూడారాశారు.

చిలుకూరివారు "ఆంధ్రుల పుట్టుపూర్వోత్తరాలు", "శివభారతం", "పండితారాధ్యచరిత్రం, "ఆంధ్రవాఙ్మయ చరిత్ర సంగ్రహం" మొదలైన అనేక గ్రంథాలకు మంచి పీఠికల్ని రాశారు. వీటిల్లో "పండితారాధ్య చరిత్ర"కు రాసిన పీఠిక చాలా సుదీర్ఘమైంది. సునిశిత, సూక్ష్మ పరిశీలనతో కూడుకుంది. వీరు పాల్కురికి సోమనాథుని భాషావైదుష్యాన్నీ, కవితా సౌందర్యాన్నీ తమ భాషా, సాహిత్య పరిజ్ఞానంతో వివేచించారు.

చిలుకూరి వారు ఇంచు మించు తెలుగు, ఆంగ్ల భాషల్లో నూరు వ్యాసాలు రాశారు. ఈవ్యాసాలు భారతి, ఆంధ్రపత్రిక, ప్రతిభ, ఆంధ్రసారస్వత పరిషత్పత్రిక, ప్రబుద్ధాంధ్ర, చంద్రిక, శారద మొదలైన ప్రముఖ పత్రికల్లో ముద్రించబడ్డాయి. డాక్టర్ రావుగారి జీవితం మీద, వారి రచనల మీద, బేకుమళ్ళ కామేశ్వరరావు,

విశ్వనాథ సత్యనారాయణ, కాశీపతి, గుమ్మా శంకరరావు, హనుమచ్ఛాస్త్రి తిరుమల రామచంద్ర, జి. యస్. మోహన్ మొదలైనవారు సుమారు యభైవ్యాసాలు రాశారు.

1989లో డాక్టర్ అవధానం నాగరాజరావుగారు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో చిలుకూరి వాఙ్మయంపై పి. హెచ్. డి చేశారు. ఆచార్య జి. యస్. మోహన్, నారాయణరావుపై "వాఙ్మయ సూచిక" తయారు చేశారు.

కొన్ని సంస్థలు కలిసి చేయవలసిన పనిని ఒకే ఒక వ్యక్తి నిరంతర నిర్విరామకృషితో చేశారంటే ఆయన ప్రతిభా పాటవాలు ఏ పాటివో మనం అర్థం చేసుకోవచ్చు.

కళా ప్రపూర్ణ డాక్టర్‌రావుగారి మాటల్లోనే ఆయన గూర్చి చెప్పాలంటే -- "నేను వాఙ్మయ తపస్విని, సారస్వతయాజిని, వాఙ్మయము ద్వారా దేశారాధనము, ఈశ్వరారాధనము సాగింప కృషి చేసినవాడను. 35 సంవత్సరములు నిరంతరదీక్షతో వాఙ్మయము ద్వారా దేశమాతృసేవను చేస్తున్నాను" అని అన్నారు. ఇది మాటికి మారుపాళ్ళు నిజం.

ఒక్కమాటలో చెప్పాలంటే ఆయన ఒక వ్యక్తికాదు. మహాశక్తి. ఆయన ఒక సంచార గ్రంథాలయం. ఆయన నడిచే ఒక విజ్ఞాన సర్వస్వం.

కళింగ సీమలో పుట్టి, చాళుక్య సీమలో పెరిగి, రాయల సీమలో మనుగడ సాగించి, చివరకు కాన్సర్ వ్యాధితో మద్రాస్ జనరల్ ఆసుపత్రిలో 1951వ సంవత్సరం జూన్ 22వ తేదిన పరమపదించారు డాక్టర్‌రావుగారు.

4

భాషకు భాష్యం చెప్పిన ఆచార్య గంటి జోగి సోమయాజి

సుప్రసిద్ధ భాషావేత్త, కళాప్రపూర్ణ, ఆచార్య గంటి జోగిసోమయాజిగారు 1890 అక్టోబర్, 11 తేదిన అనకాపల్లిలో పుట్టారు. వీరి తల్లి దండ్రులు సూరమ్మ, అప్పల నరసింహంగార్లు. గంటి వారు ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యను విజయనగరంలో పూర్తిచేశారు. ఇంటర్ కాకినాడ పిఠాపురం రాజాకళాశాలలో చదివారు. విజయనగరం మహారాజా కళాశాలలో బియస్. సి డిగ్రీ (1917 - 19) పూర్తిచేశారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్ మాజీ వైస్ ఛాన్సలర్ ఎ. ఎల్. నారాయణ గారి శిష్యరికంలో ఎల్.టి.డిగ్రీని రాజమండ్రిలో సంపాదించారు.

సోమయాజిగారు 21వ సంవత్సరంలోనే ఆదోని హైస్కూల్‌లో రసాయన శాస్త్ర ఉపాధ్యాయునిగా ఉద్యోగాన్ని చేపట్టారు. ఆదోనిలో ఏడేళ్ళకుపైగా ఉద్యోగంచేశారు. పిన తండ్రి అయిన గంటి సూర్యనారాయణ శాస్త్రిగారి దగ్గర సంస్కృత భాషను క్షుణ్ణంగా చదువుకున్నారు. గంటి వారికి చిన్నతనంలోనే సంస్కృత భాష పట్ల అభిమానం పెరిగింది. సోమయాజిగారు సంస్కృతభాషను పోషసనంపట్టారు. బాగా కష్టపడి విద్వాన్ పట్టాను పొందారు. అంతే కాక కన్నడభాషను ఆకళింపు చేసుకుని ఆ భాషలో కూడా విద్వాన్ పట్టాను సంపాదించారు. సోమయాజిగారు ఆంగ్లం, తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం మొదలైన భాషల్లో నిష్ణాతులు.

గంటివారు ఎమ్. ఏ. సంస్కృతం మద్రాస్ విశ్వవిద్యాలయంలో పూర్తిచేశారు. ఆదోని విడిచిపెట్టి మద్రాస్ పచ్చయప్ప కళాశాలలో అధ్యాపకుడుగా 1929లో చేరారు. మద్రాసులో రామస్వామి మొదలియారు, లక్ష్మణ మొదలియారు అనే కవలలతో సోమయాజిగారికి పరిచయం ఏర్పడింది. వాళ్ళ ఇద్దరితో పరిచయంతో గంటివారికి ఎంతో మేలు జరిగింది. ఆ తర్వాత ఆంధ్ర విశ్వ కళాపరిషత్ వైస్ -ఛాన్సలర్ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ గారితో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయంతో గంటివారి జీవితం పెద్ద మలుపు తిరిగింది. సోమయాజిగారు సర్వేపల్లి రాధాకృష్ణగారిని

చాలాసార్లు కలిశారు. గంటి వారి ప్రతిభా పాటవాన్ని రాధాకృష్ణగారు తెలుసుకొన్నారు. ఆ కారణంగా గంటివారు ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు శాఖలో లెక్చరర్‌గా 1933లో చేరారు. 1944లో రీడర్ అయ్యారు. 1950లో ప్రొఫెసర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.

ఆచార్య సోమయాజిగారు మద్రాసులో వున్నప్పుడు ద్రావిడభాషల్ని బాగా నేర్చుకున్నారు. ద్రావిడభాషల్ని తులనాత్మకంగా వివేచనచేశారు. ఈ ప్రతిభతోనే ఆంధ్రవిశ్వకళాపరిషత్ తెలుగు శాఖలో తెలుగు బి.ఏ ఆనర్స్ కోర్సుని ప్రవేశపెట్టారు. అంతే కాక బి.ఏ డిగ్రీలో తెలుగుని పాఠ్యాంశాంగా చేర్చారు. తర్వాత ఎమ్. ఏ. తెలుగు కోర్సుని ప్రవేశపెట్టారు. గంటి వారు తెలుగు, సంస్కృతం భాషా సాహిత్యాల్ని బోధించేవారు. తెలుగు శాఖలో ముప్పై సంవత్సరాలు పనిచేసి తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని సేవచేశారు. వీరి భాషాసేవను గుర్తించి, ఆంధ్ర విశ్వకళా పరిషత్‌వారు "కళాప్రపూర్ణ" (1963) ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఆచార్య సోమయాజిగారికి "భాషా శాస్త్ర చతురానన" అనే బిరుదు కూడా వుంది. సోమయాజిగారు 1963లో పదవీవిరమణ చేసారు.

ఆంధ్ర విశ్వ కళా పరిషత్‌లో పనిచేస్తున్నప్పుడే సోమయాజిగారు బొంబాయిలోని "అఫీషియల్ లాంగ్వేజ్ కమీషన్"లో స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఒక సంవత్సరం పాటు బొంబాయిలో పనిచేశారు. వీరు నిరంతరమూ పరిశోధనలో నిమగ్నమై వుండేవారు. ఢిల్లీలోని సాంకేతిక కేంద్రంలో సైంటిఫిక్ ఎడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా 5 సంవత్సరాలపాటు సాంకేతిక నిఘంటువుని తయారుచేశారు. ఈ నిఘంటువు యు.పి.ఎస్.సి అభ్యర్థులకు ఎంతగానో ఉపకరిస్తుంది. గంటివారు 1976 వరకు ఢిల్లీలోనేవున్నారు. తర్వాత ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి సభ్యులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

సోమయాజిగారు ఎంతో మందికి పి.హెచ్.డి. డిగ్రీలు ఇచ్చారు. వీరు అనేక ఉత్తమ పరిశోధన వ్యాసాల్ని రాశారు. చాలా మందిని భాషావేత్తలుగా తీర్చి దిద్దిన ఘనత గంటి వారికి దక్కుతుంది. భద్రిరాజు కృష్ణమూర్తి, ఎమ్. కందప్పచెట్టి, తూమాటి దొణప్ప, బూదరాజు రాధాకృష్ణ, పి.యస్. సుబ్రహ్మణ్యం, చేకూరి రామారావు, జాస్తి సూర్యనారాయణ, లకంసాని చక్రధరరావు మొదలైన ప్రముఖ భాషా శాస్త్రవేత్తలు అందరూ సోమయాజిగారి శిష్యులే.

గంటివారికి, పేరి వారి కుటుంబానికి చెందిన కమలగారితో 16వ సంవత్సరంలో పెళ్ళి అయింది. వీరికి ఇద్దరు పుత్రులు. ఇద్దరు పుత్రికలు. వీరి

ఇద్దరు కుమారులు పెద్ద పెద్ద పదవుల్ని అలంకరించారు. గంటివారి చిన్న అబ్బాయి శ్రీ రాధాకృష్ణగారు ఆచార్య గంటిజోగి సోమయాజిపేరుమీదుగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు శాఖకు లక్ష రూపాయల విరాళంగా ఇచ్చారు. లక్షరూపాయలకు వచ్చివ వడ్డీతో ప్రతి యేటా తెలుగు శాఖలో ఆచార్య గంటిజోగి సోమయాజిగారి స్మారక ఉపన్యాసాన్ని భాషా సాహిత్యాల్లో నిష్ణాతులైన వారితో ప్రసంగించే అవకాశం కలుగజేశారు. ఇది మరుపురాని, మరువలేని ఘట్టం.

"ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో ముప్పదేండ్లు పరిశ్రమించి, తమ అసాధారణ ప్రతిభా ప్రాభవంతోను, అమనిత్య వ్యాపంగంతోను, పాండిత్య పరిణామంతోను, ప్రవచన ప్రావీణ్యంతోను, ప్రవర్త నార్జవంతోను, పరశ్శతంగా విద్యార్థి కోరకములను వికసింపజేసి వారిలో పాండిత్య సౌరభాన్ని గుబాళింపజేసి, వారికి ఉత్తమోపాధ్యాయ ప్రతిష్ఠ కల్పించిన అధ్యాపక ప్రభాకరులు, పండిత పరమేశ్వరులు, భాషా సాహిత్య ఛందోవ్యాకరణాది సర్వ సారస్వతాంశముల యందు తెలుగులో ఒక మహాపరిశోధన మఖారంభమునకు అధ్వర్యువులు, ఉపద్రష్టలూ అయి ఎంతో మంది పరిశోధక యాయజూకులను పి.హెచ్.డి పట్ట భద్రులను చేసిన సారస్వతమహాద్రష్ట" ఆచార్య గంటి జోగి సోమయాజిగారు.

సోమయాజిగారు. "అల్లాహో అక్బర్" (నవల), రామచంద్రుని హంపీయాత్ర (ఖండ కావ్యం), మేఘసందేశం (కావ్యం - ఆంగ్ల అనువాదం) ద్రావిడ భాషలు, ఆంధ్ర భాషా వికాసము (1947) అనే గ్రంథాల్ని రాశారు. గంటివారిని శ్లాఘించవలసిన విషయం ఏమంటే ఆయన జీవితకాలంలో సేకరించు కొన్న అనేక గ్రంథాల్ని శ్రీరామకృష్ణ మిషన్ విశాఖపట్నం వారికి బహూకరించటం.

గంటివారి మరో అద్భుత బృహత్కృషి తెలుగు భాషకు సంబంధించి తెలుగు వ్యుత్పత్తి పదకోశ నిర్మాణానికి నడుము కట్టడం. అసామాన్యులు కాబట్టి ఈ పెద్ద పథకానికి పూనుకున్నారు. డాక్టర్ వి.యస్. కృష్ణ గారు వి. సిగా వున్న సమయంలో తెలుగు పదాలకు వ్యుత్పత్తుల్ని తెలియజేయాలనే ఉద్దేశంతో ఆచార్య గంటి జోగిసోమయాజిగారు భద్రిరాజుకృష్ణమూర్తి గారి సహాయ సహకారాలతో 1957లో " తెలుగు వ్యుత్పత్తి పదకోశం "(Telugu Etymological Dictionary)" అనేపథకాన్ని ప్రారంభించారు. లక్షా పదివేల రూపాయల యూ.జీ.సి గ్రాంటుతో కోశ నిర్మాణ పథకం మొదలైంది. 1962 వరకు సోమయాజిగారి సారథ్యంలో నడిచింది. ప్రస్తుతం ఎనిమిది సంపుటాలు వెలువడ్డాయి. ఇంకా ఈ పథకం ఆచార్య లకంసాని చక్రధరరావుగారి ఆధ్వర్యంలో కొన సాగుతుంది.

వీరు రాసిన "ఆంధ్ర భాషా వికాసము" అనే గ్రంథం ఆంధ్ర భాషా శాస్త్ర లోకంలో ధృవతారగా వెలుగొందుతోంది. బి.ఏ., బి.ఏ (ఆనర్స్), ఎమ్. ఏ తెలుగు విద్యార్థులకు ఈ గ్రంథం చాలా కాలం నుంచి పాఠ్య గ్రంథంగా కొన సాగుతుంది. దీన్ని బట్టి ఈ గ్రంథం ప్రాముఖ్యం ఎలాంటిదో చెప్పకనే తెలుస్తుంది.

"ఆంధ్ర భాషావికాసం" అనే గ్రంథంలో భాషకు సంబంధించి 38 అధ్యాయాలు (27 + 11) వున్నాయి. 571 పేజీలతో కూడుకున్న భాషా చరిత్ర గ్రంథం ఇది. తెలుగు భాషా పరిణామవికాసాలు ఇందులో చోటుచేసుకున్నాయి. సోమయాజిగారు తెలుగుభాష ప్రాచీన యుగాల నుంచి 1947 దాకా పరిణమించిన తీరుతెన్నుల్ని, ద్రావిడ భాషలతో దానికిగల పరస్పర సంబంధాన్ని విశితంగా పరిశీలించారు.

తెలుగు భాషాశాస్త్ర గ్రంథాల్లో "ఆంధ్రభాషా వికాసం" అనే గ్రంథం ఇంత ప్రశస్తి, ప్రచారం పొందడానికి ప్రధాన కారణం సోమయాజిగారి సమగ్రమైన ప్రణాళిక. వీరి ప్రణాళిక ఎంతో నైపుణ్యంతో కూడుకున్నది. ఇందులోని శైలికూడా సరళంగా వుంటుంది. అంచేతనే అప్పటి ఆంధ్రవిశ్వకళావరిషత్ వైస్-ఛాన్సలర్ ప్రముఖవిమర్శకులు కట్టమంచి రామలింగారెడ్డిగారు "Vidwan G.J. somayaji, Reader in the Telugu Department of the Andhra University, deserves to be warmly congratulated onhis "Andhra Bhasha Vikashamu," A book of out standing merit in its line. It is a masterly contribution to Dravidian philoogy in general and more particularly to the origin and growth of Telugu Language" అని ఆంధ్రభాషా వికాస ప్రాధాన్యాన్ని విపులీకరించారు.

"ఆంధ్ర భాషావికాసం" అనే గ్రంథంలో రెండు భాగాలువున్నాయి. మొదటి భాగంలో 1. ఆంధ్రభాష, 2. ఆంధ్ర భాషకు పేళ్ళు, 3. తెనుగు యొక్క ప్రాచీనతా ప్రచారములు, 4. తెనుగు ప్రాచీనతకు శాసన ప్రమాణం, 5. తెనుగునకును ప్రాకృతమునకును గల సంబంధం, 6. నన్నయకు పూర్వపు తెలుగు, 7. ఇతర ద్రావిడ భాషలతో తెనుగునకు గల సంబంధం, 8. తెనుగు వ్యాకరణం పెరిగిన విధానం 9. తెనుగు వ్యాకరణముల చరిత్రం, 10. మొదటి జాతి గ్రంథాలు, 11. రెండో జాతి గ్రంథాలు, 12. మూడో జాతి గ్రంథాలు, 13. నాలుగో జాతి గ్రంథాలు, 14 ఐదో జాతి గ్రంథాలు, 15. తెనుగు వ్యాకరణములలోని సంస్కృత వ్యాకరణానుకరణం, 16. తెనుగు వ్యాకరణములలోని యాంగ్ల వ్యాకరణాను సరణం, 17. నన్నయనాటి తెనుగు, 18. మాండలిక భాషలు, 19. తెలుగు సందలి మాండలిక భేదాలు, 20. తెనుగు లిపి దాని పరిణామం, 21. తెనుగునగల స్వరములు వానికి

ప్రాచీన ద్రావిడ భాషతోగల సంబంధం, 22. నేటి తెనుగువందలి స్వరములు, 23. ముఖ యంత్రప్రభావం, ధ్వనులు ఉచ్చారణ క్రమం, 24. ధ్వనుల మార్పు, 25. సంధి, 26. తెనుగువందలి హల్లులు - ప్రాచీన ద్రావిడముతోడి సంబంధం, 27. అర్థాను స్వారం అనే ఇరవైఏడు అధ్యాయాలు చోటుచేసుకున్నాయి.

రెండో భాగంలో 1. పద పదాంగ విభాగం - పదవర్గీకరణం, 2. నామములు, 3. విశేషణములు, 4. క్రియా విశేషణములు, 5. సంఖ్యా వాచకములు, 6. సమాసములు, 7. సర్వనామములు, 8. క్రియలు, 9. కృత్తద్ధితాంతములు, 10. తెలుగు వందలి పదజాలం, 11. అర్థ పరిణామం అనే అధ్యాయలు వున్నాయి. మొత్తం 38 అధ్యాయాల్లో నిశితమైన పరిశోధన వుంది.

సోమయాజిగారు పన్నెండు సంవత్సరాలు నిరంతర నిర్విరామకృషి చేసి ఈ గ్రంథాన్ని రాశారు. వీరు ద్రావిడ భాషలపై చేసిన కృషి గొప్పది. తెలుగు భాషకు, సంస్కృత, ప్రాకృత భాషలతో జన్య జనక భావ సంబంధం లేదని ఈ గ్రంథంలో నొక్కివక్కాణించారు. వీరు జనవరి 1987లో చనిపోయారు.

డాక్టర్ చిలుకూరి నారాయణ రావుగారు రాసిన "ఆంధ్ర భాషా చరిత్రము"నకు, సోమయాజి గారు రాసిన "ఆంధ్ర భాషావికాసమున"కు చాలా తేడావుంది. చిలుకూరివారు ద్రావిడ భాషలు సంస్కృతం నుంచి పుట్టాయని ప్రతిపాదించారు. గంటి వారు సంస్కృత భాషనుంచి ద్రావిడ భాషలు పుట్టలేదని చెప్పడమే కాకుండా మూలద్రావిడభాష నుండి ద్రావిడ భాషలు పుట్టాయని సోపపత్తికంగా విపులీకరించారు. భాషాశాస్త్రజ్ఞులు అందరూ సోమయాజిగారి ప్రతిపాదనను అంగీకరించారు. సోమయాజిగారు కాల్డ్వెల్ అభిప్రాయాల్ని తు.చతప్పక అనుకరించారు. అనుసరించారు. తెలుగులోని భాషావేత్తలందరకూ కాల్డ్వెల్ అభిప్రాయాలే పరమ ప్రామాణికం అవేశరణ్యం.

తెలుగు భాషకూ, భాషాశాస్త్ర అధ్యయనానికి సోమయాజిగారు చేసిన సేవ అనన్యసామాన్యం. వీరి 'ఆంధ్ర భాషావికాసం' చిరస్మరణీయం.

5

భాషా శాస్త్ర పారంగతులు శ్రీ కోరాడ రామకృష్ణయ్య

తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో మాతామహుల ఇంటిలో శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు 2-10-1891 తేదిన పుట్టారు. వీరి తల్లి దండ్రులు సీతమ్మ, లక్ష్మీమనోహరం గార్లు, వీరు మచిలీపట్నం నోబుల్ కళాశాలలో 1915లో బి.ఏ పూర్తిచేశారు.

ప్రారంభంలో నోబుల్ పాఠశాలలో పండితులుగా పనిచేశారు. తర్వాత విజయనగరం మహారాజాకళాశాలలో తెలుగు, సంస్కృతం బోధించడానికి లెక్చరర్‌గా చేరారు. 1921లో మద్రాసు విశ్వవిద్యాలయంలో ఎమ్.ఏ పూర్తిచేశారు. వీరు మహారాజా కాలేజీలో 12 సంవత్సరాలు (1915 - 27) పనిచేశారు. తర్వాత 1927లో మద్రాస్ విశ్వవిద్యాలయంలో రీడర్‌గా చేరారు. 1950లో పదవీవిరమణచేశారు. తర్వాత తిరుపతి దేవస్థానం ప్రాచ్యపరిశోధనాలయంలో రీడర్‌గా ఆరుసంవత్సరాలు పనిచేశారు. వీరు 28-3-1962లో చనిపోయారు.

శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు 1. సంధి (1935), 2. Studies in Dravidian Philogy (1935) 3. భాషోత్పత్తి క్రమము - భాషాచరితము (1948), 4. దక్షిణ దేశభాషా సారస్వతములు - దేశి '(1949), 5. భాషా చారిత్రక వ్యాసములు (1954), 6. Dravidian Cognates అనే గ్రంథాల్ని రాశారు. ఆంగ్లంలోనూ తెలుగులోనూ అనేక భాషాసాహిత్య వ్యాసాలు రాశారు. కోరాడ వారు ఆంధ్ర భారత కవితా విమర్శనము, కాళిదాసుని కళా ప్రతిభలు, సారస్వతవ్యాసములు, సాంస్కృతిక వ్యాసాలు అనే సాహిత్య గ్రంథాన్ని కూడా రాశారు.

"సంధి" అనే గ్రంథాన్ని కోరాడ వారు 1935లో ప్రచురించారు. తెలుగు భాషలోని సంధి తత్త్వాన్ని ఇతర ద్రావిడ భాషలతో పోల్చి మంచి గ్రంథాన్ని రాశారు.

తెలుగు భాషను చారిత్రకంగా పరిశీలించి రామకృష్ణయ్యగారు ఈ సంధి గ్రంథాన్ని రాశారు. ఇలాంటి గ్రంథం తెలుగులో మరోటి లేదు, కారణం అంత పరిశోధన ఎవ్వరూ చేయలేదు. సంధి విషయంలో కోరాడవారి గ్రంథమే పరమ ప్రామాణికం.

"ఆంధ్ర భాషా చరిత్ర కిట్టి చారిత్రక వ్యాకరణములు పునాది వంటిదగును. కావున నీ భాషలోని శబ్దములు సహజ స్వరూప నిరూపణమునకుఁ దోడ్పడు సంధి నియమములను చారిత్రక పద్ధతిని అనుసరించి యితర సన్నిహిత భాషా లక్షణములతో పరిపోల్చి యందలి విశేషములను సకారణముగ సమన్వయించుట కిందు నా చేతనైన యత్నము చేయబడినది. ఆంధ్ర వ్యాకరణ తత్త్వ పరిశోధన విషయమున చారిత్రక పద్ధతి నవలంబింపజేయుటకీ రచనము కొంత వఱకైనా తోడ్పడ గలదని నమ్ముచున్నాను" అని కోరాడవారు అన్నారు.

"సంధి" అనేది వ్యాకరణంలో చాలా ముఖ్యమైంది. "ఆంధ్ర శబ్ద చింతామణి" నుంచి "ప్రౌఢ వ్యాకరణం" వరకు అన్ని వ్యాకరణ గ్రంథాల్లోనూ "సంధి" అనే పరిచ్ఛేదం చోటుచేసుకుంది. తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం మొదలైన భాషల్లోని వ్యాకరణ గ్రంథాల్ని బాగా చదివి అన్ని భాషల్లోని వ్యాకరణ నిర్వచనాల్ని " సంధి" గ్రంథంలో ఇచ్చారు.

ఆగమ సంధుల్ని రామకృష్ణయ్యగారు విమర్శనాత్మకంగా వివరించారు. "రు" గాగమాలు, "టు" గాగమాలు అసలు ఆగమాలు కావని ఇవి శబ్దగతాలు అని "సంధి" గ్రంథంలో విపులీకరించారు. కోరాడవారు "పొదరిల్లు" అనే దాన్ని పొద + ఇల్లు అని విడదీసి ఇక్కడ "రు" వర్ణం ఆగమంగా రావడాన్ని తీవ్రంగా ఖండించారు. 'పొద' పదానికి పూర్వరూపం 'పొదరు' అని తెలియజేశారు. తమిళం లోని "పుదర్" శబ్దాన్ని ఉదాహరణగాఇచ్చారు. అంతేకాక "భారతం"లో "విరాటపర్వం"లో తిక్కన "పరగఁబోదరు పొదరు పల్లంబు పల్లంబు" అనే పద్యాన్ని ఇచ్చారు.

ఈ గ్రంథంలో "కొమరాలు" అనేది కొమ + ర్+ఆలు అని, రేఫాగమంతో కూడినది కాదని నిరూపించారు. "కొమరు" పదానికి ఆలు చేరడంలో ఏర్పడినదని వివరించారు. అంతేకాక పేదాది పదాలకు "ఆలు" శబ్దం పరమైనప్పుడు వచ్చే "రు" గాగమం కూడా ఇలాంటిదే అని సోపపత్తికంగా విశదీకరించారు. ఆగమాలు

తెలుగులో మృగ్యాలని కోరాడవారు భాషాశాస్త్ర దృష్టితో నిర్ధారించారు. "సంధి" గ్రంథంలో ఆగమాలచర్చ పరిశోధనాత్మకంగా వుంది. గసడదవాదేశ, సరళాదేశా మొదలైన సంధి కార్యాల్ని భాషాశాస్త్రదృష్టితో నిశితంగా పరిశీలించారు.

సమాస సంధుల విషయంలో ప్రాఁత, లేఁత, పూవు, పదాల్లోని ప్రా, లే, పూ అనే శబ్ద రూపాలు ప్రాచీనమైననవీ విశేషణతా ద్యోతకాలనీ ఇవే సమాసాల్లో వైకల్పికంగా నిలుస్తాయని రామకృష్ణయ్యగారు. నిర్ధారించారు. "లే" కు పూర్వరూపం "ఎల" అనీ, "పూవు" కు పూర్వరూపం "పూ" అనీ తులనాత్మకంగా విశ్లేషించారు.

ద్రుత సంధి స్వరూప స్వభావాల్ని గూర్చి రామకృష్ణయ్య గారు భాషాశాస్త్ర దృష్టితో శాస్త్రీయంగా సోపపత్తికంగా తెలియజేశారు. "సంధి" గ్రంథంలో సంధివిషయంలో తెలుగు, తమిళం, కన్నడం, మొదలైన భాషలకు వున్న సామ్యాల్ని విశదీకరించారు.

- ద్రావిడ భాషల్లో పూర్వ పదాంత్య వర్ణం పరపదాది వర్ణంతో కలియడమే సంధి
- కొన్ని చోట్ల తెలుగు, తమిళం, కన్నడం భాషల్లో సంధి జరగదు.
- ద్రావిడ భాషలన్నింటిలోనూ అచ్చుపరమైనప్పుడు పదాంతంలోని అ, ఇ, ఉ, ఎలు సామాన్యంగా సంధిలో లోపిస్తాయి.
- తెలుగు, తమిళం, కన్నడభాషల్లో క, త, ప, లు గ, ద, వ లు గా మారుతాయి.

రామకృష్ణయ్యగారు 1935లో "Studies in Dravidian Philogogy" అనే గ్రంథాన్ని రాశారు. కోరాడవారు కాల్డ్వెల్ పరిశోధనా మార్గాన్ని అనుసరించారు. తెలుగు భాష పుట్టు పూర్వోత్తరాల్ని గూర్చి క్షుణ్ణంగా వివేచన చేశారు. దీనికోసం వీరు కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. సంస్కృత ప్రాకృత భాషల పరిశీలన కంటే తమిళం, మలయాళం, కన్నడం మొదలైన ద్రావిడభాషల అధ్యయనం చేయడం మంచిదని తలచి ఈ విధంగా నిశితపరిశీలనచేశారు. ఈ గ్రంథం కాల్డ్వెల్ రాసిన తులనాత్మక వ్యాకరణం గ్రంథానికి కొనసాగింపుగా జరిగింది. కాల్డ్వెల్ ప్రతిపాదనను

వీరు అంగీకరించారు. ద్రావిడ భాషల ఏకరూపతను ఈ గ్రంథంలో ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ఈ గ్రంథంలో ప్రధానంగా నాలుగు అధ్యాయాలు వున్నాయి. మొదటి అధ్యాయంలో "The Dravidian Problem" లో తమిళం, కన్నడం, తెలుగు మొదలైన భాషలన్నింటిని ద్రావిడ భాషలు అనిపిలవడం సమంజసమని నిర్ధారించారు. రెండో అధ్యాయంలో ద్రావిడ భాషల్లోని క్రియా ధాతువుల్ని విశ్లేషించారు. మూడో అధ్యాయంలో నామధాతువుల్ని పరిశీలించారు. నాల్గోఅధ్యాయంలో ద్రావిడ భాషా పద నిష్పాదనము వివరించారు.

"భాషోత్పత్తి క్రమము - భాషా చరిత్రము" అనే గ్రంథం 1948లో ప్రచురించబడింది. ఇందులో భాష పుట్టుకను గూర్చి పాశ్చాత్యులు, భారతీయులుచేసిన ప్రతిపాదనల్ని సమీక్షించి, భాషాశాస్త్రావిర్భావాన్ని విశదీకరించారు. ఇందులో ద్రావిడ భాషల సామ్యాన్ని, తెలుగు భాషాస్వరూపాన్ని విశ్లేషించారు. తణుకులో ఆంధ్ర సాహిత్య పరిషత్సమావేశంలో చెప్పిన వ్యాసాల్ని "భాషోత్పత్తి క్రమము - భాషాచరిత్రము" అనే పేరుతో ప్రకటించారు.

1949లో "దక్షిణదేశ భాషా సారస్వతము - దేశి" అనే గ్రంథాన్ని రాశారు. ఇందులో రామకృష్ణయ్యగారు ద్రావిడభాషల సామ్యాన్ని దేశి సారస్వతం ఆధారంగా ఎలా నిరూపించ వచ్చో చూపించారు. "బాగుగా పరిశీలించినచో నీదక్షిణ దేశమందు భాషాపరిణామమునకు వలెనే, తద్భాషా సాహిత్య పరిణామమునకు మూలబీజమ్ము ఒక్కటే యనదగినట్లగు పడుచున్నది. ఇవి భిన్న ప్రదేశముల భిన్నములగు పరిసర పరిస్థితులలో పెంపొందిన వగుటచే భిన్న జాతి వృక్షములుగ కనబడుచుండెనే కాని వాస్తవముగా నిట్టివికావు. ఈ భాషల కన్నిటికిని మూలమగు ప్రధానబీజములును దక్షిణ దేశీయ మగు నొక్క ప్రాచీన భాషా వృక్షము నుండి యేర్పడినవే యనియెట్లు తలంపబడుచున్నదో, అట్లే యీ భాషాసాహిత్యముల కన్నిటికి సమానములగు మూలబీజములా ప్రాచీన భాషా సాహిత్యమునకు చెందినవేయని తలపనగును" అని నిరూపించడమే ఈ గ్రంథంలో రామకృష్ణయ్యగారి లక్ష్యం అని మనకు తెలుస్తుంది.

1954లో "భాషా చారిత్రక వ్యాసములు" అనే గ్రంథాన్ని రాశారు. ఇందులోని వ్యాసాలు వివిధ పత్రికల్లో ప్రచురితమైనవే. ఆ తర్వాత వీటిని గ్రంథ రూపంగా తెచ్చారు.

"భాషా శాస్త్రము - దాని క్రమాభివృద్ధి" అనే మొదటి వ్యాసంలో పాశ్చాత్య భాషాశాస్త్ర క్రమవికాసాన్ని వివరించారు. ఆర్య ద్రావిడ భాషల పరస్పర సంబంధాన్ని విపులీకరించారు. డాక్టర్ చిలుకూరి నారాయణరావుగారు కాల్డ్వెల్ ప్రతిపాదించిన వాదాన్ని తీవ్రంగా ఖండించారు. కోరాడవారు నారాయణరావుగారి వాదనను వ్యతిరేకించారు. అంతేకాకుండా ద్రావిడభాషలు ప్రాకృతభిన్నాలని నిర్ధారించారు. ఆంధ్ర భాషాభ్యుదయము, ఆంధ్రదేశ్యము - అన్యదేశ్యము, అరవము, - తెలుగుదాని ప్రాచీనత, భాషా కుటుంబములు అనేవి ఈ సంపుటిలో వున్నాయి

"Dravidain Cognates" (ద్రావిడ భాషా సజాతీయ పదాలు) అనేది వీరి మరోగ్రంథం. ఇందులో ద్రావిడభాషల్లోని సజాతీయ పదాలు (Cognates) చోటు చేసుకున్నాయి. ఈ గ్రంథం తులనాత్మక అధ్యాయనానికి బాగా ఉపయోగపడుతుంది. ద్రావిడభాషా వ్యుత్పత్తి కోశాల్లో ఈ గ్రంథమే మొదటిగా మనం చెప్పవచ్చు. ఈ గ్రంథంలో పరిశోధన దండిగా వుంది.

కోరాడవారికి తెలుగులోనేకాక ఆంగ్లంలో కూడా మంచి ప్రావీణ్యం వుంది. Annuals of Oriental Research మొదలైన పత్రికల్లో Dravidian phoneties, the Dravidian infinitive. The Dravidian passive, Dravidian inflexion మొదలైన వ్యాసాల్ని ముద్రించారు.

కోరాడవారి భాషాపరిశోధన పరమ ప్రామాణికమైంది. కోరాడవారి వ్యాసాలు, గ్రంథాలు ఆదర్శనీయమై తెలుగు భాషాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయి. భాషాశాస్త్ర వేత్తల్లో కోరాడ రామకృష్ణయ్యగారు అగ్రగణ్యులు.

6

అంతర్జాతీయ భాషాశాస్త్రవేత్త ఆచార్య భద్రిరాజు కృష్ణ మూర్తి

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన భాషాశాస్త్రవేత్త ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు. నిర్దిష్టమైన ప్రణాళికలతో భాషాశాస్త్రాన్ని నిర్మించిన వారు భారతదేశంలో అరుదు. ఇంతసేవచేసినవారు ప్రపంచ వ్యాప్తంగా చాలాతక్కువ మంది వున్నారు. మాండలికవృత్తి పదకోశ నిర్మాణాన్ని ఒక వృత్తిగా స్వీకరించి, నిశితమైన పరిశోధనలు గావించినవారు కృష్ణమూర్తిగారు. వీరిని గూర్చి ఎంతరాసినా, ఎంతచెప్పినా, తక్కువే అనిపిస్తుంది. జీవితాన్ని భాషాశాస్త్రానికి అంకితంచేశారు. అందుకే భాషాశాస్త్రానికి ఆయన పర్యాయపదం అయ్యారు.

కృష్ణమూర్తిగారు ప్రకాశంజిల్లా ఒంగోలులో 19-6-1928 తే॥న జన్మించారు. వీరి తల్లిదండ్రులు భారతమ్మ, సుబ్రహ్మణ్యంగార్లు. భద్రిరాజు గారు ఆంధ్రవిశ్వకళాపరిషత్‌లో 1948లో బి.ఏ. ఆనర్స్ పూర్తిచేశారు. 1955లో పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో భాషా శాస్త్రంలో ఎం.ఏ. చేశారు. ఇదే విశ్వవిద్యాలయంనుంచి 1957లో పి హెచ్. డి సంపాదించారు.

1949 - 62 మధ్యలో ఆంధ్ర శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో తెలుగు శాఖలో అధ్యాపకులుగా పనిచేశారు. వీరు 1960 - 61 లో కాలిఫోర్నియా యూనివర్సిటిలో అసిస్టెంట్ లెక్చరర్‌గా (ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచిలీవ పొందారు) పనిచేశారు. 1962 లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భాషాశాస్త్ర శాఖలో ఠాగూరు ఛైర్ ఆచార్యులుగా చేశారు. ఈ విభాగంలో శాఖాధిపతిగా పనిచేశారు. కృష్ణమూర్తిగారు. ప్రిన్సిపాల్‌గా, ఆర్ట్స్ ఫ్యాకల్టీడీన్‌గా తమ అమూల్యమైన సేవలు అందించారు. రెండుసార్లు సిండికేట్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. హైదరాబాద్

కేంద్రీయ విశ్వ విద్యాలయ వైస్ - ఛాన్స్‌లర్‌గా 1986 నుంచి 1993 వరకు వున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. కేంద్ర సాహిత్య అకాడమిలో అయిదేళ్ళు జనరల్ కౌన్సిల్ సభ్యులుగా, మరో అయిదేళ్ళు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా వున్నారు. తెలుగు అకాడమి రూపకల్పనలో భద్రిరాజు వారి పాత్ర మరవలేనిది.

అమెరికా, ఆస్ట్రేలియా, రష్యా.... దేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో విజిటింగ్‌ఫెలోగా, ఆహూత ఆచార్యులుగా పనిచేశారు. వీరు దేశ విదేశాల్లో అనేక గౌరవప్రదమైన పదవులు చేపట్టారు.

లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షత (1970), ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ అసోసియేషన్ అధ్యక్షత (1980), లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ అమెరికా గరిష్ఠ గౌరవ సభ్యత్వం (1985 నుంచి), కేంద్ర సాహిత్య అకాడమి నిర్వాహక వర్గ సభ్యత్వం (1990 - 2002), యునైటెడ్ కింగ్డమ్‌లోని రాయల్ సొసైటీ ఆఫ్ ఎడిన్ బర్గ్ వరిష్ఠ విద్వత్సభ్యత్వం (ఫెలోషిప్ - 2004 నుంచి), కేంద్ర సాహిత్య అకాడమీ "మహత్తర పదస్యత" (ఫెలోషిప్ - 2004 నుంచి) పొందారు.

2004 లో "రాయల్ సొసైటీ ఆఫ్ ఎడింబరో" కు భారతదేశంలో అగ్రగామి భాషా శాస్త్రవేత్త ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగా విద్వత్సభ్యులు (Fellow) గా ఎంపికైనారు. విద్యా, వైజ్ఞానిక రంగాల్లో ఇది చాలా అరుదైన గౌరవం. అంతర్జాతీయంగా ప్రతిష్ఠాత్మకమైంది. సాధారణంగా రాయల్ కుంటుంబానికి చెందిన వారు కానీ, నోబెల్ బహుమానం స్థాయిలో గౌరవాన్ని పొందినవారు కానీ ఇందుకు ఎంపిక అవుతారు. 2004లో ఈ అత్యున్నత పురస్కారం అందుకున్న ఏకైక భారతీయుడు కృష్ణమూర్తి గారు. ఈ పురస్కారం ఆంధ్రజాతికి గర్వకారణం.

తెలుగు భాషారంగంలో వీరి కృషి గొప్పది. భాషా సామాజిక పరిశీలన, మాండలిక విజ్ఞానం, భాషా చరిత్ర, భాషాయోజన, భాషానవీకరణ, మాతృభాషలో విద్యాబోధన, యువజన విద్య మొదలైన రంగాల్లో వీరికృషి అనల్పం

మాండలిక వృత్తి పదకోశాల్ని వీరు తయారుచేశారు. ఈ ప్రయత్నం భారత దేశంలో మొట్టమొదటిది. ఈ ఖ్యాతి కృష్ణమూర్తిగారికే దక్కుతుంది. భద్రిరాజువారు స్వయంగా వ్యవసాయ, చేనేత వృత్తి పదకోశాల్ని రూపొందించారు. మాండలిక వృత్తి పదకోశాల వరుసలో, వ్యవసాయపదాల సేకరణ 1958లో ప్రారంభమైంది. వ్యవసాయ వృత్తి పదకోశం 1962లో వెలువడింది. కృష్ణమూర్తిగారి కృషి ఇందులో బాగా కన్పిస్తుంది. భాషాభిమానులు ఈ గ్రంథాన్ని ఎంతగానో ఆదరించారు. భాషామండలాల విభజనను కృష్ణమూర్తిగారు శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరించారు. ప్రాంతీయ వ్యవహార భేదక రేఖల పటాల్ని ఆధారంగా చేసుకొని తెలుగు భాషా వ్యవహారాన్ని నాలుగు మండలాలుగా గుర్తించారు కృష్ణమూర్తిగారు. ఆమండలాల విభజన ఇది. 1. పూర్వమండలం (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు) 2. దక్షిణ మండలం (రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు) 3. ఉత్తర మండలం (తెలంగాణా, మహబూబ్‌నగర్) 4. మధ్యమండలం (ఉభయగోదావరులు, కృష్ణా గుంటూరు జిల్లాలు. ఒకే వస్తువుకు వివిధ ప్రాంతీయ మాండలికాల్లో వాడుక ఎలా వుందో సోపపత్తి కంగా ఉదాహరించారు

తిక్కన పదప్రయోగ కోశం సంపాదకుల్లో కృష్ణమూర్తిగారు ఒకరు. భద్రిరాజుగారు కొండభాషకు తయారు చేసిన వ్యాకరణం ప్రశంసించదగింది. వీరు ఆంగ్లంలోనూ తెలుగులోనూ అనేక గ్రంథాల్ని రాశారు. లెక్కలేనన్ని పరిశోధన వ్యాసాలు రాశారు. కొన్ని గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. మరికొన్ని గ్రంథాలకు సహసంపాదకులుగా వున్నారు. జాతీయ అంతర్జాతీయ సభల్లో, సెమినార్లలో పాల్గొన్నారు. వీరు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక సన్మానాలు, గౌరవాలు, అవార్డులు అందుకున్నారు.

భద్రిరాజుగారు చిన్నతనంలో మంచి పద్యాలు రాశారు. వీరు రాసిన పద్యాల సంపుటి 1998లో వెలువడింది. ఒకసారి అవధానం కూడా చేశారు.

వయోజన విద్యావ్యాప్తికోసం భద్రిరాజుగారు రూపొందించిన పుస్తకాలు ఎన్నో విధాలుగా ఉపయోగపడ్డాయి "జనవాచకం" మొదటిది. ఇది ఐదుసంపుటాలు, ఇది

ప్రభుత్వప్రచురణ, రెండోది " తేలిక తెలుగువాచకం. ఇది రెండుభాగాలు. దీన్ని విశాలాంధ్ర వారు ప్రచురించారు.

వీరు ఆంగ్లంలో తెలుగులో అనేక గ్రంథాల్ని రాశారు. లాంగ్వేజ్, ఎడ్యుకేషన్ అండ్ సొసైటీ (1998) కంపారటివ్ ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ కరెంట్ పెర్స్పెక్టివ్స్ (2001), ది ద్రవిడియన్ లాంగ్వేజెస్ (2003), భాష - సమాజం - సంస్కృతి (2000), జూన్ 2004లో భద్రిరాజుగారు సహసంపాదకత్వం వహించిన తెలుగు కథల ఆంగ్లానువాదం సాహిత్య అకాదమి ప్రచురణగా వచ్చింది.

"తెలుగు వెర్బల్ బేసెస్. ఎ కంపారటివ్ అండ్ డిస్క్రిప్టివ్ స్టడీ" అనే గ్రంథం 1961లో వెలువడింది. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా ప్రెస్ ద్వారా ఈ గ్రంథం ముద్రించబడింది. ద్రావిడ భాషల అధ్యయనానికి ఈ గ్రంథం బాగా ఉపయోగ పడుతుంది. ఈ గ్రంథంలో ప్రధానంగా రెండు భాగాలువున్నాయి. మొదటి భాగంలో నాలుగు అధ్యాయాలు వున్నాయి. మొదటి అధ్యాయంలో తెలుగు వర్ణాలను తులనాత్మకంగానూ చారిత్రకంగానూ విశ్లేషించారు. రెండో అధ్యాయంలో తెలుగుధాతు నిర్మాణం పరిశీలించబడింది. మూడో అధ్యాయంలో తెలుగు ధాతుజన్యాలయిన వివిధ క్రియా స్వరూపాల్ని వర్ణనాత్మకంగా భద్రిరాజుగారు విశదీకరించారు. నాలుగో అధ్యాయంలో ద్రావిడభాషల్లో తెలుగుస్థానాన్ని నిర్ధారించారు. రెండో భాగంలో 1236 ధాతువులకు వ్యుత్పత్తుల్ని ప్రదర్శించారు.

"తెలుగు భాషా చరిత్ర"ను ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాదమివారు 1974లో ప్రచురించారు. ఈ సంకల గ్రంథానికి భద్రిరాజు గారు సంపాద కత్వం వహించారు. "తెలుగులో బహుశా క్రీ . శ. 5, 6 శతాబ్దాలకే కావ్య సాహిత్యం ఏర్పడివుంటుంది. ఏభాషలోనైనా మొట్టమొదటి సారిగా సృష్టించిన సాహిత్యంలోవున్న భాష సమకాలీన విద్యావంతుల భాషకు అత్యంత సన్నిహితంగా ఉండి వుంటుంది. నన్నయ కాలానికే కావ్యభాష వ్యవహార భాష పరస్పర దూరమౌతున్నట్టు మనకు స్పష్టంగా తెలుస్తుంది. కావ్యభాషకు పూర్వ కవిరచనలు ఒరవడి అవుతాయి. వాడుక భాష సామాజిక వ్యవస్థలో వచ్చే మార్పులను బట్టి ప్రజోచ్చారణ పరిణామాలను బట్టి నియతంగా

మారుతూ వస్తుంది. వ్యవహార భాషపై కావ్య భాషా ప్రభావం అన్ని శతాబ్దాల్లోనూ కనిపిస్తుంది. సమకాలీన వ్యవహారభాషా ప్రభావం 15వ శతాబ్దిదాకా కావ్య భాషలో కొద్దిగాను, అతరువాత ఎక్కువగాను కనిపిస్తుంది. ఈ రెండు శాఖల క్రమ పరిణామాన్ని పరస్పర సంబంధాన్ని నిరూపించటమే తెలుగు భాషా చరిత్ర లక్ష్యం. అసమగ్రమైన తెలుగు భాషకు శాస్త్రీయమైన పద్ధతుల్లో రచించిన మొదటి చరిత్ర ఇదే అవటంలో అత్యుక్తి ఏమీలేదు (తెలుగు భాషా చరిత్ర - పుట. IX).

ఇందులో 16 వ్యాసాలు చోటుచేసుకున్నాయి. 1. ఆంధ్రం. - తెనుగు - తెలుగు (జి.ఎన్. రెడ్డి), 2. తెలుగు - మిగిలిన ద్రావిడభాషలు (పి.యస్. సుబ్రమణ్యం), 3. ప్రాచీనాంధ్రం - శాసనభాషాపరిణాము (క్రీ.పూ. 200 - క్రీ. శ. 1100 బూదరాజు రాధాకృష్ణ), 4. శాసనభాషా పరిణామం, 1100 - 1399 (ఎమ్. కందప్పచెట్టి), 5. శాసన భాషా పరిణామం, 1400 - 1599 (ఎమ్. కందప్ప చెట్టి), 6. శాసనభాషా పరిణామం, 1600 - 1899 (కె. కె. రంగనాథాచార్యులు), 7. కావ్య భాషా పరిణామం, 1100 - 1599 (కె. మహదేవశాస్త్రి), 8. కావ్యభాషా పరిణామం, 1600 - 1899 (బి. రామరాజు), 9. ఆధునికయుగం - గ్రాంధిక వ్యావహారిక వాదాలు (బూదరాజు రాధాకృష్ణ), 10. తెలుగులో వైకృతపదాలు (తూమాటి దొణప్ప), 11. తెలుగులో అన్యదేశ్యాలు (వి. స్వరాజ్య లక్ష్మి), 12. తెలుగులిపి పరిణామం (తిరుమల రామచంద్ర), 13. ఆధునిక భాష - సంగ్రహ వర్ణనం (చేకూరి రామారావు) 14. తెలుగు మాండలికాలు - ప్రమాణ భాష (భద్రిరాజు కృష్ణమూర్తి), 15. అర్థ పరిణామం (జి. ఎన్. రెడ్డి), 16. తెలుగు భాషా చరిత్ర - సింహావలోకనం (భద్రిరాజు కృష్ణమూర్తి) అనే వ్యాసాలు వున్నాయి. 1968 నుంచి 1974 వరకూ ఏడేళ్లు శ్రమ చేసిన ఆయా రచయితల పరిశోధనలకు సారభూతంగా రూపుదిద్దుకొన్న గ్రంథం ఇది. పన్నెండు మంది పరిశోధక పండితుల సమష్టికృషి పర్యవసానం ఈ సంకలనం. ఇది పరిశోధన గ్రంథంగా బాగా గుర్తింపూ, ప్రచారమూ పొందింది.

"భాష- సమాజం- సంస్కృతి" అనే గ్రంథం నీల్ కమల్ పబ్లికేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు 2000లో ప్రచురించారు ఇందులో భాష - సమాజం - సంస్కృతి

అనే మూడు భాగాలున్నాయి మొదటి భాగమైన "భాష"లో 1. భాష - వ్యాకరణం 2. ధ్వని - వర్ణం, 3. నేటి తెలుగు - వర్ణసమామ్నాయం 4. సంధి 5. నేటి తెలుగులో హల్సంధి 5. పదం - పదాంశం,6. పదం - పదాంశం, 7. సన్నిహిత సంబంధాలు, 8. షష్ఠీ విభక్తి "యొక్క" విచారణ, 9. అరకులోయభాష-ఆంధ్రంతో సంబంధం. అనే తొమ్మిది వ్యాసాలు చోటుచేసుకున్నాయి. రెండో భాగమైన "సమాజం"లో 1. తెలుగు మాండలికాలు - ప్రమాణభాష 2. తెలుగు మాండలికాలు - కరీంనగర్ వాడుక, 3. ఆధునిక ప్రమాణభాష, 4. తెలుగుభాష, నాడు - నేడు - రేపు, 5. తెలుగు భాషావికాసం, 6. "శ్వేత పత్రం" పైశాస్త్రీయ విమర్శ, 7. ఆధునిక భాషగా తెలుగు, 8. విద్యావిధానంలో త్రిభాషా సూత్రం - శాస్త్రీయ చర్చ అనే ఎనిమిది వ్యాసాలు వున్నాయి. మూడో భాగమైన "సంస్కృతి"లో 1. మూడు వేల ఏళ్ళ కిందట తెలుగు సంస్కృతి ఎలా వుండేది? 2. తిక్కన పదప్రయోగకోశం, 3. తిక్కన పదసంపద, 4. తెలుగు రచనా భాషాపరిణామం, 5. రాచకొండ రచనల్లో సిమిలీ అనే ఐదువ్యాసాలు వున్నాయి. మొత్తం 22 వ్యాసాలు ఈ గ్రంథంలో వున్నాయి. ఈ వ్యాసాలు విద్యార్థులకు బాగా ఉపయోగపడతాయి. ఇందులోని వ్యాసాలు వివిధ పత్రికల్లో ప్రచురింపబడ్డాయి. ఈ వ్యాసాల్లో కృష్ణమూర్తిగారి ప్రతిభా పాటవాలు అడుగడునా కన్పిస్తున్నాయి. ఎంత సామాన్య వ్యక్తికిఅయినా భాషను గూర్చి సరళమైన శైలిలో శాస్త్రీయమైన ప్రామాణికమైన అవగాహన కల్గిస్తుంది ఈ గ్రంథం.

"ది ద్రవిడియన్ లాంగ్వేజెస్" (2003) అనే గ్రంథం కేంబ్రిడ్జి యూనివర్శిటీ వారి ప్రపంచ భాషల సర్వేక్షణ ప్రచురణ క్రమంలో భాగంగా ప్రచురించబడింది. చైనీస్, జపనీస్, ఇండో - ఆర్యన్, కెల్టిక్, రోమాన్స్, కొరియన్, ఆస్ట్రేలియన్ మొదలైన భాషల్ని గూర్చిన గ్రంథాన్ని కేంబ్రిడ్జి యూనివర్శిటీ ప్రెస్ ప్రచురించింది. అయిదు వందల పలభై పేజీలు దాటిన ప్రామాణిక గ్రంథం ఇది. ద్రావిడ భాషా రంగంలో తొలినుంచి జరిగిన నిశిత పరిశోధనలు, తమ పరిశోధనలు అధ్యయనాల్ని సమన్వయించి ద్రావిడ భాషలకు సంబంధించిన సమగ్ర స్వరూపం ఈ గ్రంథాన్ని తయారు చేశారు భద్రిరాజువారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ గ్రంథం ద్రావిడ భాషలకు సంబంధించిన అధ్యయన విజ్ఞాన సర్వస్వంగా రూపొందింది. ఈ

గ్రంథంనిండా పరిశోధన పుష్కలంగావుంది. ఇందులో పరిశోధన పరాకాష్ఠకు చేరుకుంది. ఇంతవరకు వెలుగులోకి వచ్చి అధ్యయనం జరిగిన ఇరవైఆరు ద్రావిడ భాషల నిర్మాణం, వాటి తులనాత్మక పరిశీలన, మూల భాషా పునర్నిర్మాణం ఈ గ్రంథంలో వీరు పొందుపరిచారు ద్రావిడ భాషలకు సంబంధించిన అన్నివిషయాలు ఈ గ్రంథంలో వున్నాయి.

ద్రావిడ పద వ్యుత్పత్తి, చరిత్ర, ద్రావిడ భాషల చరిత్ర, పూర్వదశ, చారిత్రక దశ, ద్రావిడ భాషల్లోని సమాన పదాల ఆధారంగా మూలద్రావిడ సంస్కృతి పునర్నిర్మాణంతోపాటు ద్రావిడ భాషల్ని ఒక కుటుంబానికి చెందినవిగా గుర్తించడానికి గల సమాన లక్షణాలు, ఆర్య, ద్రావిడ భాషల ఆదాన, ప్రదానాలు, ద్రావిడ భాషారంగంలో జరిగిన పరిశోధన వివరాలు, భారత ఉపఖండం ఆవల భాషా కుటుంబాలతో ద్రావిడ భాషలకు గల సంబంధాలు, లిఖిత ద్రావిడ భాషల లిపి పరిణామం మొదలైనవి విస్తృతంగా ఇందులో వివరించ బడ్డాయి. ఇతర విద్వాంసుల అభిప్రాయాలు కూడా ఇందులో వున్నాయి.

భారతదేశంలోనే కాక యావత్ ప్రపంచంలోని భాషా శాస్త్రవేత్తల్లో ప్రముఖంగా పేరు ప్రఖ్యాతులు పొందారు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు. తెలుగు వారు గర్వించదగ్గ వ్యక్తి వీరు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రదేశంలో భద్రిరాజుగారు పుట్టడం "తెలుగు భాష" అదృష్టం.

7

బహుముఖ భాషా శాస్త్రవేత్త ఆచార్య జి.ఎన్. రెడ్డి

ఆంధ్ర దేశంలో ఆచార్య జి. ఎన్. రెడ్డిగా ప్రసిద్ధి చెందిన భాషాశాస్త్రవేత్త పూర్తి పేరు గోళ్ళ నారాయణ స్వామి రెడ్డి. మిత్రులు ఆయనను జి. ఎన్. అని పిలుస్తారు. రెడ్డిగారు చిత్తూరు జిల్లాలోని "మహాసముద్రం" అనే పల్లెటూరులో 1927 డిసెంబర్ 23వ తేదిన జన్మించారు. వీరి తల్లిదండ్రులు గోళ్ళ తులసమ్మ , కృష్ణారెడ్డిగార్లు.

రెడ్డిగారి విద్యాభ్యాసం నాలుగో తరగతివరకు స్వగ్రామమైన మహాసముద్రంలోనే జరిగింది. గిరింపేట మున్సిపల్ స్కూల్లో ఏడవతరగతివరకు చదివారు. బంగారు పాళెం జమీందార్ హైస్కూల్‌లో 8వ తరగతి పూర్తిచేశారు. ఆ తర్వాత జిల్లా బోర్డుహైస్కూల్లో చదువుకున్నారు. 1944లో ఎస్. ఎస్. ఎల్. సి పూర్తిచేశారు. పచ్చయప్ప కళాశాలలో 1946లో ఇంటర్ పూర్తిచేశారు. 1949 నాటికి బి.ఓ. యల్ (ఆనర్స్) పట్టా సంపాదించారు. చదువుతున్న రోజుల్లోనే వీరికి అనేక బహుమతులు వచ్చాయి. మంచి విద్యార్థిగా గురువుల మన్ననల్ని కూడా పొందారు. అన్ని పరీక్షల్లోనూ మంచిమార్కులు సంపాదించుకున్నారు. వాళ్ళ ఊరులోనూ, సన్నిహిత బంధువుల్లోనూ రెడ్డిగారే మొట్టమొదటి పట్టభద్రులు.

మద్రాసు విశ్వవిద్యాలయంలో "తెలుగు సాహిత్యం మీద ఆంగ్ల ప్రభావం" అనే అంశంపై 1955లో ఎమ్.లిట్ సంపాదించారు. ఈ గ్రంథం ఆంగ్లంలో రాయబడింది. రెడ్డిగారు అటు తెలుగులోనూ ఇటు ఆంగ్లంలోనూ సవ్యసాచి, రెండు భాషల్లోనూ ఆరితేరిన వారు రెడ్డి గారు. మద్రాసు విశ్వ విద్యాలయంలో ఎమ్.లిట్. తీసుకున్న మొదటి వ్యక్తి వీరే.

1957 - 58 సం॥ల్లో దక్కన్ కాలేజీలో అమెరికన్ ఆచార్యులవద్ద "Ad-

vance Course in Linguistics"అనే Courseను పూర్తిచేశారు. తర్వాత మద్రాస్ విశ్వవిద్యాలయంలో "తెలుగులో అర్థపరిణామం (A Study of Telugu semantics) అనే అంశంపై పరిశోధనచేసి 1962లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. ఈ గ్రంథం ఆంగ్లంలో రాయబడింది.

రెడ్డిగారు 1949 - 50లో ట్యూటర్‌గా పనిచేశారు. 1950 - 57లో అసిస్టెంట్ తెలుగు లెక్చరర్‌గా పనిచేశారు. ఆతర్వాత అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో 1958 - 59 వరకు పనిచేశారు. 1959 ఆగష్టులో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరారు. 1964లో రీడర్‌గా పదోన్నతి పొందారు. 1965లో రెడ్డిగారు ఆచార్య పదవిని అలంకరించారు. అప్పటికి రెడ్డిగారికి వయస్సు 37 సం॥లు మాత్రమే. తెలుగు శాఖాదిపతిగా 1965 - 1982 వరకు పనిచేసారు. 1984 వరకు శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో పనిచేశారు. ఆంధ్రదేశంలో మిగతా విశ్వవిద్యాలయాల్లోని తెలుగు శాఖలవారు అసూయ పడే విధంగా తెలుగు శాఖను బాగా అభివృద్ధి చేశారు. ఇది వున్నమాట. అందరూ అన్నమాట.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పాలనా పరమైన అనేక బాధ్యతలు చేపట్టారు. వైస్ ప్రిన్సిపాల్‌గా (1978 - 79) , ప్రాచ్య కళాశాల డీన్‌గా (1966 - 75) పనిచేశారు. 1966లో ఆధ్యాపక సంఘానికి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైనారు. జిల్లాలోని అనుబంధ కళాశాల అభివృద్దికి కృషిచేశారు. 1981నుండి 1984 వరకు విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులుగా వున్నారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీలోనూ, కేంద్ర సాహిత్య అకాడమీలోనూ సభ్యులుగా (1973 - 82) వుండి భాషా సాహిత్యాలకు ఎనలేని సేవ చేశారు. 1984 నుండి 1988 వరకు శ్రీ వెంకటేశ్వర విద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా సమర్థంగా పనిచేశారు.

1981లో వీరు ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్నారు. వీరు అమెరికా, ఇంగ్లండు, మలేషియా, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ మొదలైన అనేక దేశాలు సందర్శించి జ్ఞానాన్ని సము పార్జించుకున్నారు. వీరు చాలా సంస్థల్లో, సంఘాల్లో సభ్యులుగా పనిచేశారు. అనేక సన్మానాలు, సత్కారాలు అందుకున్నారు. అధ్యాపక వృత్తిలో వీరి సేవల్ని గుర్తించి విశ్వవిద్యాలయ స్థాయి అధ్యాపకుల్లో ఉత్తమ అధ్యాపక

అవార్డును వీరికి 1981లో ప్రభుత్వం బహూకరించింది.

రెడ్డిగారికి విద్యార్థులంటే ప్రేమ. ఎంతో మంది విద్యార్థులకు అన్ని విధాలా మేలుచేసేవారు. రెడ్డిగారికి ఎంతో మంది శిష్యులు వున్నారు. వీరు విద్యార్థులకు హితుడుగా, సన్నిహితుడుగా వుండేవారు. అసలువిషయం ఏమంటే రెడ్డిగారు విద్యార్థుల పక్షపాతి.

ఆచార్య జి. ఎస్. రెడ్డి గారిలో ఆధునిక భావాలు పుష్కలంగా వున్నాయి "పిల్లల భాషమొదలుకొని నిఘంటు నిర్మాణం వరకు, కావ్యాల కర్తృత్వ వివాదం మొదలు కొని కావ్యశైలి శిల్పంవరకు కంప్యూటర్‌ని ఉపయోగించి పరిశోధన చేయవచ్చు. తెలుగు పరిశోధన అంటే కావ్య నాటక ప్రబంధాలకు, కవులకు మాత్రమే పరిమితంకాదు. సమాజపరమైన ఆచారాలు, అలవాట్లు, సంప్రదాయాలు, నమ్మకాలు, శకునాలు, పూజలు, పండగలు, పేర్లు ప్రజాజీవనం, ప్రజావిజ్ఞానం ఇవన్నీ పరిశోధించదగ్గ విషయాలే. తెలుగు సమాజానికి సంబంధించిన ప్రతి అంశమూ పరిశోధనకు అర్హమే" అని రెడ్డిగారు నొక్కి వక్కాణించారు.

కనీ వినీ ఎరుగని విధంగా వీరికి షష్టిపూర్తి జరిగింది. ఆసందర్భంగా వీరు రాసిన అనేక గ్రంథాలు వెలుగు చూశాయి. రెడ్డిగారు. 13 - 7 - 89 న చనిపోయారు. వీరి మరణానంతరం మిత్రులు, సన్నిహితులు, పరిశోధకులు, విద్యార్థులు అందరూ కలిపి "ఆచార్య జి.ఎస్. రెడ్డి సాహిత్య పీఠం" ఏర్పాటుచేశారు.

విశ్వ విద్యాలయాల్లో పరిశోధన అంటే ఆచార్య జి. ఎస్. రెడ్డి గారు గుర్తుకొస్తారు. పరిశోధనలో రెడ్డిగారు పరాకాష్టకు చేరుకున్నారు. ప్రధానంగా వీరి పరిశోధన మూడురకాలుగా కన్పిస్తుంది. 1. నిఘంటునిర్మాణం, 2. నామవిజ్ఞానం, 3. భాషా సాహిత్యాలు.

సాహిత్య అకాడమివారు 1973లో వీరి తెలుగు నిఘంటువును ముద్రించారు. 1978లో "ఇంగ్లీషు - తెలుగు" ద్విభాషా నిఘంటువును ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించింది. ఈ నిఘంటువు రెడ్డి గారి సారథ్యంలో జరిగింది. సాహిత్య అకాడమీ తరవున వీరు 1976లో "కుమ్మర" 1983లో "వడ్రంగి" నిఘంటువులు పూర్తిచేశారు. వీరి పరిశోధనా జిజ్ఞాసకు నిదర్శనం వీరు శ్రమించి

కూర్చిన నిఘంటువు "తెలుగు పర్యాయపదనిఘంటువు". ఇది వీరి మరణానంతరం 1990లో ముంద్రించబడింది. రెడ్డిగారు నామవిజ్ఞానంపై విశేషమైన కృషిచేశారు. వీరు భాషా సాహిత్యాలపై అనేక వ్యాసాలు రాశారు. తెలుగు భాషా సాహిత్యాలకు అపూర్వమైన సేవలు చేసిన సి.పి. బ్రౌన్ పేర 1975లో ప్రాజెక్టు ప్రారంభించి 1979 వరకూ నిర్వ హించారు. సి.పి. బ్రౌన్ తెలుగు భాషా సాహిత్యాలకు చేసిన సేవలకు అద్దం పట్టే కృతులకు వీరు సంపాదకత్వం వహించారు. వీరి అభిమానాంశాలు భాషాశాస్త్రం, కోశవిజ్ఞానం.

వీరి షష్టి పూర్తి సందర్భంగా 1988లో కొన్ని గ్రంథాలు ప్రచురించబడ్డాయి. 1.The Influence of English on Telugu Literature, 2. Selected Essays of C.P. Brown, 3. Lectures on Telugu Studies, 4. పాడుపు కథలు 5. భాషా విజ్ఞాన పరిచయం, 6. ద్రావిడ భాషా విజ్ఞానం మొదలైనవి "విభవ" ప్రత్యేక సంచిక షష్టిపూర్తిసందర్భంగా వెలువడింది. ఇందులో ప్రముఖుల వ్యాసాలు చోటుచేసుకొన్నాయి. "జి.ఎన్. రెడ్డి జీవిత రేఖలు" అనేగ్రంథం కూడా షష్ట్యబ్ది సన్మాన సంఘంవారే ప్రచురించారు.

ఆచార్య రెడ్డిగారు మద్రాసు విశ్వవిద్యాలయంలో "The Influence of English on Telugu Literature" అనే విషయంపై ఎమ్. లిట్. డిగ్రీ చేసారు. ఈ సిద్ధాంత గ్రంథం దాదాపు 33 సంవత్సారాల తర్వాత అచ్చుఅయ్యింది. ఈ సిద్ధాంత గ్రంథంలో. 1. Historical Background, 2. Telugu literature through the ages 3. Channels of English Influence, 4. Indirect ifluence 5. Assesment of English Influence 6. The theatre and drama 7. prose 8. History, Research, criticism and revival అనే అధ్యాయాలున్నాయి. స్థూలంగా ఈ సిద్ధాంత గ్రంథాన్ని పరిశీలిస్తే మనకు దాదాపు 200 సంవత్సరాలు మనదేశాన్ని పరిపాలంచిన ఆంగ్లేయుల భాష, సంస్కృతి, జీవన విధానం భారతీయుల్ని ఎంతగా ప్రభావితం చేశాయో,ఆప్రభావానికి తెలుగు జాతి, తెలుగుభాష ఎంతగాలోనయ్యాయో, ఎన్ని రకాల మార్పుల్ని పొందాయో విశ్లేషించడం మనకు కన్పిస్తుంది. తెలుగు సాహిత్య చరిత్రకు ఈ గ్రంథం ఒక దర్పణం లాంటిది. విద్యార్థులకోసం ఈ గ్రంథంతెలుగులోనికి అనువదించవలసిన అవసరం ఎంతైనా వుంది.

A study of Te ugu semantics అనే గ్రంథం రెడ్డిగారి పి.హెచ్.డి. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు దీన్ని 1966లో ముద్రించారు. ఇందులో అర్థ పరిణామ తీరుతెన్నులు సమగ్రంగా విచారించబడ్డాయి. ఈ గ్రంథాన్ని రెడ్డిగారు మూడు అధ్యాయాలుగా విభజించారు.

మొదటి అధ్యాయంలో అర్థం (Mean ng) అనేపదానికి సంబంధించిన ప్రాచ్య పాశ్చాత్య సిద్ధాంతాల్ని వివరించడం జరిగింది. వాటి మధ్య తారతమ్యాల్ని గూర్చి విపులీకరించారు.

రెండో అధ్యాయంలో "Semant cs ను వర్ణనాత్మక దృష్టితో పరిశీలించారు. ప్రధానంగా ధ్వన్యాత్మకంగా వ్యాకరణాత్మకంగా, అర్థపరంగా విశ్లేషించారు. ధ్వన్యాత్మక ఉద్దేశ (Phonetic motivatıon) పరిశీలనలో ధ్వనికి, అర్థానికి వున్న సబంధాన్ని పరిశీలించారు. వ్యాకరణాత్మక ఉద్దేశ పరిశీలనలో పదాలు, నిష్పన్నమయ్యే కృత్తద్ధిత రూపాలు, వాటి నిర్మాణాల్ని గూర్చి విశ్లేషించారు. తెలుగులో ఏర్పడే వివిధ రకాలైన సమాసాల నిర్మాణ చర్చకూడా ఉదాహరణ పూర్వకంగా సాగింది. తెలుగులోని నానార్థ పదాలు, పర్యాయ పదాల గూర్చి వివరణ విపులంగా సోదాహరణంగా జరిగింది.

మూడో అధ్యాయంలో అర్థ విపరిణామాన్ని చారిత్రాత్మక దృష్టితో పరిశీలిస్తూ, అర్థాలు కాలగమనంలో జరిగే మార్పులు, కొత్త అర్థాల పుట్టుక, పాతఅర్థాలు నశించడం మొదలైన అంశాల్ని గూర్చి విపులంగా చర్చించారు. వాటికి సంబంధించిన ఆంతరంగిక కారణాలైన మానసిక కారణాల్ని, బహిరంగ కారణాలైన సంస్కృతి పర్యావరణం, ఆదానాల ప్రభావం మొదలైన వాటిని గూర్చి కూడా వివరంగా చర్చించారు. తెలుగు పదాలకు సోదర ద్రావిడ భాషల (Congnate words) పదాలకు వున్న సంబంధాన్ని, నన్నయ కాలం నాటి పదజాలానికీ, ఆధునిక యుగంలోని పదజాలానికీ ఉన్నటువంటి భేదసాదృశ్యాల్ని, సంస్కృత హిందూ స్థానీ భాషలనుండి జరిగిన ఆదాన ప్రదానాల్ని గూర్చి సోదాహరణంగా విపులంగా చర్చసాగింది. ప్రతి అధ్యాయంలోనూ జరిగిన చర్చ వివరణాత్మకంగా చక్కటి ఉదాహరణలతో సాగడం రెడ్డిగారికి భాషాశాస్త్రంలోను ప్రాచీన ఆధునిక సాహిత్యాలతో వున్న ప్రగాఢ

పరిచయాన్ని నిరూపిస్తుంది.

తెలుగు భాషలో క్రియా ధాతువులకు కృత్ప్రత్యయాలు, తద్ధిత ప్రత్యయాలు చేరి అర్థాంతరాన్ని తెలియచేస్తాయని తెలిపారు. కృత్ప్రత్యయాలు చేరికకు ఎండు + అ > ఎండ + అమ్ము + అకం = అమ్మకం, కోరు + ఇక = కోరిక మొదలైన ఉదాహరణాలు ఇచ్చారు, తద్ధిత ప్రత్యయాల చేరికకు నేర్పు + అరి = నేర్పరి. టక్కులు + ఆడి = టక్కులాడి మొదలైన ఉదాహరణల్ని ఇచ్చారు. తెలుగు లోని శబ్ద పల్లవాల్ని కూడా అర్థ విపరిణామానికి ఉదాహరణలుగా స్వీకరించాలని తలపెట్టు, తలపోయు మొదలైన ఉదాహరణల్ని ఇచ్చారు.

ఆమ్రేడిత రూపాలు (వచ్చివచ్చి, పాడిపాడి, ముక్కలు ముక్కలు); లక్ష్యార్థ ప్రయోగాలు (రాతి గుండె, రంపం పళ్ళు, మంచంకాలు); జాతీయాలు (అందెవేసిన చేయి, శ్రీ కారంచుట్టు, నాందిపలుకు); అనేకార్థక పదాలు (Polynyms) (1. పలుకు; 2. వాగ్దానం; 3. అభిప్రాయం; 4. నింద; 5. పుకారు మొదలైనవి). సారూప్య పదాలు (Homonyms) ('కారు' అనే పదానికి పంటకాలం; కారు (< ఇం. Car); పంపు అనే పదానికి పంపటం; ఇంగ్లీషులో పంపు (Pump);పర్యాయ పదాలు (Synonyms) పంద, మారు; నాగలి, మడక; గేదె, బర్రె, ఎనుము; బాడుగ, అద్దె, కిరాయి మొదలైనవి. అర్థపరిణామ చరిత్రలో చర్చించబడ్డాయి.

1. అర్థవ్యాకోచం (ఉదా : చెంబు, అష్టకష్టాలు), 2. అర్థ సంకోచం (ఉదా : చీర, వస్తాదు, పత్రం); 3. అర్థగౌరవం (ఉదా : సభికులు, ముహూర్తం); 4. అర్థాపకర్ష (ఛాందసుడు, సన్యాసి, కైంకర్యం); 5. లక్ష్యార్థసిద్ధి (ముష్టి, దాహం, సూది); 6. సభ్యోక్తి (కీర్తి శేషులు కావటం, శివైక్యం పొందు, బహిర్భూమికిపోవు); 7. లోక నిరుక్తి (చందమామ సం. చన్ద్రమస్, ఆకాశరామన్న (సం. ఆకాశనామన్) మొదలైన అర్థ విపరిణామాల్ని ఆచార్య జి. యస్. రెడ్డిగారు తమ పరిశోధన గ్రంథంలో విపులంగా పరిశీలించారు.

రెడ్డిగారు చిత్తూరు జిల్లాలోని 1575 పొడుపుకథల్ని సేకరించారు. వాటినే "పొడుపుకథలు"గా ప్రచురించారు. ఈ గ్రంథం అకారాది క్రమంలో కూర్చబడింది. ఇలా కూర్చటం ద్వారా చదువుకోవటానికి సులభంగా వుంటుంది. వీరు సేకరించిన

పొడుపుకథలు గృహ వస్తువుల, భోజన పదార్థాల, ప్రకృతి, ప్రాణి, వృత్తి, శరీర సంబంధాలైనవి. ఆయాకాలాల్లోని పరిపాలనా వ్యవస్థ అవశేషాల్ని తెలిపేవి, ఇతర వృత్తి సంబంధాలైన పొడుపుకథలున్నాయి. ఒకే అంశం మీద అనేక పొడుపుకథలు కూడా సేకరించారు. ఈ సంకలన గ్రంథంలో కేవలం టెంకాయకు సంబంధించిన పొడుపుకథలు ముప్పై ఏడు వున్నాయి. ఇలాగే ఆకాశం, తలుపు, తాంబూలం వీటికి ఒక్కొక్క దానికి తొమ్మిది పొడుపుకథలున్నాయి. ఇదేవిధంగా చింత కాయ, కనురెప్పలు, సూర్యుడు, పిడక, పీతాఫలం మొదలైన అంశాల మీద పది చొప్పున, మంచం, నీడ, పండ్లు పైన పదమూడు చొప్పున పొడుపుకథలువున్నాయి.

"భాషా విజ్ఞాన పరిచయం" అనే గ్రంథంలో మూడు అధ్యాయాలు వున్నాయి మొదటి అధ్యాయం భాషా తత్త్వం. రెండో అధ్యాయం భాషా విజ్ఞానం, మూడో అధ్యాయం ధ్వనివిజ్ఞానం, 92 పేజీలతో ఈ గ్రంథంవుంది.

"ద్రావిడ భాషా విజ్ఞానం" అనే గ్రంథంలో రెండు అధ్యాయాలు వున్నాయి, మొదటి అధ్యాయంలో భారతీయ భాషా కుటుంబాల్నిగూర్చివుంది. రెండోఅధ్యాయంలో ద్రావిడభాషల వ్యాప్తి గూర్చి జన సంఖ్య గూర్చి, ద్రావిడభాషల పరస్పర సంబంధం గూర్చి చర్చించారు. ఈ గ్రంథం కేవలం 16 పుటలతోనే వుంది.

వీరి వ్యాసాలు సంగ్రహంగా, సూటిగా సృజనాత్మకంగా ఉత్తమశైలిలో వుంటాయి. వీరు తెలుగు భాషా సాహిత్యాలకు సంబంధించి అనేక వ్యాసాలురాశారు. C.P.Brown - ndo og'st, తెలుగు సాహిత్యంలో శ్రీకృష్ణుడు, వరవస్తు చిన్నయసూరి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం - తెలుగు శాఖ పరిశోధన, చిత్రకవిత్వం, భాషలలో భావాల తీరు, అర్థపరిణామం, ఆంధ్రం - తెనుగు - తెలుగు, మధుర తంజావూరు కవులు, రాళ్ళ పల్లివారి రమణీయపీఠికలు, ఉగాది, తెలుగు భాషా సాహిత్యం మొదలైన పరిశోధన వ్యాసాలు రాశారు. వీరు అనేక గ్రంథాలకు సంపాద కత్వం వహించారు. మరుగున పడిన పెక్కు గ్రంథాలకు గ్రంథ పరిష్కరణ చేశారు. రెడ్డిగారు ఎన్నో గ్రంథాలకు పీఠికలు రాశారు. ఆపీఠికలన్నీ పరిశోధనాత్మకంగా, తులనాత్మకంగా, విమర్శనాత్మకంగా వున్నాయి. వీరు ఏనుగుల వీరాస్వామయ్య కాశీయాత్ర వైశిష్ట్యం, పి.ఆర్. రెడ్డి వ్యక్తిత్వం, మనుషులపేర్లు,

రాయలనాటి కవితా రీతులు, మొదలైన అంశాలపై అనేక రేడియో ఉపన్యాసాలు ఇచ్చారు. వీరి 17 పి.హెచ్. డి. డీగ్రీలు, 11 ఎమ్ ఫిల్ డిగ్రీలు వచ్చాయి. ఈ పర్యవేక్షణలో పరిశోధనలు అన్నీ ప్రామాణికంగా వున్నాయి. పరిశోధనలో కొత్త కొత్త పద్ధతుల్ని ప్రవేశపెట్టిన అదర్శ పరిశోధకులు రెడ్డిగారు.

"ఆచార్య జి. ఎన్ రెడ్డిగారి భాషా సాహిత్య సేవ" అనే అంశాపై దేవరకొండ వెంకటరమణగారు శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో పిహెచ్.డి చేశారు. ఈ పరిశోధన ఆచార్య జె. ప్రతాపరెడ్డి గారి సారథ్యంలో వచ్చింది. రెడ్డి గారికి సంబంధించిన అన్ని అంశాలపై విపులమైన పరిశీలన జరిగింది. ఆచార్యరెడ్డి గారిపై అనేక మంది పరిశోధకులు వివిధ పత్రికల్లో మంచి వ్యాసాలు రాశారు.

"ఆచార్య జి. ఎన్. రెడ్డి 40 సంవత్సరలపాటు డిగ్రీ, స్నాత కోత్తరస్థాయి బోధనలో, పరిశోధనలో, వివిధ స్థాయిల పాఠ్యాంశరూపకల్పనలలో క్రియా శీల సంబంధమున్న అధ్యాపకులు, వివిధ స్థాయిలలోని మాతృభాషాబోధనలో శిక్షణ విధానాల్లో కొత్త పద్ధతులను ప్రవేశ పెట్టాలని భావించే ఆలోచనాశీలి. బోధన మాధ్యమం, పరిపాలనా భాష, భాషా ప్రణాళికలు – వీటి నేపథ్యంలో బోధనాంశాలను వైవిధ్య సంపన్నంగా రూపొందించే ప్రయత్నాలు సాగాలని విశ్వసించే ఆధునికుడు. సమాజ అవసరాలకు అనుగుణంగా ప్రయుక్తరూప పరిశోధనకు ప్రాధాన్యమివ్వాలని ఆకాంక్షించే పరిశోధకులు."

అధ్యాపకుడుగా, సాహిత్య వేత్తగా, సుప్రసిద్ధ భాషా శాస్త్రజ్ఞుడుగా, వ్యాపకర్తగా, విమర్శకుడుగా, మార్గదర్శకుడుగా, పీఠికారచయితగా, సంపాదకుడుగా, గ్రంథ పరిష్కర్తగా మంచి పరిపాలనా దక్షుడుగా, నిఘంటు నిర్మాతగా, ఉత్తమ పరిశోధకుడుగా, ఎనలేని సేవలందించిన బహుముఖ భాషావేత్త ఆచార్య జి.ఎన్. రెడ్డిగారు.


8

బహు భాషా శాస్త్రవేత్త
ఆచార్య తూమాటి దొణప్ప

దొణప్ప అంటే "పరిశోధన". పరిశోధన అంటే "దొణప్ప". పరిశోధనకు పర్యాయపదం దొణప్ప. పరిశోధనలో పరాకాష్ఠకు చేరుకున్న పరమ పరిశోధక పరమేశ్వరుడు ఆచార్య తూమాటి దొణప్ప గారు. "ప్రతిభ వ్యుత్పత్తి -అభ్యాసాలు మేళవించిన సాహిత్య విద్యావినోద దీక్షితులు దొణప్పగారు. వివేచన - సాలోచన - నిర్వచనాలు ముద్దకట్టిన ఆదర్శ మూర్తి తూమాటి వారు. బోధన - భాషణ - శోధనలు రూపెత్తిన విమర్శకమూర్తి, తెలుగు భాషాసాహిత్య పరిశోధకా గ్రగణ్యులు" ఆచార్య తూమాటి దొణప్పగారు.

ఉత్తమ అధ్యాపకులుగా, ఆదర్శ పరిశోధకులుగా, నిత్య విద్యార్థిగా, సత్యతత్త్వాన్వేషిగా, సుప్రసిద్ధ భాషావేత్తగా, పేరు మోసిన భాషా శాస్త్రబోధక శిఖామణిగా, ఎందరో శిష్యుల్ని తయారు చేసిన ఉత్తమోత్తమ గురువుగా, బహు భాషాకోవిదులుగా, పరిపాలనా దక్షులుగా, పట్టువీడని కార్యదీక్షాపరులుగా, కవిగా, పండితుడుగా, ప్రామాణిక రచయితగా, జానపదసాహిత్య సంగ్రాహకుడుగా దొణప్పగారు తెలుగు భాషాభివృద్ధికి గణనీయమైన కృషి చేశారు.

వీరు అనంతపురం జిల్లా "ఉరవకొండ" మండలం రాకట్ల గ్రామంలో 1-7-1926న పుట్టారు. దొణప్పగారి తల్లి దండ్రులు తిమ్మక్క, సంజీవప్పగార్లు. దొణప్పగారి మొదటి పేరు దొణతిమ్మారాయచౌదరి. దొణప్పగారు. "వజ్రకరూరు" లో హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్లో చదివారు. 1942లో మొదటి సారిగా ప్రభుత్వంవారు ఎనిమిదో తరగతి పబ్లిక్ పరీక్ష నిర్వహించారు. అందులో దొణప్పగారు పాఠశాల మొత్తానికి ప్రధమ శ్రేణిలోనిలిచారు. "వజ్రకరూరు"లో చదువులయిన తర్వాత "ఉరవకొండ" శ్రీకరిబసవస్వామి జిల్లా బోర్డు ఉన్నత



పాఠశాలలో ప్రవేశించారు. 1946లో "ఉరవకొండ" ఉన్నత పాఠశాలనుండి ముప్పైయిద్దరు విద్యార్థులు ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షకు హాజరయ్యారు. అయితే ఆ పరీక్షలో ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఆఐదుగురిలో దొణప్పగారు ఒకరు.

వీరు చిన్నతనంలో అనేక నాటకాల్లో నటించి ఎన్నో బహుమతులు పొందారు. "చింతామణి"లో "చిత్రపాత్ర"మా, "సుభద్రాపరిణయం"లో "కృష్ణ" పాత్రమా, "మోహినీ రుక్మాంగద"లో "రుక్మాంగద" పాత్రమా వేశారు. సాయి బాబా పాత్రను, ఇంకోసారి వారి శిష్యుడి పాత్రనూ, మరోసారి శ్రీమహావిష్ణు పాత్రను వేసి ప్రశంసల్ని అందుకున్నారు.

దొణప్ప గారి సాహిత్య రచనా వ్యాసంగం హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్లోనే ప్రారంభమైంది. ఎనిమిదో తరగతిచదివేటప్పుడు 'చిత్రగుప్త' పత్రిక లో మొట్టమొదటి కథ అచ్చయింది. హైస్కూల్లో చదువుసాగించే సమయంలోనే దొణప్ప గారు రచించిన పద్యాలు గేయాలు వ్యాసాలు "వినోదిని", "రూపవాణి", "ఆనందవాణి" "ఢంకా", "సూర్యప్రభ", "ప్రజాబిందు" మొదలైన పత్రికల్లో పుంఖాను పుంఖంగా ప్రచురించబడ్డాయి.

దొణప్పగారు అనంతపురంలో వున్న దత్తమండల కళాశాలలో ఇంటర్ చదివారు. ఈ కళాశాలలో డా చిలుకూరి నారాయణ రావుగారు ప్రత్యేకోపన్యాసాలు ఇచ్చారు. చిలుకూరి వారి ఉపన్యాసాల ప్రభావం దొణప్ప గారిపై పడింది. దొణప్పగారు పేరుమోసిన భాషావేత్త కావడానికి బీజాలు ఇంటర్‌లో నే పడ్డాయి.

మద్రాసు విశ్వవిద్యాలయం నిర్వహించిన ఇంటర్‌లో తెలుగులో దొణప్పగారు ప్రథమ శ్రేణి సంపాదించారు. అనంతపురం జిల్లాకు చెందిన దొణప్పగారు, వాల్తేరులో ఆనర్సు చదివారు. అప్పటి తెలుగు శాఖ అధ్యక్షులు గంటి జోగివారు. మొదటి సంవత్సరం పూర్తి అయింది. రెండోసంవత్సరం ఆరోగ్య కారణాలవల్ల పూర్తికాలేదు. 1951 - 52 సం౹ లో పూర్తి అయింది. గంటిజోగి సోమయాజి, దువ్వూరి వేంకటరమణ శాస్త్రి , కాకర్ల వెంకటరామనరసింహం, భద్రిరాజు కృష్ణమూర్తి మొదలైనవారు దొణప్పగారికి గురువులు.

దొణప్ప వాల్తేరులో బహుముఖంగా గేయపద్య ఏకాంకికా రచనలు చేశారు.

ఏకాంకిక రచనల పోటీలో పాల్గొని 'ఆదర్శశిఖరాలు' రాసి ప్రథమ బహుమానం పొందారు. న్యాయనిర్ణేతల్లో ఆనాటి రిజిస్ట్రార్ కె.వి. గోపాల స్వామిగారొకరు. ఈ ఏకాంకిక 'జయశ్రీ' పత్రికలో అచ్చయింది. శ్రీ. శ్రీ 'దేశచరిత్ర'లకు ఉపహాస్యరచనగా 'హాస్టలు చరిత్ర' రాస్తే ఆనాటి విశ్వవిద్యాలయ కులపతి వి.ఎస్ కృష్ణ గారు వార్షికోత్సవ సమయాల్లో తదితర సభల్లో మాటి మాటికీ చదివించుకొని ఆనందించారు. 1953 నాటికి వీరు ఆనర్సు పూర్తిచేశారు. దొణప్పగారు సంస్కృత ప్రాకృతాంధ్రాలలో విద్వాంసులు. వీరికి తమిళ, కన్నడ, మరాఠీలతో బాగా పరిచయంవుంది. భాషా పరిశోధనలో దొణప్పగారు అందెవేసినచేయి.

1953 ఆగస్టు 29 తేదిన శ్రీముండ్లూరి హనుమప్పగారి ఏకైక పుత్రిక గోవిందమ్మగారితో పెళ్ళి అయింది. తర్వాత ఎమ్. ఏ డిగ్రీ పూర్తిచేశారు. 1957 లో గంటి జోగి సోమయాజి గారు సంపాదకులుగా "తెలుగు వ్యుత్పత్తి పదకోశం" ప్రారంభమైంది. అప్పుడు దొణప్పగారు ముఖ్య సహాయకుడు గా పనిచేశారు.

1959లో ఆంధ్ర విశ్వకళా పరిషత్‌లో తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరారు. 1966లో "తెలుగులో వైకృతపదాలు" అనే అంశంపై పి హెచ్.డి. చేశారు. 1965లో రీడర్‌గానూ, 1972లో ప్రొఫెసర్‌గానూ పదోన్నతి పొందారు. 1976లో నాగార్జున విశ్వ విద్యాలయానికి బదిలీ అయ్యారు. 1980 - 81 లో నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుగానూ, 1983 - 85 లో నాగార్జున విశ్వవిద్యాలయ కళాశాలాధ్యక్షుడుగానూ వ్యవహరించారు. 1985 మార్చినుండి 1986 జనవరి దాకా తెలుగు విజ్ఞానపీఠం ప్రత్యేకాధికారిగా, అంతర్జాతీయ తెలుగు సంస్థ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆతర్వాత తెలుగు విశ్వవిద్యాలయానికి 1986 జనవరి 8వ తేదిన వైస్-చాన్సలర్ అయ్యారు.

వీరు ఇంచుమించు విశ్వ విద్యాలయాల్లోని పదవులన్నీ చేపట్టారు. ఏ కోశాన అహంకారం కన్పించదు. వీరికి కృతజ్ఞతాబుద్ధి పెద్దది. తన అభివృద్ధికి వి.యస్. కృష్ణ, గంటిజోగి సోమయాజి, భావరాజుసర్వేశ్వరరావు, లంకపల్లి బుల్లయ్య, అబ్బూరి రామకృష్ణారావు, బెజవాడ గోపాలరెడ్డి, కొత్త సచ్చితానందమూర్తి, డా॥ కె. ఆర్, ఆర్, మోహనరావుగార్లు ప్రధానమైన కారకులని ఎప్పుడూ చెప్పేవారు.

ఆంధ్ర, నాగార్జున, బనారస్, కాకతీయ, మద్రాస్, మైసూరు, ఉస్మానియా,

బెంగుళూరు, బరంపురం, బొంబాయి, కేరళ, మధురై, నాగాపూర్, రాయపూర్, సంబల్‌పూర్, ఉత్కళ, శ్రీకృష్ణ దేవరాయ, శ్రీవేంకటేశ్వర మొదలైన విశ్వవిద్యాలయాల్లో సిండికేట్ మెంబర్‌గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్‌గా, అకడమిక్ కౌన్సిల్ మెంబర్‌గా .... ఇలా ఎన్నో బాధ్యతల్ని చేపట్టారు.

దొణప్పగారు ఆకాశ వాణిలో వందకుపైగా ప్రసంగాలు ఇచ్చారు. జాతీయ అంతర్జాతీయ సదస్సులకు సమర్పించిన భాషా సాహిత్య వ్యాసాలూ, స్మారకోపన్యాసాలు ఇంకా లెక్క లేనన్ని వ్యాసాలు రాశారు. తోలు బొమ్మలాటను గూర్చి, పేర్లనుగూర్చి, దొణప్పగారు లోతుగా పరిశీలన చేశారు. వారుఎన్నో గ్రంథాలకు పీఠికలు రాశారు. పెక్కు గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. వీరిదగ్గర అరవైమంది పి హెచ్. డి, ఎమ్. ఫిల్ డిగ్రీలు తీసుకొన్నారు. 1987లో విద్యార్థులు, పరిశోధకులు, స్నేహితులు, అందరూ కలిసి "మూడు అరవైల దొణప్ప " అనే పేరుతో అభినందన సంచిక తెచ్చారు. ఇందులో దొణప్పగారికి సంబంధించిన అన్ని విషయాలు వివిధ కోణాల్లో వివేచనం చేయడం జరిగింది. వీరు విజయవాడలో ఆకస్మికంగా సెప్టెంబర్ 6, 1996లో మరణించారు.

ఆచార్య దొణప్పగారు ఏడు గ్రంథాలు రాశారు. 1. ఆంధ్ర సంస్థానములు - సాహిత్య పోషణము (1969), 2. భాషాచారిత్రక వ్యాసావళి (1972), 3. తెలుగులో కొత్త వెలుగులు (1972), 4. జానపదకళాసంపద (1978), 5. తెలుగు హరికథా సర్వస్వం (1978), 6. వైకృత పదస్వరూప నిరూపణం (1987), 7. ఆకాశ భారతి (1988). తెలుగు సాహిత్యానికి భాషా శాస్త్రాన్ని అన్వయించి తెలుగు పై కొత్త వెలుగులు ప్రసరింపచేసిన మహానుభావుడు దొణప్ప. వీరి పరిశోధన అంతా అచుంబిత విషయాలు పైనేసాగింది.

ఆంధ్ర సంస్థానములు - సాహిత్య పోషణము, జానపద కళాసంపద, తెలుగు హరికథా సర్వస్వం అనేమూడు గ్రంథాలకు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి ఉత్తమ విమర్శన గ్రంథాలుగా బహుమతిఇచ్చింది.

ఆంధ్ర సంస్థానాధిపతులు తెలుగు సాహిత్యానికి చేసిన సేవల్ని గూర్చి వీరు కావించిన కృషి అనన్య సామాన్యం. ఇందులో వీరి ప్రతిభా పాటవాలు అడుగడుగునా కన్పిస్తున్నాయి. "తెలుగులో కొత్త వెలుగులు" అనే సంపుటి రేడియో

ప్రసంగాలతో కూడుకుని వుంది. ఈ గ్రంధంవీరి పరిశోధనా దృక్పధానికి నిదర్శనం. ఇందులో తెలుగు సంస్థానాలు - సాహిత్య పోషణం, తెలుగు సాహిత్యంలో హాస్యం, రంగనాధరామాయణ వైశిష్ట్యం, తెలుగులో తిట్టుకవితలు, ప్రాచీన సాహిత్యంలో పశుపక్ష్యాదుల పాత్రచిత్రణ, తెలుగులోని అనేకార్థక కావ్యాలు మొదలైన ఇతర్వై వ్యాసాలు చోటుచేసుకున్నాయి.

జానపద కళలపై వీరికున్న ఆదరాభిమానాలు "జానపద కళాసంపద" అనే గ్రంధరూపంలో జాలువారు తున్నాయి. వీరురచించిన అపూర్వ పరిశోధనా గ్రంధం ఇది. "హరికధా సర్వస్వము"పై కనీవినీ ఎరుగని పరిశోధన చేసి డి. లిట్ సంపాదించారు. అతి ప్రశంసనీయమైన పరిశోధనా గ్రంధంఇది. గతంలో ఏ పరిశోధకుడు ఇంతలోతుగా అడుగుపెట్టని విషయంఇది. ఇందులో పరిశోధన పరాకాష్ఠకు చేరుకుంది.

దొణప్ప గారి భాషా పరిశోధనానైపుణ్యానికి మంచి ఉదాహరణ : "భాషా చారిత్రక వ్యాసావళి" ఈ సంపుటిలో 1. నన్నికవిద్వయము" - అన్యదేశ్యాభాసములు 2. నన్నయ- అన్యదేశ్యా భాసములు -, 3. నన్నయ - అన్యదేశ్యా భాసములు - , 4. వికృతి వివేక కర్తృత్వము, 5. ఆంధ్ర భాష - హకారాది పదములు 6. శ్రీనాధయుగము - అన్యదేశ్యములు 7. తెలుగులో బుడతకీచునుడులు 8. మరాఠీలోని తెలుగునుడులు 9. తెలుగు నందలి కృతక ప్రామాణిక రూపములు. అనే తొమ్మిదివ్యాసాలు వున్నాయి. ఈ గ్రంధాన్ని దేవులపల్లి రామానుజ రావుగారికి అంకితం ఇచ్చారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు వారు దీన్ని ప్రచురించారు. వారికిగల బహుభాషా పాండిత్యానికి ఈ వ్యాసంపుటి మంచినిదర్శనం. ఈ వ్యాసాలు భారతి, సాహితి, ఆంధ్ర ప్రదేశ్ మొదలైన పత్రికల్లో ప్రచురించబడ్డాయి.

అన్య దేశ్యాల మీద పరిశోధన విషయంలో దొణప్ప గారిదే అగ్రతాంబులం. భాషాశాస్త్ర రంగంలో అందులో అన్య దేశ్యాల విషయంలో దొణప్పగారి పరిశోధన పరమప్రామాణిక మైంది "శ్రీనాధుడు - అన్యదేశ్యములు" అనే వ్యాసంలో 40 ఆకరాల్ని పరిశీలించి నూట ఆరు పదాల్ని వివేచనచేశారు. తెలుగులో బుడత కీచునుడులు" అనే వ్యాసంలో తెలుగులో చేరిన 150 పోర్చు గీసుపదాల్ని ఏరి ఉదాహరణ పూర్వకంగా పరిశీలించారు. అంతేకాక పోర్చుగీసు భాషా విశేషాల్ని,

పోర్చుగీసువారు భారతదేశ సంస్కృతిలో కలిగించిన పరిణామాల్ని ఇందులో విశ్లేషించారు. "మరాఠీలోని తెలుగు మడులు" అనే వ్యాసంలో తెలుగునుంచి మరాఠీలో చేరిన యాభై పదాల్ని విపులీకరించారు. మరాఠీ తెలుగుల సాంస్కృతిక సబంధాల్ని గూర్చి కూడా విశదీకరించారు. అన్య దేశ్యాల ఆధారంగానే వికృతి వివేకం అధర్వణ కృతం కాదని "వికృతి వివేక కర్తృత్వం" అనే వ్యాసంలో నిర్ధారించారు. భాషావేత్తగా దొణప్పగా రికి ఈగ్రంధం మంచిపేరు తెచ్చిపెట్టింది.

"వైకృత పదస్వరూప నిరూపణం" అనేవిషయంపై దొణప్పగారు పరమ ప్రామాణికంగా పరిశోధనచేశారు. దొణప్ప ఉత్తమ భాషా పరిశోధకుడనడానికి ప్రప్రథమ సాక్ష్యం ఈపరిశోధన గ్రంథం. ఆంగ్లంలో దీన్ని Old and middle Indo-Aryan loan words in literary Telugu గా పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్ వారు ఈ సిద్ధాంత గ్రంధానికి రఘుపతి వెంకటరత్నం నాయుడు స్వర్ణ పతకం బహూకరించారు. తెలుగులో ప్రవేశించిన వైకృతపదాలు పరిశోధన మొట్టమొదటగా చేసిన ఘనత దొణప్ప గారికే దక్కుతుంది. తెలుగు సాహిత్యంలో సంస్కృతభవ, ప్రాకృతసమ, ప్రాకృతభవ శబ్దాల్ని (వైకృతపదాలు) నిశితంగా పరిశీలించి ఏవిధంగా అవి ప్రయోగించ బడ్డాయో, ఏ విధమైన మార్పులు చెందాయో ఈ గ్రంధంలో ప్రామాణికంగా విశ్లేషించారు. దొణప్పగారు భాషా శాస్త్ర నేపధ్యంతో ఈ పరిశోధనకు నడుం కట్టారు. వీరి పరిశోధనా ప్రణాళిక నిర్దిష్టంగా వుంటుంది. సమగ్రంగా వుంటుంది. ఈ పరిశోధన గ్రంధం ప్రధానంగా రెండు భాగాలుగా చోటు చేసుకుంది. పరిశోధన, నిరూపణ, నిర్ణయం అనేవి మొదటిభాగానికి చెందుతాయి. దాని ఫలితం రెండో భాగంలో పదపట్టికల ద్వారా ప్రకటించబడ్డాయి. అంటే విజ్ఞాన శాస్త్ర పరిశోధనలాగా మొదటి భాగం సిద్ధాంతానికి సంబంధించినదైతే (Theory) రెండో భాగం ప్రయోగానికి సంబంధించిందన్న మాట (Practical) మొదటి భాగంలో మూడు అధ్యాయాలున్నాయి.

ఐతిహాసిక ముఖబంధం మొదటి అధ్యాయంలోవుంది. ఆర్య ద్రావిడ భాషా సంసర్గం, ఆర్య ద్రావిడ భాషల పరస్పర ప్రభావం, సంస్కృతాంధ్ర ప్రాకృతాలకు కల సంసర్గ సంబంధం, శబ్ద జాల విభజనలో ఆంధ్ర వ్యాకర్తల ప్రాకృత భాషావ్యాకరణ పరిభాషానుసరణం, ఆంధ్రేతర ద్రావిడ భాషల్లోని శబ్దజాల వర్గీకరణ రీతులు

వైకృతపద నిర్వచన నిరూపణం మొదటి అధ్యాయంలో వివరంగా విశ్లేషించ బడ్డాయి.

రెండో అధ్యాయంలో పూర్వ లాక్షణికుల కృషి విహంగావ లోకనం చోటుచేసుకుంది. తత్సమ తద్భవదేశ్యాది పరిభాషా నిర్మాణంలోనూ, ప్రక్రియానిర్వహణలోనూ సర్వాంధ్ర లాక్షణికుల దృక్పథాలు ఉదాహరణ పూర్వకంగా వివరించబడ్డాయి. వైకృతాల సమీప మాతృకా నిర్ణయంలో ఆంధ్ర లాక్షణికుల మతభేదాలు రెండు విధాలుగావున్నాయి. ఆద్య ప్రకృతిఐన సంస్కృతమే సమస్త వైకృత శబ్దాలకు సమీప మాతృక అనేది మొదటి మతం వారు అభిప్రాయపడ్డారు. మూల ఘటికకేతన మొదలైవారు ఈ మతానికి చెందుతారు. ఆది ప్రకృతితోపాటు ద్వితీయ ప్రకృతి ఐన ప్రాకృత భాషలు కూడా సందర్భానుసారంగా సమీప మాతృకలు కావడానికి అవకాశముందని రెండో మతంవారి వాదన. తెలుగులో మొట్టమొదటి వ్యాకరణమైన "ఆంధ్రశబ్దచింతామణి" వ్యాకరణ గ్రంథం ఈ వర్గానికి చెందుతుంది. ఇరువురిమతభేదాలు చాలా విపులంగా ఇందులో వివేచించబడ్డాయి.

మూడో అధ్యాయం ధ్వని పరిణామచరిత్ర. ఈ పరిశోధన గ్రంథంలో ఈ అధ్యాయానికి చాలా ప్రాముఖ్యం వుంది. ధ్వని పరిణామ చరిత్ర అనే అధ్యాయం దొణప్పగారి అచ్చమైన భాషాకృషికి నిలువుటద్దం. వైకృత పదాల్లో వర్ణాల్ని, ఇంత సోపపత్తికంగా, వివరంగా, ఇంతవరకు ఎవ్వరూ వివరించలేదు. ఆఖ్యాతి దొణప్పగారికే దక్కుతుంది. కృతక ప్రామాణికంగా హకారం ఎలా సంక్రమించిందో తులనాత్మకంగా పరిశీలించారు. అపదాది దీర్ఘ స్వరఘటిత పదాలన్నీ అర్వా చీన తద్భవాలని నిర్ధారించారు. సమీప మాతృకలో అపదాది దీర్ఘ స్వరం వుంటే దాన్ని హ్రస్వంగా మార్చి ఆంధ్రభాషకు అనుగుణంగా వైకృతపదాల్ని రూపొందించటం ప్రాచీన లక్షణంగా నిర్ధారించారు. ఇందులో తెలుగువర్ణ సమామ్నాయం, స్థానకరణ ప్రయత్నాదినిరూపణం, వైకృత పదనిర్మాణరీతిలోని వర్ణనియతి, వర్ణ సంయోజనరీతి, శబ్దాల ఆదిమధ్యాంతాల్లో నిచిచే సర్వస్వరవర్ణ నిర్ణయం, పద్యపదాది వ్యంజన వర్ణపరిగణనం, సమీపమాతృకలకు వైకృత శబ్ద రూపాలకు వున్న తేడాలు వాటిలోని ధ్వని పరిణామాలు, తత్సంబంధిత సూత్రాలు వివరించబడ్డాయి.

రెండో భాగంలో అకారాది క్రమంలో కూర్చబడ్డ వైకృతపదాల వ్యుత్పత్తి నిర్ణయపట్టిక వుంది.

"ఆకాశభారతి" వ్యాస సంపుటిలో భాషా సాహిత్యాలకు సంబంధించి ఇరవైఐదువ్యాసాలు చోటుచేసుకున్నాయి. ఇవి అన్నీ విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ ఆకాశవాణిలో ప్రసారమైనవే. తెలుగు - సజాతీయ భాషా పదాలు, శ్రీనాధ సాహితిలో అన్యదేశ్యపదాలు, తెలుగులోని పాశ్చాత్య భాషా ప్రభావం, వ్యావహారిక భాషోద్యమనేపథ్యం - గిడుగు వారి సారథ్యం, భాషలో వస్తున్నమార్పు, తెలుగు మాండలికాలు, విచిత్రాలు, తెలుగులో అర్థ విపరిణామం, తెలుగువారి ఇంటి పేర్లు, ఇంటిపేర్ల మార్పు, ఇంటి పేర్లు - ఇంకాకొన్ని విశేషాలు, మనఇంటి పేర్లపై పరసంస్కృతుల ముద్ర, మొదలైన భాషావ్యాసాలు చోటుచేసుకున్నాయి.

దొణప్పగారి బహుముఖ పరిశోధనా ప్రతిభకి పట్టం కట్టే బృహత్ గ్రంధం "మీ పేరేమిటి" ఇది అముద్రితం. ఇంటి పేర్లు, మనుషుల పేర్లు ఎలా ఏర్పడ్డాయో వాటికధాకమామీషు గూర్చి ఇందులో వున్నాయి. ఈ గ్రంథం ముద్రితమైతే తెలుగు పరిశోధనకు వన్నె వస్తుంది.

అధ్యయనమే తపస్సుగా, అధ్యాపనమే ఆత్మానందంగా, నిరంతర పరిశోధనమే ధ్యేయంగా, పరిశోధన పర్యవేక్షణమే లక్ష్యంగా కలిగిన బహుముఖ ప్రజ్ఞాశీలురు దొణప్పగారు. సాహిత్య పఠనం భాషాశాస్త్ర అధ్యయనం రెండూసమపాళ్ళలోగల ఉత్తమోత్తమ పరిశోధక ఆచార్యులు దొణప్పగారు.

9

విశిష్ట భాషాశాస్త్రవేత్త డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ

అగ్రశ్రేణి పరిశోధకులు, ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త, పరమప్రామాణిక రచయిత, ప్రముఖ విమర్శకులు, నిఘంటు నిర్మాణకర్త, ఉత్తమ గ్రంథ సమీక్షకులు డా బూదరాజు రాధాకృష్ణ (బూరా) గారు. 1932 మే 3 వ తేదిన ప్రకాశం జిల్లా వేటపాలెంలో వీరు జన్మించారు. వీరి తల్లిదండ్రులు సువర్చలా నరసింహారావుగార్లు. వీరు 1953లో బి.ఎ (ఆనర్సు), 1954లో ఎం.ఎ ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో పూర్తిచేశారు. 1965లో "హిస్టారికల్ గ్రామర్ ఆఫ్ ఎర్లీ తెలుగు ఇన్ స్క్రిప్షన్స్" అనే అంశంపై పరిశోధన చేసి ఆంధ్ర విశ్వకళాపరిషత్ నుంచి పిహెచ్.డి డిగ్రీ పొందారు "బూరా" గారు. వీరు చీరాల వి.ఆర్.ఎస్ & వై.ఆర్.ఎన్ కళాశాలలో (1953 - 68) తెలుగు లెక్చరర్‌గా పని చేశారు. తెలుగు అకాడమీలో రిసర్చ్ ఆఫీసర్‌గా (1968 - 73), డిప్యూటీ డైరెక్టర్‌గా (1973 - 88) పని చేశారు. 1988లో తెలుగు అకాడమి డిప్యూటీ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేశారు. సెంట్రల్ యూనివర్శిటీ విజిటింగ్ ప్రొఫెసర్‌గా (1988 - 90) పని చేశారు. ఈనాడు జర్నలిజం స్కూల్ ప్రిన్సిపాల్‌గా 1990లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ పదవివల్ల బూరా గారికి మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. "ఈనాడు" ఆదివారం ప్రత్యేక సంచికలో మూడు వందలకు పైగా గ్రంథాల్ని సమీక్షించారు.

"కలం పడితేచాలు కదళీపాకంలా సాగిపోయే అక్షర తరంగాలు. పెదవి విప్పితే చాలు సాగర ప్రవాహంలా దూసుకువచ్చే వాక్ జలధి వీరి ప్రత్యేకత. తెలుగు సంస్కృత భాషల్లో గట్టి పునాదితో సమకాలీన తెలుగుసాహిత్యాన్ని పరిపుష్టం చేస్తున్నారు. తెలుగు భాషా మర్మాలను గురించి సాధికారికంగా చెప్పగలరు. చిక్కు ముడులు విప్పగలరు. ఆధునిక పత్రికల భాషను ప్రామాణీకరించిన ఘనత వీరిదే.

తెలుగు లెక్చరర్‌గా వీరు ఎందరికో ఆదర్శ గురువు. తెలుగు అకాడమి డిప్యూటీ డైరెక్టర్‌గా వీరి కృషి అవల్పం".

డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ గారు అనేక గ్రంథాలు రాశారు. ఎన్నో పదకోశాలు నిర్మించారు. మరి ఎన్నో గ్రంధాలకు సంపాదకత్వం వహించారు. కొన్ని గ్రంథాలకు పరిష్కర్తగా వ్యవహరించారు. అవి ఇవి : 1. వ్యావహారిక భాషా వికాసం, 2. ఈనాడు భాషా స్వరూపం, 3. భాషా శైలి - నియమావళి, 4. సాహితీ వ్యాసాలు, 5. భాషా శాస్త్ర వ్యాసాలు, 6. ఈనాడు వ్యవహార కోశం, 7. జర్నలిజం పరిచయం, 8. పురాతన నామ కోశం, 9. మాటల మూటలు, 10. మాటల వాడుక, వాడుక మాటలు, అనుభవాలు - న్యాయాలు, 11. తెలుగు జాతీయాలు, 12. ఆధునిక వ్యవహార కోశం, 13. మంచి జర్నలిస్టు అనుకోవాలంటే, 14. తెలుగు భాషా స్వరూపం, 15. మాటలూ - మార్పులూ, 16. విన్నంత కన్నంత, 17. తెలుగు సంగతులు, 18. అనువాద పాఠాలు, 19. మరవరాని మాటలు, 20. పుణ్యభూమి, 21. తెలుగులో సమస్యాపూరణం (కోర్సు), 22. నేటి తెలుగు - నివేదిక (మూలం - గిడుగు వేంకట రామమూర్తి, అనువాదం - డాక్టర్. బూదరాజు రాధాకృష్ణ), 23. తెలుగు శాసనాలు (క్రీ.శ. 12 వ శతాబ్దం), 24. తెలుగు శాసనాలు (క్రీ.శ. 13 వ శతాబ్దం), 25. సాగర శాస్త్రం, 26. మాండలిక వృత్తి పదకోశం (వాస్తు - సంపాదకత్వం), 27. మాండలిక వృత్తి పదకోశం (లలిత కళలు - సంపాదకత్వం), 28. పత్రికా పదకోశం (పరిష్కర్త), 29. Mahakavi Sri Sri English, 30. passavasthee Chinnaya Suri (English - Telugu), 31. Koya primer I & II (సంపాదకులు), 32. Gondi primer I & II (సంపాదకులు) 33. Occasional papers in Language and literature మొ॥

"వ్యావహారిక భాషా వికాసం" అనే గ్రంథాన్ని విశాలాంధ్ర వారు ఆగస్టు 1972లో ముద్రించారు. "బూరా" గారు ఈ గ్రంథాన్ని డాక్టర్ ఎం. కందప్పచెట్టి గారికి అంకితం ఇచ్చారు. ఇందులో వ్యావహారిక భాషా వికాసం, వ్యావహారిక భాషా వాదం, వ్యావహారికోద్యమచరిత్ర, సిద్ధాంత చర్చ - వాదోప వాదాలు అనేవి చోటుచేసుకున్నాయి. ఈ వ్యాసాలన్నీ భాషకు సంబంధించినవే. వ్యావహారిక భాషకు

సంబంధించిన అన్ని విషయాల్నిగూర్చి ఇందులో వివేచనం చేశారు "బూరా"గారు. వీరు ఏ విషయాన్ని పట్టుకున్నా దాని అంతాన్ని చూస్తారు. ఇలా చూడటం "బూరా" గారికి వెన్నతో పెట్టిన విద్య. విద్యార్థులకు ఈ గ్రంథం ఎంతగానో ఉపయోగపడుతుంది. వివిధ విశ్వవిద్యాలయాల్లో ఈ గ్రంథం రిఫరెన్స్ గ్రంథంగా వుంది. దీన్నిబట్టి ఈగ్రంథం ప్రాముఖ్యం చెప్పవలసిన అవసరం లేదు.

1981లో "ఈనాడు భాషా స్వరూపం" అనేది ముద్రించ బడింది. "తెలుగు అకాడమిలో నేను పనిచేస్తున్న రోజుల్లోనే 1974లో నాకు ఈనాడు దిన పత్రికతో అనుకోకుండా కొంత సంబంధమేర్పడింది. ఆ పత్రికను చదువుతున్నప్పుడు భాషా దోషాలు అనేకం కనిపించాయి. ఆ సంగతి చెప్పగానే ఆ లోపాలను సవరించే మార్గ మన్వేషించమని రామోజీరావు గారు కోరారు. కొన్ని వందల పేజీలు చదివి వాటిలో కనిపించే ప్రధాన దోషాలను గుర్తించి అప్పటి లెటర్ ప్రెస్సుకు అన్వయించే పత్రికా రచనకు సంబంధించే విషయాలను "ఈనాడుభాషాస్వరూపం"గా ప్రచురించారు" అని రాధాకృష్ణగారు చెప్పారు.

తెలుగు అకాడమి "భాష శైలి - నియమావళి" 1985లో తెలుగు అకాడమివారు ప్రచురించారు. "అకాడమిలో భిన్న శాస్త్ర గ్రంథాల ప్రచురణ జరుగుతూ ఉండేది తెలుగులో. కొన్ని సాధారణ నియమాలను రచయితలకు ఉద్యోగవిధిలో భాగంగా అకాడమి పాలకమండలి నిర్దేశించిన విధానాలుగా చెప్పవలసి వచ్చింది. ఆ సందర్భంలో తీవ్ర చర్చలు జరుగుతుండేవి. కాలక్రమాన రచయితల సంఖ్య బాగా పెరిగింది. రచయిత లందరినీ ప్రత్యక్షంగా కలిసి చర్చించడంకన్నా భాషకూ శైలికి సంబంధించి తెలుగు అకాడమి నిర్ణయించిన నియమావళిని ప్రచురించాలనుకున్నాను. ఆ కోవలోదే ఈ గ్రంథం."

"సాహితీ వ్యాసాలు" అనే గ్రంథం 1990లో ప్రచురించబడింది. "భాషాశాస్త్ర వ్యాసాలు" అనే గ్రంథాన్ని విశాలాంధ్ర వారు జూలై 1990 న ముద్రించారు. "బూరా"గారు ఈ గ్రంథాన్ని ఆచార్య భద్రిరాజు కృష్ణ మూర్తి గారికి అంకితం ఇచ్చారు. ఈ వ్యాసాలు వివిధ పత్రికల్లో ప్రచురించబడ్డాయి. ఇందులో 1. ధ్వని

లిపి సంబంధం, 2. ధ్వని - లిపి పరిణామం - ఒక పరామర్శ 3. సాహిత్య భాష - వ్యవహార భాష 4. భాష - ప్రామాణికత 5. మధ్య యుగాల్లో పరిపాలన భాషగా తెలుగుకున్న స్థానం 6. అధికార భాషగా తెలుగు స్వరూపం 7. పారిభాషిక పదాలు - తెలుగు అనువాదాలు 8. నేటి తెలుగు వ్యాకరణం - స్వరూప స్వభావాలు 9. కరీంనగర్ మాండలికం - కొన్ని విశేషాలు 10. కడప మాండలిక భాష 11. విశాఖ మాండలిక భాష 12. అనంతపురం మాండలికం - కొన్ని విశేషాలు 13. తెలుగు వాఙ్మయం - సంబంధి పదకోశాలు 14. మహా నిఘంటు నిర్మాణ పద్ధతులు - సమస్యలు 15. మాతృ భాషలో విద్యా బోధన - సమస్యలు, పరిష్కారాలు 16. తెలుగు భాషా పాటవ పరీక్ష - పద్ధతులు అనే పదహారు వ్యాసాలు చోటు చేసుకున్నాయి.

"ఈనాడు వ్యవహార కోశం" 1990లో "బూదా" గారు తయారు చేశారు. ఈనాడు పత్రికల్లోని భాషా స్వరూపాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన వ్యవహార కోశం ఇది.

"జర్నలిజం - పరిచయం" అనే గ్రంథం 1995లో ప్రచురించబడింది. "పురాతన నామకోశం" జులై 1996లో విశాలాంధ్ర వారు ప్రచురించారు. ఈ గ్రంథం జూన్ 2003 లో రెండో ముద్రణ పొందింది. "ఈ కోశాన్ని సంప్రదించే వారికి పూర్వులు పేర్కొనే "అధికారం"తో నిమిత్తంలేదు. ఏయే పుణ్య స్థలాలమూ, తీర్థాలమూ సేవించి ఏయే పుణ్యాలను ఎంతగా పొంద వచ్చునో సూచన ప్రాయంగా ఇందులో ఉంది. పురాణ గాథల్లో నేటి హేతువాదానికి కావలసిన విషయాలు ఇక్కడ లభిస్తాయి. కేవలం సాహిత్య దృక్పథమున్న వారికి ఇందులో పురాణ వ్యక్తి స్థల విశేషాలు తెలుస్తాయి. విషయ వివరణ సాధ్యమైనంత సులభ భాషలో చిన్న వాక్యాల్లో లభిస్తుంది". అని అన్నారు రాధాకృష్ణగారు.

ఫిబ్రవరి 1998లో "మాటల మూటలు" అనే గ్రంథం విశాలాంధ్ర వారు ముద్రించారు. దాన్ని కీర్తిశేషులు చంద్రరాజేశ్వరరావుగారికి అంకితం ఇచ్చారు. "మాటల మూటలు" అనే శీర్షికలో ఈవ్యాసాలు "ఈనాడు" దిన పత్రిక సంచికల్లో

19-6-1988 నుంచి 16-6-1990 దాకా ధారా వాహికంగా వెలువడ్డాయి.

"మాటల వాడుక, వాడుక మాటలు, అనుభవాలు - న్యాయాలు" అనే గ్రంథం ప్రగతి పబ్లిషర్స్ వారు మార్చి 1999లో ముద్రించారు. రెండో ముద్రణ మే 2001లో జరిగింది. ఈ గ్రంథంలో రెండు భాగాలున్నాయి. ప్రధాన భాగం మాటల వాడుక, వాడుక మాటలనేది. 1993 అక్టోబరు 17వ తేది నుంచి 1996 జనవరి 14 దాకా "ఈనాడు" పత్రిక ఆదివారం సంచికల్లో ధారావాహికంగా వెలువడ్డాయి. ఇందులో 391 పదాలకు సంబంధించిన వివరణలున్నాయి. రెండో భాగంగా వున్న అనుభవాలు - న్యాయాలు అనేది ఈనాడు పత్రికలో ఆదివారం సంచికల్లో ధారావాహికంగా 1996 జనవరి 21 నుంచి అదే సంవత్సరం డిసెంబరు 21 దాకా వెలువడింది. రెండో భాగంలో 226 న్యాయాల ప్రసంగాలున్నాయి. "ఆయా పదాలకూ పద బంధాలకూ అర్థ వివరణ చేసేటప్పుడు నా ప్రయత్నం పండితులందరికీ నచ్చుతుందనుకో లేదు. వారి వారి అనుభవాలూ విద్యా స్థాయి భేదాలూ సైద్ధాంతిక భావనలూ ఒకే విధంగా ఉండకపోవటంలో వింత లేదు. వీటిని ప్రచురించటంలోని ప్రధానోద్దేశం నిఘంటు వ్యాకరణ కావ్యాదులు అందుబాటులో లేని సాహితీపరులకు, ముఖ్యంగా విద్యార్థులకు, కొంత సమాచారమయినా చేతనైనంతలో సమకూర్చాలనేది. ఈ గ్రంథం పఠనంవల్ల భాషాభిమానం, సాహిత్యాభిరుచీ కలిగితే అదే పదివేలు. అభిప్రాయ భేదాలుండవచ్చు కాని వాటిని ప్రకటించటానికైనా ఏదో ఒక ఆధారముండాలి. అలాంటి ఆధారాలను ఈ రూపంలో కల్పించాము. వీలయినంత సులభ భాషలో స్పష్టంగా చెప్పాలని ప్రయత్నించాము" అని బూదరాజు వారు తెలియజేశారు.

"తెలుగు జాతీయాలు" అనే గ్రంథాన్ని ప్రగతి పబ్లిషర్స్‌వారు మార్చి 1999లో ప్రచురించారు. ద్వితీయ ముద్రణ 2001లో జరిగింది. "తెలుగు జాతీయాలు" అనే శీర్షిక కింద "ఈనాడు" దిన పత్రిక ఆదివారం సంచికల్లో మధ్య కాలంలో వెలువడ్డాయి. ఇందులో 485 జాతీయాలకు అర్థ వివరణలు వున్నాయి. "ఈ జాతీయాలకు అర్థ వివరణ నాకున్న అనుభవ జ్ఞానాదుల మీద ఆధారపడింది. అది

సమగ్రమూ కాదు దోష రహితమూ కాదు. సాహితీ పరులకు ముఖ్యంగా విద్యార్థులకు తెలిసినంతలో, చేతనైనంతలో, వీలైనంత స్పష్టంగా, చేతనయినంత సూటిగా ఆయా జాతీయాలను వివరించి భాషాభిమానం కలిగించాలని ప్రయత్నించాను". అని "బూరా" గారు అన్నారు.

"ఆధునిక వ్యవహార కోశం" అనేదాన్ని ప్రాచీ పబ్లికేషన్స్ వారు డిసెంబరు 2000లో ప్రచురించారు. మరల జనవరి 2003లో ముద్రించారు. ఈ కోశాన్ని తల్లి దండ్రులకు అంకితం ఇచ్చారు.

"మంచి జర్నలిస్టు కావాలంటే ..." అనే సంపుటిలో 71 వ్యాసాలు చోటుచేసుకున్నాయి. ఈ వ్యాసాలన్నీ జర్నలిజానికి సంబంధించినవే. ఈ గ్రంధాన్ని మీడియా హౌస్ పబ్లికేషన్స్ వారు ఆగష్టు 2000 లో ప్రచురించారు. బూరా గారు ఈ సంపుటాన్ని భారతీయ పత్రికా సంపాదకుల్లో సుప్రఖ్యాతులైన కీర్తిశేషులు కోటంరాజు రామారావుగారికి అంకితం ఇచ్చారు. "పాత్రికేయుల ప్రవర్తన నియమావళి మంచి వారెదుర్కో వలసిన సభా హక్కుల వంటివాటి దాకా, అనుదిన రచనల్లో చేసే పొరపాట్లను దిద్దుకునే మార్గాలదాకా ఈవ్యాస పరంపరలో స్థూలంగానయినా ఉన్నాయి. అభిమాన విద్యగా జర్నలిజం నేర్చి తెలుగు పత్రికా రంగంలో పని చేయదలచిన యువతీ యువకులకు ఈ గ్రంధంలోని విషయాలు ఎంత ఉపయోగపడితే నేనంత ధన్యుణ్ని" అని "బూరా"గారు అన్నారు. ఈగ్రంథం జర్నలిస్టులకు, సాహితీ మిత్రులకు అత్యంత ఉపయుక్త ప్రామాణిక గ్రంథం.

"తెలుగు భాషా స్వరూపం" అనే గ్రంథం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు 2001లో ప్రచురించారు. ఇందులో రెండు భాగాలున్నాయి. మొదటి భాగంలో 1. లక్ష్యం 2. అవసరం 3. ప్రాథమిక సూత్రాలు 4. అనువాద పద్ధతి 5. ఉచ్చారణ - లిపి లేఖనాలు 6. రూప వైవిధ్యం 7. వాచకాలు - లింగ, వచన, విభక్తులు 8. సర్వ నామాలు విశేషణాలు 9. అవ్యయాదులు 10. సంధులూ సమాసాలూ 11. పదజాలం - కృత్తద్ధితాలు 12. క్రియలూ - క్రియా విశేషణాలు, 13. వాక్య రచన 14. విరామ చిహ్నాను 15. సాధారణ పదాలు చోటుచేసుకున్నాయి.

రెండో భాగంలో పద సంబంధ కోశ పట్టిక పొందుపరచ బడింది. "ఈ రచన విద్వత్‌జ్ఞానం కోసం కాదు. తెలుగును అభిమాన విద్యగా నేర్చిన వారి కోసమూ కాదు. తెలుగు మాతృభాషే అయినా రచనానుభవంలేని విద్యార్థులు, ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేస్తున్న, పని చేయదలచిన యువతీ యువకులు ఉపయోగించటానికి పనికి వస్తుందనే అభిప్రాయంతో సిద్ధపరచినది" ఇది అని "బూరా" గారు అన్నారు.

"మాటలూ - మార్పులూ" అనే గ్రంథాన్ని ప్రగతి పబ్లిషర్స్ వారు మార్చి 2001 లో ప్రచురించారు. "బూరా" గారు "మాటలూ - మార్పులూ" అనే శీర్షికలో "ఈనాడు" దిన పత్రిక ఆదివారం సంచికలో 1997 జూన్ 8వ తేదీ నుంచి 2001 ఫిబ్రవరి 2 దాకా ప్రచిరించిన విషయాల్ని ఈ గ్రంథంలో చేర్చారు. ఇందులో 660 మాటలున్నాయి. "రూపంలో అర్థాల్లో వచ్చిన మార్పుల సూచన ఉంది. సందర్భాన్ని బట్టి, ఆధునిక శాస్త్ర రచనావసరాలను పురస్కరించుకొని పాతమాటలతో కొత్త పదబంధాలు కల్పించుకొని సాంకేతిక శబ్దాలుగా ప్రయోగిస్తున్న వైనం కూడా సూచించాను" అని రాధాకృష్ణగారు అన్నారు.

"విన్నంత కన్నంత" అనే గ్రంథాన్ని మీడియా హౌస్ పబ్లికేషన్స్ వారు 2001 లో ప్రచురించారు. బూరాగారి ఆత్మకథకు సంబంధించింది "విన్నంత కన్నంత".

"తెలుగు సంగతులు" అనే వ్యాస సంపుటిని మీడియా హౌస్ పబ్లికేషన్స్ వారు 2003లో ప్రచురించారు. ఇందులో నాలుగు భాగాలు ఉన్నాయి. మొదటి భాగంలో భాషకు సంబంధించి 1. మన తెలుగులో తెలుగెంత? 2. స్వాతంత్ర్య సమరం - కొత్త మాటల పుట్టుక 3. ప్రాచీన సాహిత్య భాష 4. శాసన పరిశోధకులుగా ప్రభాకర శాస్త్రిగారు అనే నాలుగు వ్యాసాలు ఉన్నాయి. రెండో భాగంలో సాహిత్యానికి సంబంధించి 1. విషాద నాటకమా? విషాదాంత నాటకమా? 2. విషాద నాటకము - లక్షణాలు 3. స్వాతంత్ర్య సమరంలో తెలుగువారి జాతీయ కవితలు 4. తెలుగు సాహిత్యంలో జాతీయత, ఉప జాతీయత, అంతర్జాతీయత 5. తెలుగులో సాహిత్య విమర్శ 6. అవధాన ప్రదర్శనలు అనే ఆరు వ్యాసాలు చోటుచేసుకున్నాయి. మూడో

భాగంలో ఏరికోరి వేసిన కొన్ని గ్రంథ సమీక్షలు, నాలుగో భాగంలో "బూరా"తో ఇంటర్వ్యూలు వున్నాయి.

"అనువాద పాఠాలు" అనే గ్రంథాన్ని మీడియా హౌస్ పబ్లికేషన్స్ వారు ఆగష్టు 2003లో ప్రచురించారు. "ఇది పరిచయక గ్రంథమేగాని సిద్ధాంత చర్చలు చేసిన మహా రచన కాదు. పాత్రికేయులను ఉద్దేశించి చేసిన రచనే అయినా ఈవిషయం మీద అభిమానం, అభిరుచి ఉన్న ఇతరులక్కూడా ఉపయోగ పడుతుందని నమ్మకం" అని రాధాకృష్ణ గారు అభిప్రాయపడ్డారు.

"పత్రికా పదకోశం" అనేదాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమి వారు 2004 లో ప్రచురించారు. ఇంగ్లీష్ - తెలుగులో ఈకోశం వచ్చింది. ఈ పదకోశానికి ద్వితీయ ముద్రణ పరిష్కర్త బూదరాజు రాధాకృష్ణ గారు చెప్పారు. బూరా గారు దీన్ని చక్కగా పరిష్కరించారు.

"మరవరాని మాటలు" అనేది సంకలన గ్రంథం. దీని సంపాదకత్వం కూడా "బూరా"గారే వహించారు. దీన్ని మీడియా హౌస్ పబ్లికేషన్స్ వారు 2004లో ప్రచురించారు. ఈ సంకలన గ్రంథంలో "అజ్ఞాత రచయితలతో సహా దాదాపు 500 మంది రచయితలు రాసిన 5000 గ్రంథాల నుంచి సేకరించిన మరవరాని మాటలున్నాయి. భిన్న రచనల్లో, భిన్న పాత్రల ద్వారా భిన్న సందర్భాల్లో రచయితలు వెలిబుచ్చిన విలక్షణాభిప్రాయాలు 2500 శీర్షికల కింద కన్పిస్తాయి. సాహిత్యాభిమానాన్ని, సంభాషణా చాతుర్యాన్ని ప్రదర్శించ దలచిన సాహితీపరులకిది అమూల్యమైన సహకారి", నన్నయ నాటి నుంచి నేటిదాకా వచ్చిన సాహిత్యంలోనుంచి మరపురాని, మరవరాని మాటల్ని ఏర్చి కూర్చి భిన్న శీర్షికల కింద అమర్చి ప్రచురించిన సంకలన గ్రంథం ఇది. తెలుగులో ఇలాంటి గ్రంథాల్లో "బూరా" గారి గ్రంథమే మొట్ట మొదటిది. అంతేకాదు ఇది విస్తృతమైన సంకలన గ్రంథం కూడా.

"పుణ్యభూమి" అనే గ్రంథం 2004 లో ప్రాచీ పబ్లికేషన్స్ వారు ప్రచురించారు. "బూరా" గారు ఈ గ్రంథాన్ని తాపీ ధర్మారావు గారికి అంకితం

ఇచ్చారు. "ఈనాడు" దిన పత్రికలో "పుణ్యభూమి" శీర్షికలో 1983-2001 మధ్యకాలంలో "బూరా" గారు చాలా వ్యాసాలు రాశారు. అందులో ఎంపిక చేసిన యాభై అయిదింటిని ప్రచురించారు. "ఈ వ్యాసాలను శ్రద్ధాసక్తులతో చదివి, వీటిలో అంతర్లయగా భావిస్తున్న నా అంతర్వేదనను గుర్తించి, దేశాభ్యుదయానికి అవసరమైన ఉన్నత ప్రమాణాలు సమస్త రంగాల్లోనూ సాధిస్తారన్న ఆశ చావటం లేదు." అని "బూరా" గారు అన్నారు.

2005 లో "బూరా" గారు తెలుగులో సమస్యాపూరణలు అనేదాన్ని రూపొందించారు. ఇందులో 189 సమస్యలు వున్నాయి. వాటి పూరణలు వున్నాయి. సమస్యాపూరణం అష్టావధానంలో ప్రధాన విషయాల్లో ఒకటి. "బూరా" గారి "కూర్పు" బాగుంది.

భాషావేత్తగా, పరిశోధకుడిగా, విమర్శకుడిగా, గ్రంథ సమీక్షకుడిగా, రచయితగా, సంపాదకుడిగా, గ్రంధ పరిష్కర్తగా, పదకోశ నిర్మాతగా, జర్నలిస్టుగా - - - - ఇలా ఎన్నో కోణాల్లో తెలుగు భాషకు ఎనలేని సేవచేసిన మహానుభావులు డాక్టర్ బూదరాజు రాధాకృష్ణగారు. వీరు తేది. 04-06-2006న పరమపదించారు.

10

విఖ్యాత భాషాశాస్త్రవేత్త ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యం

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో 20-07-1939లో ఆచార్య పి.యస్ సుబ్రహ్మణ్యం పుట్టారు. సుబ్రహ్మణ్యంగారు ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో బి.ఏ. (ఆనర్స్) (1957 - 60) చదివారు. 1961 లో ఎం. ఏ. పూర్తిచేశారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 1983లో ఎం.ఏ. సంస్కృతం డిగ్రీసంపాదించారు. వీరు తెలుగు, ఆంగ్లం, తమిళం, హిందీ భాషల్లో నిష్ణాతులు. అన్నామలై విశ్వవిద్యాలయంలో 1964లో "డిప్లొమా ఇన్ లింగ్విస్టిక్స్" అనే డిప్లొమా పొందారు. సుబ్రహ్మణ్యంగారు ద్రావిడ క్రియా ధాతువుల్ని తులనాత్మకంగా పరిశీలించి "A Comparative study of word forms in Dravidian languages' అనే సిద్ధాంత గ్రంధాన్ని ఆంధ్ర విశ్వకళాపరిషత్‌కి సమర్పించి 1964లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. 1962లో అన్నామలై విశ్వవిద్యాలయంలో లింగ్విస్టిక్స్ శాఖలో సుబ్రహ్మణ్యం గారు లెక్చరర్‌గా చేరారు. 1967లో రీడర్‌గానూ, 1977లో ప్రొఫెసర్‌గానూ పదోన్నతి పొందారు.

ఆచార్య పి. యస్. సుబ్రహ్మణ్యం గారు ద్రావిడ భాషలు (1977), ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు (1984), Dravidian verb Morphology (1971), Dravidian comparative Phonology (1983), గ్రంథాల్ని రాశారు.

"ద్రావిడ భాషలు" అనే గ్రంధాన్ని 1977లో రాశారు. దీన్ని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి వారు ప్రచురించారు. ద్రావిడ భాషల అధ్యయనంలో ఆరితేరినవారు సుబ్రహ్మణ్యంగారు. ఈ గ్రంథం ద్రావిడ భాషల అధ్యయనానికి బాగా ఉపయోగ పడుతుంది. ద్రావిడ భాషల తులనాత్మక వ్యాకరణాన్ని తెలుగులో విశ్లేషించిన మొట్టమొదట గ్రంథం ఇది. చివరి గ్రంథం కూడా ఇదే. ద్రావిడ భాషలపై ఇంతవివరంగా ఇలాంటి ఉత్తమ గ్రంథం తెలుగులో లేదు. ఇది పరమ ప్రామాణిక

గ్రంథం. ఇలాంటి మంచి గ్రంధాన్ని రాసిన సుబ్రహ్మణ్యంగారు అభినందనీయులు.

సుబ్రహ్మణ్యంగారి "ద్రావిడ భాషలు" అనే గ్రంథం అటు పరిశోధన గ్రంథంగానూ ఇటు పాఠ్య గ్రంథంగానూ మంచి పేరు పొందింది. ఇందులో అత్యాధునికమైన విమర్శలూ, పరిశోధనలూ ఆధారంగా నాగరిక అనాగరిక ద్రావిడ భాషలు అన్నిటిని గూర్చిన చక్కని పరిచయంవుంది. గ్రంథం ఉద్దేశ్యాన్నిగూర్చి పీఠికలో రచయిత ఇలాఅన్నారు.

"ఈ గ్రంథం ద్రావిడభాషల తులనాత్మక వ్యాకరణాన్ని తెలుగువారికి పరిచయం చెయ్యడానికి ఉద్దిష్టమయింది. ఇందులో తెలుగు, దానికి సోదరభాషలైన భాషల నిర్మాణాన్ని వివరించడమేకాక ఈ వర్ణనాత్మకవస్తువు (Descriptive material) ఆధారంగా మూలద్రావిడ భాషానిర్మాణాన్ని సాధ్యమైనంతవరకూ పునర్నిర్మించడం కూడా జరిగింది. దీని వల్ల ద్రావిడ భాషలలో ఉన్న పరస్పర సాదృశ్య భేదాలు తెలియడమేకాక, మూల ద్రావిడభాషకాల క్రమేణ ఎటువంటి మార్పులు పొంది ఇప్పటి భాషలుగా విడిపోయిందో కూడా పఠితలకి తెలుస్తుంది. మూలద్రావిడ భాషాకాలం నించి ఇప్పటి వరకూ తెలుగులోనూ, ఇతర ద్రావిడ భాషలలోనూ వర్ణాలూ, ప్రత్యయాలూ పొందిన పరిణామాలు ఇందులో వివరించ బడ్డాయి. ద్రావిడ భాషల తులనాత్మక వ్యాకరణాన్ని తెలుగులో విపులంగా వివరించే గ్రంథం ఇంతవరకూ వెలువడలేదు. కాబట్టి తెలుగులో ఈ అంశంమీద ఇదే ప్రప్రథమ గ్రంథం అని చెప్పవచ్చు. చారిత్రక వ్యాకరణం (Historical grammar) కన్నతులనాత్మక వ్యాకరణం (Comparative Grammar) ఒక భాష చరిత్రను వివరించడంలో శక్తివంతమనీ, మొదటిది రెండోదానికి చెలికత్తె వంటిదనీ భాషా శాస్త్రజ్ఞులనిర్ణయం. చారిత్రకాంశాలు కూడా ఈ గ్రంథంలో వీలైనంత వరకూ ఇవ్వబడ్డాయి. తెలుగు భాషాచరిత్రని మూల ద్రావిడ భాషాకాలం నించి తెలుగువారు తెలుసుకొనేందుకు ఈ గ్రంథం ఉపయోగిస్తుందని నమ్ముతున్నాను" అని ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యంగారు నొక్కి వక్కాణించారు.

"ద్రావిడభాషలు" అనే గ్రంథంలో ప్రధానంగా ఐదు భాగాలున్నాయి. 1. ద్రావిడ భాషా కుటుంబం, 2. తులనాత్మక చారిత్రాత్మక వర్ణనిర్మాణం, 3. నామవాచకాలు, 4. క్రియలు, 5. ఉపకుటుంబవిభజన.

మొదటి భాగంలో 1. ఉపోద్ఘాతం, 2. భాషలు, 3. ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణాలు, 4. ఆర్యభాషలమీద ద్రావిడభాషల ప్రభావం, 5. ద్రావిడ భాషల తులనాత్మక పరిశోధన చరిత్ర చోటుచేసుకున్నాయి. రెండోభాగంలో ధాతువు-నిష్పాదక ప్రత్యయం, మూలద్రావిడ భాషా వర్ణాలు, ధాతువులో దీర్ఘాచ్చులు హ్రస్వాచ్చులుగానూ ద్విరుక్త హల్లులు అద్విరుక్త హల్లులు గామా మారడం, తెలుగులో య ముందు దీర్ఘాచ్చు, ద్రావిడ భాషలలో శ్వాస స్పర్శాలు నాద స్పర్శాలుగా మారడం, మూల ద్రావిడంలో అనునాసిక సహిత ద్విరుక్త స్పర్శం, తెలుగు వర్ణనిర్మాణంలో వచ్చిన మార్పులు పొందుపరచబడ్డాయి. మూడో భాగంలో : 1. ప్రాతిపదికలు, 2. లింగవచన ప్రత్యయాలు, 3. సంఖ్యా పదాలు, 4. సర్వనామాలు, 5. ఔపవిభక్తి కాలు, 6. విభక్తి ప్రత్యయాలు వున్నాయి. నాలుగో భాగంలో 1. సకర్మక ప్రేరణ ప్రత్యయాలు, 2. భూతకాల ప్రత్యయాలు, 3. వర్తమాన భవిష్యత్కాల ప్రత్యయాలు, 4. వ్యతిరేక ప్రత్యయాలు, 5. పురుష ప్రత్యయాలు, 6. తుమర్థక ప్రత్యయాలు, 7. విధ్యా ద్యర్థక ప్రత్యయాలు వున్నాయి. ఐదో భాగంలో 1. ఉపోద్ఘాతం, 2. దక్షిణ ద్రావిడోపకుటుంబం, 3. మధ్య ద్రావిడోపకుటుంబం, 4. ఉత్తర ద్రావిడోపకుటుంబం చోటుచేసుకున్నాయి.

"ఆధునిక కాలంలో ద్రావిడభాషల వర్ణనాత్మక, తులనాత్మక పరిశోధన మీద ఆంగ్ల భాషలో గ్రంధాలు విరివిగా వచ్చాయి. ఈ గ్రంథాలలో ఉన్న అంశాలని సంగ్రహంగా తెలుగువారికి తెలుగులో వివరించడం కోసం" ద్రావిడ భాషలు అనే గ్రంథంరాశాను అని రచయిత ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యంగారు చెప్పారు.

"ద్రావిడ భాషల అధ్యయనంలో ఎంతో కృషి చేసిన ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యంగారు "ద్రావిడ భాషలు" అన్న ఈ గ్రంధాన్ని రచించడం వలన భాషాధ్యయనానికి మహొపకారం జరిగింది. ఈ గ్రంధంలో ద్రావిడ భాషల నిర్మాణం, మూలద్రావిడ భాషా పునర్నిర్మాణం, మూలద్రావిడ భాష కాలక్రమంగా మార్పుల పొంది వివిధ భాషలుగా ఏర్పడిన వైనం, ద్రావిడ భాషా వర్ణాలు, ప్రత్యయాలు పొందిన పరిణామాలు ఈ గ్రంధంలో ప్రామాణికంగా వివరించబడ్డాయి. తెలుగుభాషా చరిత్రమ తెలుసుకోగోరేవారికి ఈ గ్రంధం బాగా ఉపకరిస్తుందనడంలో సందేహంలేదు. పాఠకలోకానికి దీని ఉపయోగాన్ని. ఇది మూడవ ముద్రణకు

రావడమన్న అంశమే వెల్లడిస్తున్నది"

వీరు రాసిన మరో మంచి గ్రంథం ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు. "ఈ గ్రంధం తెలుగు భాషా సాహిత్యాలు, భాషాశాస్త్రం ప్రధాన పాఠ్యాంశాలుగా విశ్వవిద్యాలయాలలో చదివే విద్యార్థులు భాషాశాస్త్రాన్ని గురించి తెలుసుకోవడానికి ఉద్దిష్టమైంది. ఇందులో మొదటి విభాగంలో భాష, వ్యాకరణాల స్వరూపం పరస్పర సంబంధం చర్చించ బడ్డాయి. రెండో విభాగంలో వర్ణనాత్మక భాషాశాస్త్ర పద్ధతులూ మూడో విభాగంలో తులనాత్మక చరిత్రాత్మక భాషాశాస్త్ర పద్ధతులూ విపులీకరించబడ్డాయి. భాషాశాస్త్ర సిద్ధాంతాలను గూర్చి క్షుణ్ణంగా తెలుసుకొన్నాక ఆదికాలంనించీ వీటి పరిణామం తెలుసుకోవడం మంచిదనే ఉద్దేశంతో భాషాశాస్త్ర పరిణామ చరిత్ర నాలుగో విభాగంలో సమీక్షించబడింది" అని సుబ్రహ్మణ్యంగారు తెలియజేసారు.

ఈ గ్రంధాన్ని మొదటిగా 1984లో ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించింది. తక్కువ కాలంలోనే కాపీలన్నీ అమ్ముడుపోయాయి. అన్ని విశ్వవిద్యాలయాల్లో ఈగ్రంథం పాఠ్యాంశంగా వుంది. తర్వాత తెలుగువిశ్వవిద్యాలయంవారు రెండు సార్లు ఈ గ్రంధాన్ని ముద్రించారు. తెలుగులో భాషాశాస్త్రానికి సంబంధిచిన గ్రంథాల్లో ఇదే ప్రామాణికం.

ఈ గ్రంథంలో I ప్రస్తావన, II. వర్ణనాత్మక భాషాశాస్త్రం, III. తులనాత్మక చారిత్రాత్మక భాషాశాస్త్రం, IV. భాషాశాస్త్ర పరిణామం అనే నాలుగు విభాగాలు వున్నాయి. మొత్తం ఈ గ్రంథంలో 19 అధ్యాయాలు వున్నాయి. 1. భాష-స్వరూపస్వభావాలు, 2. భాష-వ్యాకరణం-భాషాశాస్త్రం, 3. ధ్వని నిర్మాణం, 4. వర్ణనిర్మాణం, 5. పదనిర్మాణం, 6. వాక్య నిర్మాణం, 7. పరివర్తన వ్యాకరణం, 8. అర్థనిర్మాణం, 9. భాష-సంఘం, 10. భాషల విభజన, 11. తులనాత్మక పద్ధతి, 12. అంతరంగిక పునర్నిర్మాణం, 13. వర్ణ నిర్మాణ పరిణామం, 14. వ్యాకరణం-నిర్మాణ పరిణామం, 15. అర్థపరిణామం, 16. ఆదానం, 17. పాశ్చాత్య దేశాలలో భాషా శాస్త్ర పరిణామం, 18. భారతదేశంలో భాషా శాస్త్ర పరిణామం 19 అష్టాధ్యాయి - ఆధునిక భాషాశాస్త్రం అనే అధ్యాయాలు చోటుచేసుకున్నాయి భాషాశాస్త్రం

అధ్యయనం చేసే వారికి ఈ గ్రంథం బాగా ఉపయోగ పడుతుంది.

"ఆదునిక యుగంలో భాషాశాస్త్రం కొత్త మలుపు తిరుగుతుంది. కొత్త కోణాల్ని ఆవిష్కరిస్తున్నది. విజ్ఞాన శాస్త్రం తవరెక్కలు విప్పుకొని గగన పథంలోకి ఎగబ్రాకుతున్న ఈనేపథ్యంలో భాషాశాస్త్రం గురించీ, దాని మౌలిక స్వరూప స్వభావముల గురించి దాని కీలకమైన సిద్ధాంతాల గురించీ తెలుసుకోవలసిన అవసరం ఏర్పడుతున్నది. సాహిత్య సిద్ధాంతాలకూ, భాషాశాస్త్ర సిద్ధాంతాలకు సమన్వయాన్ని కుదిరించవలసిన ఆవశ్యకత కూడా వున్నది. విజ్ఞాన పిపాసకులకూ ముఖ్యంగా విద్యార్థులకూ ఉపయోగపడే విధంగా భాషాశాస్త్రానికి సంబంధించిన పలు అంశాలను తెలియజేశారు. భాషాశాస్త్ర సిద్ధాంతాలనూ, ఇటీవలి ధోరణులనూ, సులభతరంగా విశ్లేషించి గ్రంథస్థం చేశారు. పలువురు అధ్యయన శీలురకూ, పండితులకూ, విద్యార్థులకూ ఉపయుక్తంగా వుండేవిధంగా". ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యంగారు ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు అనే గ్రంధాన్ని రాశారు.

Dravidian Verb Morphology (1971), Dravidian Comparative Phonology (1983) అనే గ్రంథాల్లో తులనాత్మక ద్రావిడభాషా వర్ణాలు ఆధునిక ద్రావిడభాషల్లో ఏవిధంగా పరిణామంచెందాయో చాలా చక్కగా వివేచన చేశారు.

ప్రఖ్యాత భాషావేత్తగా ప్రముఖుల ప్రశంసల్ని అందుకున్న మహానుభావులు ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యంగారు. వీరి భాషాసేవ చిరస్మరణీయం.

11

భాషాశాస్త్రంలో చెరగనిముద్ర ఆచార్య చేకూరి రామారావు

"చేరా" అంటే వాక్యం, వాక్యం అంటే "చేరా"గా బహుళ ప్రచారంలో వున్న బహుముఖ భాషాశాస్త్రవేత్త ఆచార్య చేకూరి రామారావుగారు. వీరు ఖమ్మం జిల్లా మధిర సమీపంలోని ఇల్లెందుపాడు గ్రామంలో 1934లో పుట్టారు. వీరి తల్లిదండ్రులు భారతమ్మ లింగయ్య గార్లు.

ఆంధ్రవిశ్వకళాపరిషత్‌లో బి.ఏ. (ఆనర్స్-1958-61) పూర్తిచేశారు. విస్కాన్సిన్ యూనివర్సిటీలో (మెడిసన్-1963) ఎమ్.ఏ. లింగ్విస్టిక్స్ పట్టాను పొందారు. వీరు కార్నెల్ యూనివర్సిటీలో పిహెచ్.డి డిగ్రీ చేశారు. రావుగారి భాషాశాస్త్ర అధ్యయనం జె.ఎఫ్.హాకెట్, జెరాల్డ్ కెల్లీగార్ల దగ్గర జరిగింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లింగ్విస్టిక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఆచార్యులుగా, శాఖాధిపతిగా, డీన్‌గా పనిచేశారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో పనిచేశారు. తెలుగువిశ్వవిద్యాలయంలో పీఠాధిపతులుగా, సిండికేట్ సభ్యులుగా రావుగారు ఎనలేని సేవలు అందించారు. వీరి సారథ్యంలో అనేక మందికి పిహెచ్.డి డిగ్రీలు వచ్చాయి. భాషాశాస్త్ర బోధన-పరిశోధన-తోపాటు వివిధ పదవీ బాధ్యతలు నిర్వహించి 1994లో పదవీ విరమణ చేశారు.

వీరు జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని ఉత్తమ పరిశోధనా వ్యాసాల్ని సమర్పించారు. చాలా గ్రంథాలకు పీఠికలు రాశారు. సెక్కు గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. లెక్కలేనన్ని వ్యాసాలు రాశారు. దిన, వార, మాస పత్రికల్లో అమూల్యమైన వీరి వ్యాసాలు ముద్రించబడ్డాయి.

"1986 నుంచి ఇంచుమించు ఎనిమిదేళ్ళపాటు ఆంధ్రజ్యోతి ఆదివారం పంచికల్లో వారంవారం దాదాపు నిరంతరాయంగా వస్తు-విషయ వైవిధ్యంతో రకరకాల ప్రకంపనలనూ, పంచలనాలనూ, వాద-వివాదాలనూ రెచ్చగొట్టింది 'చేరాతలు' కాలం. ఈవారం ఏం రాస్తాడో "చేరా" చూడాలంటూ ఇంచుమించు సాహిత్య ప్రియులందరూ ఎదురుచూచేంత ఔత్సుక్యం కలిగించేదా కాలం".

ఆంధ్రవిశ్వకళాపరిషత్‌వారి తెలుగు వ్యుత్పత్తి పదకోశ నిర్మాణంలోనూ, తెలుగు విశ్వవిదాలయం కోర్సుల రూపకల్పవలోనూ, ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పార్యపుస్తకాల రూపకల్పవలోనూ "చేరా"గారి కృషి అమోఘమైంది. విలువైంది. వెలకట్టలేనిది.

రావుగారికి అనేక పన్మానాలు, జరిగాయి పురస్కారాలు పొందారు. వీరు అనేక అవార్డులు అందుకున్నారు. గిడుగు రామమూర్తి పురస్కారం (1992), జీ.వి.యస్. సాహితీ పురస్కారం (1998), ప్రతిభా వైజయంతి పురస్కారం (2000), శ్రీరామ-అద్వితీయం ఆంధ్రఅవార్డు (2003) అందుకున్నారు. వీరి "స్మృతికిణాంకం" (2004) అనే వ్యాస పంపుటికి కేంద్ర సాహిత్య అకాడమి బహుమతి లభించింది. ఆ పందర్భంలో ఆయన శిష్యులు, మిత్రులు, పహచరులు అందరూ కలిసి ఖమ్మంలో ఒక పదస్సు ఏర్పాటు చేశారు. ఈ పంఘంవారు "మనచేరా" అనే అభినందవ పంచికను అందమైన గెటప్‌తో 242పేజీలతో తెచ్చారు. "చేరా" భాషా సాహిత్య విశ్వరూపాన్ని, ఆయన పరిశోధనా పరాకాష్ఠను ఈ పంచికలో మనం చూడవచ్చు. ఈ పంచిక ఆచార్య బేతవోలు రామబ్రహ్మంగారి పంపాదకత్వంలో వచ్చింది.

ఆచార్య రావుగారి పరిశోధవ ఛందస్సు, సాహిత్యం, వ్యాకరణం, విమర్శ, భాషాశాస్త్రం మొదలైన రంగాల్లో లోతుగా బహుముఖంగా సాగింది.

1. తెలుగువాక్యం (1975), 2. వచన పద్యం-లక్షణచర్చ (1978 - ఆచార్య పంపత్‌కుమారాచార్య - వివాదం - పంయుక్తరచవ), 3. రెండు పదులపైన (1982 - పద్య గేయ పంకలవం), 4. తెలుగులో వెలుగులు (1982 - భాషా పరిశోధనా వ్యాసాలు), 5. చేరాతలు - సాహిత్య విమర్శ - పరామర్శ (1991), 6. చేరా పీఠికలు

(1994), 8. ముత్యాల సరాల ముచ్చట్లు - (1997 - ఛందో వ్యాసాల సంకలనం), 9. ఇంగ్లీషు తెలుగు పత్రికా పదకోశం (1998), 10. స్మృతికిరణాంశం (2000 - అనుభూతి వ్యాస సంకలనం), 11. భాషానువర్తనం (2000 - భాషా వ్యాసాలు), 12. భాషాంతరంగం (2001 - భాషా పరిశోధక వ్యాసాలు), 13. రింఛోళి (2001 - సాహిత్య వ్యాస సంపుటి), 14. కవిత్వానుభవం (2001 - వ్యాస సంపుటి), 15. సాహిత్య మహిళా వరణం (2001 - మహిళా చైతన్య వ్యాసాలు), 16. వచనా రచనా తత్త్వాన్వేషణ (2002 - వ్యాస సంపుటి), 17. సాహిత్య కిర్మీరం (2002 - వ్యాస సంపుటి), 18. భాషా పరివేషం (2003 - భాషానుభవ వ్యాసాలు మొదలైన గ్రంథాల్ని రాశారు.

నిరంతర పరిశోధక జిజ్ఞాసి. సత్యశోధన కోసం ఎల్లప్పుడూ తపించే ఆలోచనాశీలి. ప్రముఖ భాషాశాస్త్రవేత్త, విఖ్యాత విమర్శకుడు ఆచార్య రావుగారు. అటు భాషాశాస్త్రంలోనూ ఇటు సాహిత్య విమర్శలోనూ "చేరా" సవ్యసాచి. అయితే ఈ రెండింటిలో భాషాశాస్త్రమే నాకు మిక్కిలి అభిమానవిషయమని చెప్పుకున్నారు. వీరు రాసిన గ్రంథాల్లో భాషకు సంబంధించి ఐదు వున్నాయి అవి ఇవి. తెలుగువాక్యం, తెలుగులో వెలుగులు, భాషానువర్తనం, బాషాంతరంగం, భాషా పరివేషం.

"నేను భాషాశాస్త్రవేత్తగా స్థిరపడడానికి కారణమైన వ్యక్తులు ముగ్గురు. వాళ్ళు నాయని కృష్ణకుమారి, భద్రిరాజు కృష్ణమూర్తి, కెల్లీలు, వీరిని నేను నా జీవితకాలం మరువలేను" అని ఆచార్య చేకూరి రామారావుగారు చెప్పుకున్నారు. "భాషాశాస్త్రంలో చేకూరి రామారావుగారి ఆరంగేట్రం 'తెలుగులో బహువచన రూప నిర్మాణం (1969 మే, భారతి)తో మొదలయిందని చెప్పవచ్చు. ఆ తర్వాత వచ్చిన "తెలుగు నామ్నీ కరణాలు" భాషా చరిత్రలో కొత్త ఒరవడిని పెట్టింది. పదం, అర్థం, సమాసాలకు పరిమితమైన చర్చను వాక్య నిర్మాణం దాకా తీసుకొచ్చిన ఘనత రామారావుదే. భాషాశాస్త్రంలో పరివర్తన సిద్ధాంతం గురించి తెలుగులో చక్కని వ్యాసాలు చాలా రాశారు. తెలుగు భాషా నిర్మితికీ ఇతర భాషల నిర్మాణానికి ఉన్న పోలికలు, భేదాల గురించి కూడా రామారావు చర్చించారు".

ఆధునికయుగంలో భాషాశాస్త్రం చాలా అభివృద్ధి చెందిన తర్వాతనే తెలుగు వాక్యంపై పరిశోధనలు జరిగాయి. భాషాశాస్త్ర రంగంలో చెప్పుకోదగ్గ పరిశోధన చేశారు ఆచార్య చేకూరి రామారావుగారు. తెలుగు వాక్య నిర్మాణాన్ని శాస్త్ర దృష్టితో సునిశితంగా పరిశీలించి, తెలుగు భాషాశాస్త్ర పరిశోధనాన్ని కొత్త పుంతలు తొక్కించిన పరమ ప్రామాణిక పరిశోధక మార్గదర్శకులు చేకూరివారు. ఒక్క వాక్యంలో ఆయన ప్రతిభా ప్రజ్ఞాపాటవాన్ని చెప్పాలంటే ఇతర భాషాశాస్త్ర పరిశోధకులకంటే తెలుగు భాషా పరిశోధకులు ఏమాత్రం తీసిపోరని నిరూపించిన పరిశోధక ప్రవీణులు రావుగారు.

చేకూరి వారు "తెలుగు నామ్నీకరణాలపై పరివర్తన శాస్త్ర అధ్యయనం" (A Transformational study of Telugu Nom'nates) అనే అంశంపై పరిశోధన చేసి 1968లో అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీనుంచి పిహెచ్.డి డిగ్రీని పొందారు. ఒక వాక్యాన్ని కొన్ని మార్పులతో వాక్యంలో కర్త, కర్మ పద స్థానాల్లో ఉపయోగించే పద్ధతిని "నామ్నీకరణం" అని అంటారు. తెలుగులోగల విషయార్థక, సందేహార్థక, ఇత్యర్థక, వ్యాపారార్థక, లుప్త విభక్తక నామ్నీకరణాన్నిగూర్చి విపులంగా తన సిద్ధాంత గ్రంథంలో వివరించారు. నోమ్ ఛామ్స్కీ భాషాశాస్త్ర రంగంలో ప్రతిపాదించిన "పరివర్తన వ్యాకరణ" (Transformatinoal grammar) సిద్ధాంతాన్ని తెలుగు వాక్య నిర్మాణానికి అన్వయించి రావుగారు పరిశోధన చేశారు.

తెలుగు భాషలోని వాక్య నిర్మాణ రీతిని గూర్చి, వాక్య స్వరూపాన్ని గూర్చి ఎవరేని పరిశోధన చేసి 'తెలుగువాక్యం" అనే గ్రంథాన్ని రాసి విమర్శకుల మన్ననల్ని పొందారు. ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమివారు 1975లో ఈ గ్రంథాన్ని ముద్రించారు. తెలుగులో వాక్య నిర్మాణంపై వచ్చిన మొట్ట మొదటి మంచి గ్రంథం ఇది.

ఆధునిక భాషాశాస్త్ర పద్ధతుల్లో "తెలుగు వాక్యం"పై పరిశోధన కావించిన వారిలో చేరాగారు మొదటివారు. రెండోవారు కూడా చేరాగారే. ఇదే చేరాగారి ప్రత్యేకత. విశిష్టతకూడా. ఈ గ్రంథాన్ని తమ గురువుగారైన జెరల్డ్ కెల్లీ (General

ke ley) గారికి అంకితం ఇచ్చారు. ఇందులో ఐదు అంశాలు చోటుచేసుకున్నాయి. 1. సామాన్య వాక్యాలు, 2. సంశ్లిష్ట వాక్యాలు, 3. అనుకృతి, 4. సంయుక్త వాక్యాలు, 5. తెలుగు వాక్యం - కొన్ని ముఖ్య లక్షణాలు. ఈ గ్రంధాన్ని 1999లో "చిరునవ్వు ప్రచురణలు" వారు రెండో సారి ముద్రించారు. రావుగారు రెండో ముద్రణలో కొత్తగా ఆధునిక భాష - సంగ్రహవర్ణన అనే ఆరో అధ్యాయాన్ని పొందుపరిచారు. ఈ అధ్యాయంలో ఆధునిక భాషకు సంబంధించి అనేక విషయాలు చోటుచేసుకున్నాయి.

వీరు రాసిన మరో భాషాశాస్త్ర వ్యాస సంపుటి "తెలుగులో వెలుగులు" (1982). ఈ గ్రంధాన్ని ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రచురించింది. ఇందులో భాషా పరిశోధన మిక్కుటంగా వుంది.

1. భాషాశాస్త్రంలో పరివర్తన సిద్ధాంతం, 2. తెలుగులో నామ్నీకరణాలు, 3. తెలుగులో అసమాపక క్రియ : క్త్వార్థకం 4. తెలుగులో "అని" చేసే పని 5. పత్రికా రచనలో భాషా ప్రయోగం, 6. "...కోలెన్' శబ్ద విచారం, 7. బహువచనరూప నిష్పత్తి 8. మరోసారి బహువచనం, 9. స్వరసమీకరణ, 10. తెలుగులో (భాషా)శాస్త్ర పరిభాష, 11. పారిభాషిక పదాలు అనే పదకొండు వ్యాసాలు వున్నాయి. ఈ గ్రంథాన్ని ఆచార్య నాయనికృష్ణకుమారిగారికి అంకితం చేశారు. ఈ గ్రంథం తెలుగు యూనివర్సిటీవారి బహుమతి పొందింది.

"భాషానువర్తనం" (2000) అనే వ్యాస సంపుటిని ఆచార్య రావుగారు మూడు విభాగాలుగా విభజించారు. 1.వాదం, 2.వివాదం, 3.అనువాదం.

మొదటి భాగంలో 1. సంకర్షణ : వికర్షణ, జ్ఞానాభివృద్ధి గతి తర్కం 2. పత్రికలభాష : ప్రమాణీకరణ 3. తెలుగు రాయడంలో వచ్చే చిక్కులు, పరిష్కారాలు 4. భాషా ప్రయోగౌచితి 5. భాషోద్యమాలు : వ్యావహారిక భాష 6. మాతృభాషను రక్షించుకుందాం 7. మాతృభాష : ప్రజాస్వామ్యం 8. ఆధునిక భాష : భాషాధునీకరణ 9. శైలిలో ఏకరూపత 10. శైలిలో వాక్యాల కూర్పు 11. చలంగారి భాషా ప్రయోగం

: ఒక చిరు పరిశీలన 12. విశ్వనాథ సత్యనారాయణగారి వచన రచనా వ్యూహాలు 13. ...అదియును ఒక చమత్కారము అనే పదమూడు వ్యాసాలు చోటుచేసుకున్నాయి.

రెండో విభాగంలో 1. బడు రాయటం చేతకాని వాళ్ళే బడుద్దాయిలు, 2. బడు వ్యతిరేకులకు భాషాతత్త్వం తెలియదు, 3. వెటకారం వాద పద్ధతికాదు 4. వ్యాకరణ సూత్రాలు భాషా వ్యవహారాన్ని బంధిస్తాయా ? 5. అజ్ఞానాన్ని జ్ఞానంగా అమ్ముకోడం దారుణం, 6. తప్పొప్పుల పద్ధతిలో భాష అర్థం కాదు, 7. శాస్త్ర చర్చలకు కొన్ని మర్యాదలుంటాయి, 8. ఏది వక్రత? ఏది స్పష్టత, 9. ...శిరసి మాలిఖ! మాలిఖ! మాలిఖ, 10. "నేను"లు లెక్కపెట్టడం మానండి? 11. భాషను శాసించడం ఎవరితరం? 12. తెలుగు స్పెషలిస్టుల మంచి తెలుగును 'బ్రోచే' వారెవరు? అనే పన్నెండు వ్యాసాలు వున్నాయి.

మూడో భాగంలో 1. ప్రితీష్ నందీ ఆంగ్ల కవితలకు త్రిపురనేని శ్రీనివాస్ అను సృజన, 2.భారతీయాంగ్ల కవితలకు బేతవోలు రామబ్రహ్మం - పునస్సృజన అనే రెండు వ్యాసాలు వున్నాయి.

మొత్తం ఈగ్రంథంలో ఇరవైఏడు వ్యాసాలు వున్నాయి. ఈ వ్యాసాల్లో చేరాగారు భాషాశాస్త్రానికి సంబంధించిన అనేక విషయాలు చాలా విపులంగా చర్చించారు. తెలుగు భాషకు జరుగుతున్న అనర్థంగూర్చి ఆవేదన చెందారు. "భాషా ప్రయోగ భేదాలు తెలుసుకోగోరే వారికి అంటే పరిశోధక విద్యార్థులూ, భాషా సాహిత్యాభిమానులూ అందరూ చదివి, కార్యాచరణకై ఆలోచించడానికి ఈ పుస్తకం ఒక ప్రేరణ".

"ప్రక్రియను బట్టి భాష, అభివ్యక్తి మారతాయనడానికి "చేరా"గారే మంచి తార్కాణమని ఈ వ్యాసాలు చదివితే అర్థమవుతుంది. భాషకూ సాహిత్యానికీ, భాషకూ సామాజికాంశాలకూ, భాషకూ రాజకీయాలకూ, ఉన్న సంబంధాలను విశ్లేషించడం, ప్రధానంగా భాషను సైద్ధాంతిక దృష్టితోనే కాక, ప్రధానంగా ప్రాయోగిక

దృష్టితో వివేచించడం, ఈ పుస్తకాన్ని సాహిత్యాభిమానులకు సన్నిహితంచేసే లక్షణాలు. వాదనలేవనెత్తినా, వివాదంలో తలదూర్చినా "చేరా"గారు ఎప్పటికీ స్నేహ్యలేవని, ఆయన విమర్శలో ఎంత ఖచ్చితత్వం ఉన్నా అంతమార్దవమూ ఉంటుందని ఈ పుస్తకం చదివితే తెలుస్తుంది".

'భాషాంతరంగం" (2001) గ్రంథాన్ని తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించింది. ఆచార్య రావుగారు వివిధ సందర్భాల్లో చేసిన ప్రసంగాలు నుండి కొన్ని, రాసిన వ్యాసాలనుంచి కొన్ని ఎంపికచేసి కూర్చిన సంపుటి ఈగ్రంథం. ఈ వ్యాసాలన్నీ భాషా విషయకమైనవే. 1. భాష; వ్యాకరణం, నిఘంటువు - సిద్ధాంతం, 2. నేటి తెలుగు, వర్ణంనుంచి వాక్యంవరకు, 3. మాట్లాడే భాష, రాసే భాష ఒకటేనా? అవును/కాదు, 4. క్రియాస్తినాస్తి విచికిత్స, 5. ఇరవయ్యో శతాబ్దంలో తెలుగు భాషాపరిణామం, 6. భాషాశాస్త్రం - సాంకేతిక పదనిర్మాణం, 7. కవిత్వ భాష, 8. అనువాద పద్ధతులు - ఆచరణ సమస్యలు, 9. భాషా సాహిత్యాల తాత్త్విక భూమిక మొదలైన తొమ్మిది వ్యాసాలున్నాయి. "భాషాంతరంగం" గ్రంథం భాషపట్ల మన అవగాహనను సులభ పరవ పద్ధతిలో పెంపొందిస్తూనే, భాషను గురించిన జిజ్ఞాసను పెంచుతుంది.

"భాషా పరివేషం" (2003) అనే సంపుటిలో యాభై మూడు వ్యాసాలు చోటుచేసుకున్నాయి. ఇందులో ఆధునిక ప్రమాణ భాషా స్వరూపం - రచనకు కొన్ని సూచనలు, వ్యాకరణ శ్లేష - సందేహాలకు సమాధానాలు, భాషాశైలి - రచనా భేదాలు, తెలుగు - కన్నడ లిపుల ఏకీకరణ, ప్రమాణీకరణ అంటే ఏమిటి? వ్యావహారిక భాషా వికాసం, వ్యాకరణాలంటే భయమెందుకు?, తెలుగు పరిశోధనకు జబ్బు చేసింది పరిశోధకుడికి వేయి కళ్ళు కావాలి, వేమన పరిశోధనలో మరోమైలురాయి మొదలైనవి చోటుచేసుకున్నాయి. ఈ వ్యాసాలు వివిధ పత్రికల్లోనూ, సంచికల్లోనూ ప్రచురించబడ్డాయి.

"నా రచనలన్నిటిలో భాషాతత్త్వ పరిశీలన ప్రభావం కాస్తో కూస్తో ఉంటుంది. ఆ ప్రభావం పోల్చుకోదగినంతగా కనిపించే వ్యాసాలను "భాషాపరివేషం" అనే పేరుతో

పంకలిస్తున్నాము. ఈ వ్యాపాల్లో కొన్ని బరువైనవీ, మరిన్ని తేలికైనవి. కొన్ని ఆహ్లాదపరంగా ఉన్నాయి. మరికొన్ని కొందరికి చిర్రెత్తించవచ్చు. వివాదాస్పద వ్యాపాలను పునర్ముద్రించడం ఎందుకని ఇన్నాళ్లూ పస్తాయించాము. అయితే ఈ వివాదాల్లో అక్కడక్కడా కొంచెం చురుకుపాలు ఎక్కువయినా మర్యాదాతిక్రమణం జరగలేదు. అన్నీ విద్యా వివాదాలే" అని చేరాగారు అన్నారు.

"చేరా"గా అందరికీ సుపరిచితులైన ఆచార్య చేకూరి రామారావుగారు దాదాపు ఐదు దశాబ్దాలుగా సాగించిన బహుముఖీన కృషి అనన్య సామాన్యం. ఆధునిక కాలంలో భాషాధ్యయనానికీ, భాషాపరిశోధనకీ "చేరా" పర్యాయపదంగానే మనకు కన్పిస్తారు. భాషాశాస్త్రంలో వీరు చేసిన కృషి గొప్పది. భాషాశాస్త్రంలో చెరగని ముద్ర "చేరా".

12

ప్రఖ్యాత భాషాశాస్త్రవేత్త ఆచార్య లకంసాని చక్రధరరావు

ఆచార్య లకంసాని చక్రధరరావుగారు 3-7-1939లో పశ్చిమ గోదావరి జిల్లా, ఉంద్రాజవరం మండలం, చివటం గ్రామంలో మాతామహుల ఇంట రైతుకుటుంబంలో సుబ్బాయమ్మ లకంసాని సత్యనారాయణమూర్తి పుణ్య దంపతులకు జన్మించారు. వీరి పాఠశాల విద్యాభ్యాసం ప్రసిద్ధమైన తణుకులోనే సాగింది. తణుకు బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలలో శ్రీ కర్రి పుల్లయ్య నాయుడుగారు ప్రధానోపాధ్యాయులుగా వున్న కాలంలో ఎస్. ఎస్. ఎల్. సి. (11వ తరగతి) వరకు చదివారు.

ఫిఫ్త్ ఫారమ్ (10వ తరగతి) నాటికే తెలుగు ఛందస్సును పూర్తిగా అధ్యయనం చేసి పద్యాల్ని రాయటం మొదలుపెట్టారు. "కందం రాస్తేనే కాని కవి కాడు" అనే నానుడి తెలుగులో వుంది. 15 ఏళ్ళ వయస్సులోనే మొట్టమొదట కంద పద్యాన్ని అందంగా వీరు రాశారు.

ఆచార్య లకంసాని చక్రధరరావుగారు 16వ సంవత్సరంలో ఉన్నత పాఠశాలలో చివరి సంవత్సరం (1955) ఎస్. ఎస్. ఎల్. సి. లో వుండగా డాక్టర్ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ మేనేజింగ్ డైరక్టర్ ఆంధ్రాషుగర్స్ గారికి ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో మంత్రి కళావెంకట్రావుగారి సమక్షంలో నవపద్యరత్నాల్ని సమర్పించారు.

హైస్కూల్ విద్యార్థిగా వున్నప్పుడే చక్రధరరావు తణుకులో వున్న కేశవస్వామిమీద భక్తితో కేశవ శతకాన్ని రాశారు. ఇది శార్దూలమత్తేభ వృత్తాలతో కూడిన 100 పద్యాల శతకం. ఈ శతకం 1956లో రాయబడినప్పటికీ 1957లో ప్రచురించబడింది.

"కేశవ శతకం"లో ప్రతిభా వ్యుత్పత్తులకు కావలసిన ప్రార్ధన భక్తి రస విజృంభితమై వికసించటమే కాకుండా ఇతర భక్తులకు భాషా జిజ్ఞాసువులకు ఈ శతకం భక్తి భావాన్ని శబ్దశక్తిని ప్రసాదించేదిగా వుంది. చక్రధరరావుగారు కేశవ శతకాన్ని 1960లో ఆచార్య గంటిజోగి సోమయాజిగార్కి బహూకరించగా, కవిత్వాన్ని విరమించి, పాండిత్యాన్ని సంపాదించుకోవలసిందిగా సలహా ఇచ్చారు. ఆ సలహాను వీరు పాటించారు.

ఇంటర్మీడియట్‌లో ఎమ్.పి.సి. గ్రూపును తీసుకొని పశ్చిమ గోదావరి భీమవరం (నేటి డి.ఎన్.ఆర్) కళాశాలలో చదివి ఉత్తీర్ణులయ్యారు (1956-58) తర్వాత రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో స్పెషల్ తెలుగులో చేరి (1958-60) ఆంధ్రాయూనివర్సిటీ ఫస్టుగా వచ్చి, శ్రీజయంతి రామయ్య పంతులు గోల్డ్‌మెడల్‌ను పొందారు. ఆ కాలంలోనే భారతీయ విద్యాభవన్‌నుండి 'కోవిద' సంస్కృత పట్టాను పొందారు. 1960-62 సంవత్సరంలో ఆంధ్రాయూనివర్సిటీలో ఎమ్.ఏ.ను ప్రవేశపెట్టారు. అంతకుపూర్వం బి.ఏ. (ఆనర్స్) మాత్రమే వుండేది. వీరు ఎమ్.ఏ. (తెలుగు) ప్రథమశ్రేణిలో పాసై ఆచార్య గంటిజోగి సోమయాజిగారివద్ద "తెలుగు సాహిత్య శాసనాల్లోని ఉర్దూ మరాఠీ పదాలు" (1800 వరకు) అనే అంశంపై పరిశోధన చేశారు. ఆచార్య సోమయాజిగారు 1963లో పదవీ విరమణ కావించగా ఆచార్య కాకర్ల వేంకట వరసింహంగారి దగ్గర పరిశోధనలో కొనసాగి 1967లో పిఎచ్.డి. పట్టాను ఆంధ్ర విశ్వ కళాపరిషత్తునుండి పొందారు. తర్వాత 1967లో వీరికి యు.జి.సి. ఎస్.ఆర్.ఎఫ్ "సంస్కృతంలోని ద్రావిడ భాషా పదాలు" అనే పరిశోధనాంశానికిగాను

లభించింది. ఆర్ట్స్‌లో యు.జి.సి. సీనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ పొందినవారిలో వీరే ప్రప్రథములు. వీరు 10 భాషాశాస్త్ర వ్యాసాల్ని వివిధ పత్రికల్లో ప్రకటించారు. వీటిని "భాషా శాస్త్ర వ్యాసములు" అనే పేరుతో 1968లో ప్రచురించి నిర్వాహక ఉపకులపతులు డాక్టర్ పిన్నమనేని నరసింహారావుగారికి అంకితం ఇచ్చారు.

"చక్రధరరావు సంస్కృతాంధ్రాంగ్లములందు మంచి పాండిత్యమును హిందీ ఉర్దూ మొదలగు భాషలతో విశేష పరిచయమును సంపాదించియున్నాడు. ఈ గ్రంథము అటు విద్యార్థులను ఇటు పండితులను గూడ ఆకర్షింపగలదని ఆశింతును" అని ఆచార్య కాకర్ల వేంకటరామ నరసింహంగారు 'ఆమోదము' లో తెలపగా, 'ఆముఖము'లో ఆచార్య దొణప్పగారు "చక్రధరరావు పది వ్యాసాలు శాస్త్ర విద్యార్థులకును తత్త్వజిజ్ఞాసువులకును బహూపయోగకారులు కాగలవని నా నమ్మకము" అని "భాషాశాస్త్ర వ్యాసములు" అనే గ్రంధాన్ని ప్రశంసించారు. "ప్రాచీన తమ ద్రావిడ భాష" అనేది దీనిలోని మొదటి వ్యాసం. కొందరు తమిళం ప్రాచీన తమ ద్రావిడ భాష అని భావించగా శ్రీ కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు 'తెలుగు' నే ప్రాచీనతమంగా తెలిపారు. ఈ అభిప్రాయాలు సరికావని ప్రతి ద్రావిడ భాషలోనూ కొన్ని మూల ద్రావిడ భాషా లక్షణాలుంటాయని ద్రావిడ భాషలన్నీ సోదర భాషలని ఏ ద్రావిడ భాషకూ అగ్రత్వాన్ని అంటగట్టనవసరం లేదని ఆచార్య చక్రధరరావుగారు ఇందులో సోదాహరణంగా నిరూపించారు. "ద్రావిడ భాషా కుటుంబమున తెలుగు స్థానము" అనే వ్యాసం ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారి Verbal bases అనే సిద్ధాంత వ్యాస గ్రంథంలోని 'The p ace of telugu 'n the Drav dıam famıl es అనే వ్యాసానికి అనువాదం. తెలుగు ద్రావిడ భాషా ఉప కుటుంబాల్లో మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందింది అని దీనిలో నిరూపించబడింది. "ధ్వనుల మార్పులు" నాలుగో వ్యాసం. దీనిలో వర్ణ సమీకరణం, వర్ణ విభేదం, అనునాసిక్యం, శ్వాసత-నాదత, సామ్యం, లోపదీర్ఘతలు మొదలైన ధ్వనుల మార్పులు సోదాహరణంగా నిరూపించబడ్డాయి. "ధ్వని సూత్రములు - అపవాదములు" అనే

వ్యాసం ఐదవది. ఈ వ్యాసంలో ధ్వని సూత్రాలకు అపవాదాలు లేవని నిరూపించారు. గ్రిమ్, గ్రాస్‌మన్ 'లా' లతో పాటు ద్రావిడ భాషల్లోని తాలవ్యీకరణ సూత్రాన్ని వీరు వివరించారు. మూల ద్రావిడ భాషలోని కకారం తాలవ్యాచ్చులకు పూర్వం వున్నప్పుడు ఆంధ్ర తమిళ వ్యవహర్తల ప్రాంతంలో చకారంగా క్రీ.పూ. 300 సంవత్సర ప్రాంతంలో మారిందని సోదాహరణంగా నిరూపించి తాలవ్యీకరణ సూత్రానికి పరిపూర్ణతను చక్రధరరావుగారు కల్పించారు. ఆర్య భాష ఐన వైదిక సంస్కృతం స్వర ప్రధానంకాగా, ద్రావిడ భాషలన్నీ 'ఊనిక 'ప్రధానాలని 'స్వరము-ఊనిక" అనే ఆరో వ్యాసంలో తెలిపారు.

'అన్యదేశ్యము - వికృతి వివేకము' వ్యాసంలో అన్యదేశ్య స్వరూపాన్ని తెలిపి వికృతి వివేక కాల నిర్ణయాన్ని చేశారు. "హిందూ-తెలుగు" వ్యాసంలో కేంద్ర ప్రభుత్వం వారి "భారతీయ భాషల్లోని హిందీ సమాన పదాల పథకం" (1958) లోని లోటుపాట్లను విశదీకరించారు. "హిందూ శబ్దము సంస్కృతమా?" అనే వ్యాసంలో 'హిందూ' పదం సంస్కృతం కాదనీ దీనికి వేదాల్లోకానీ, సంస్కృత భారత రామాయణ, భాగవత గ్రంథాల్లోకానీ మరెక్కడా కానీ ప్రయోగం లేదని 'హిందూ' పదం "పారసీ" పదమని వీరు నిరూపించారు. చివరి వ్యాసమైన "భాషాశాస్త్రము-సారస్వతము" లో భాషాశాస్త్రం సాహిత్యాన్ని అర్థం చేసుకోవటానికి ఏ విధంగా వుపయోగపడుతుందో తెలిపారు. ఈ పదివ్యాసాలు పలువురి ప్రశంసల్ని అందుకున్నాయి.

నన్నయమండి వీరేశలింగంగారి వరకు కల 50మంది కవుల కవితల్ని "కవితా సంకలనం"గా ఆచార్య చక్రధరరావుగారు రూపొందించి ఆంధ్ర విశ్వకళా పరిషత్తు ద్వారా 1977 లో ప్రకటించారు. వీరు 'దేశికవిత' ను రచించగా ఆంధ్రాయూనివర్సిటీ స్వర్ణోత్సవ సందర్భంగా ఈ లఘు గ్రంథం ప్రకటించబడింది. "దేశికవిత"ను నిర్వచించి సోదాహరణంగా వివరించారు. భాష, ఛందస్సు, ఇతివృత్తం

దేశీయంగా వుండాలనేది దేశి కవిత ప్రధాన లక్షణాలు అని వీరు విశదపరిచారు.

ఎలకూచిబాలసరస్వతి ప్రణీతమైన "చంద్రికా పరిణయము"లోని "జూపల్లి పద్మనాయకుల చరిత్ర"ను అప్పారాయ గ్రంథమాల ఉపాధ్యక్షులైన చక్రధరరావుగారు పరిష్కరించగా 1980లో అప్పారాయ గ్రంథమాలవారు ప్రచురించారు.

పోతన రాసిన "భోగినీ దండకము" ను 1980లో ఆచార్య లకంసాని చక్రధరరావుగారి యథాస్థిత దండాన్వయ సహితంగా అప్పారాయ గ్రంథమాల, నూజివీడువారు ప్రచురించారు. యథాస్థిత దండాన్వయమనేది చక్రధరరావుగారి స్వకపోలకల్పిత ప్రక్రియ. ఇందులో దండకంలోని పదక్రమం తప్పకుండా అర్థం వుంటుంది. ఈ గ్రంథముద్రణకు కారకులు బొబ్బిలి కుమారరాజారావు వేంకట గోపాలకృష్ణ రంగారావుగారు, ప్రేరకులు శ్రీ యమ్.ఆర్. అప్పారావుగారు.

1978లో తెలుగు అకాడమీవారు ప్రచురించిన "ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు" తయారీలో ఆచార్య చక్రధరరావుగారికి ప్రముఖ స్థానముంది.

శ్రీ టి. సుబ్బిరామిరెడ్డి కళాపీఠంద్వారా ప్రచురించబడ్డ "సాహితీ సమారాధన" చక్రధరరావుగారి సంపాదకత్వంలో 1987లో ప్రచురించబడింది.

ఆచార్య లకంసాని చక్రధరరావుగారి పర్యవేక్షణలో 29 పిఎచ్.డి. పట్టాలు, 11 ఎమ్.ఫిల్. పట్టాలు బహుకరించబడ్డాయి. వీరి పర్యవేక్షణలో ముగ్గురు పోస్ట్ డాక్టరల్ పరిశోధన చేశారు.

వీరి భాషాశాస్త్ర వ్యాసాల్లోని 10 వ్యాసాలే కాకుండా ఇంకా వివిధ పత్రికల్లో సంచికల్లో, 41 పరిశోధక వ్యాసాలు ప్రచురించారు. ఆచార్య చక్రధరరావుగారు ఇప్పటివరకు 55 ఆకాశవాణి భాషణలు కావించారు, వీరు 30 జాతీయ అంతర్జాతీయ సమావేశాల్లో పాల్గొని పరిశోధక పత్రాల్ని సమర్పించారు.

ఆచార్య చక్రధరరావుగారు 1985 కాలంనుండి 1988 వరకు ఆంధ్రాయూనివర్సిటీ తెలుగుశాఖాధ్యక్షులుగామూ 1989 నుండి 1992 వరకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మెన్‌గానూ సమర్థంగా వ్యవహరించారు. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో అకడెమిక్ సెనెట్ సభ్యులుగా 1993 నుండి నేటివరకు వున్నారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో స్కూల్ ఆఫ్ హ్యూమానిటీ ప్‌బోర్డ్ సభ్యులుగా 1997 నుండి 2002 వరకు వ్యవహరించారు.

ఆచార్య చక్రధరరావుగారి బృహద్రచన 'తెలుగు వ్యుత్పత్తి కోశం'. ప్రపంచ నిఘంటు నిర్మాణ చరిత్రలో మొట్టమొదట వ్యుత్పత్తి కోశాలే రూపొందాయి. క్రీ.పూ. 6వ శతాబ్దికి చెందిన యాస్కాచార్యులు వ్యుత్పత్తుల ప్రాశస్త్యాన్ని ఆవశ్యకతను వివరించారు. వ్యుత్పత్తి విహీన పదం లేదని వారు విశదీకరించారు. ప్రపంచంలో వారి "నిరుక్తమే" అత్యంత ప్రాచీన కోశం. భాషల్లోని పదాలకు వాస్తవ వివరణ ఇవ్వటమే వ్యుత్పత్తి కోశాల ప్రయోజనం. సంస్కృతభాషలోని పదాలకూ ఆంగ్లభాషా పదాలకూ ఆయా భాషా కోశాల ద్వారా వ్యుత్పత్తులు ప్రదర్శించబడ్డాయి.

విశాఖపట్నం ప్రప్రథమ మేయర్ శ్రీ ఎన్.ఎస్.ఎన్.రెడ్డిగారు తమ 57వ జన్మదిన సందర్భంగా ఆచార్య చక్రధరరావుగారిని తెలుగు వ్యుత్పత్తి కోశ కృషికిగామూ 30-3-1986న సన్మానించారు.

పశ్చిమగోదావరి పెనుగొండ ఎస్.వి.కె.పి. డిగ్రీ కళాశాల యాజమాన్యంవారు, ప్రిన్సిపాలు తమ్మయగారు 22-3-1988న ఆచార్య లకంసాని చక్రధరరావుగారి భాషా కృషికిగామూ సన్మానించి సత్కరించారు.

డాక్టర్ టి.సుబ్బిరామిరెడ్డి ఎమ్.పి.గారి జన్మదిన సందర్భంగా 17-9-1998న విశాఖపట్నం కళాభారతిలో సిటిజెన్స్ కమిటీ విశాఖపట్నంవారు ఆచార్య చక్రధరరావుగారిని సన్మానించారు.

శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా 16-11-2000వ డాక్టర్ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్‌గారు ఆచార్య లకంసాని చక్రధరరావుగారిని ఘనంగా సన్మానించారు.

తెలుగు భాషా పదాలకు వ్యుత్పత్తులు లేవని 1950 వరకు చాలామంది భావించేవారు. ఆచార్య గంటిజోగి సోమయాజి (1900-87), ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గార్ల కృషి ఫలితంగా అప్పటి వి.సి. డాక్టర్ వి.ఎస్.కృష్ణ బి.ఏ.(ఆనర్స్) ఆక్స్‌ఫర్డ్, పిఎచ్.డి.(వియన్నా) గారి ప్రోత్సాహంతో 1957లో తెలుగు వ్యుత్పత్తి కోశపథకం ప్రారంభించబడింది. తెలుగు పదాలకు వ్యుత్పత్తుల్ని ప్రదర్శించటమే ఈ పథక ముఖ్య ఉద్దేశం. ఈ పథకం 1962లో ఆగిపోయి తిరిగి 1970లో ప్రారంభించబడి ఆచార్య దొణప్పగారి ప్రధాన సంపాదకత్వంలో 1976 వరకు కొనసాగింది తర్వాత వారు నాగార్జున విశ్వవిద్యాలయానికి బదిలీకాగా డాక్టర్ లకంసాని చక్రధరరావుగారు డైరెక్టర్, ప్రధాన సంపాదకులుగా 1-6-1976లో పదవీ బాధ్యతలను చేపట్టి, ఫిబ్రవరి 1991 నాటికి 1,08,330 పదాలతో కూడిన "తెలుగు వ్యుత్పత్తి కోశం"ను 8 సంపుటాల్లో ప్రకటించారు. ఆంధ్రా యూనివర్సిటీవారి సాటిలేని మేటి ప్రచురణ ఇది. ఈ నిఘంటువు ప్రథమ సంపుటాన్ని భారత ప్రభుత్వ కేంద్ర విద్యా శాఖామాత్యులు డాక్టర్ పి.సి.చందర్‌గారు ఆంధ్ర విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సందర్భంగా 10-7-78న ఆవిష్కరించారు. ఈ కోశంలో గ్రాంథిక రూపాలేకాక వ్యావహారిక శబ్దరూపాలు కూడా వున్నాయి. అన్ని పదాలకు వ్యుత్పత్తులు ప్రదర్శించబడ్డాయి.

"తెలుగు వ్యుత్పత్తి" కోశంలో తెలుగు పదాలేకాక తద్భవాలకు, అన్యదేశ్యాలకు వున్న వ్యుత్పత్తులు తెలుపబడ్డాయి. సంస్కృత ప్రాకృత హిందీ ఉర్దూ ఆంగ్ల భాషా పాండిత్యం చక్రధరరావుగారి "తెలుగు వ్యుత్పత్తి కోశం"లో కన్పిస్తుంది.

"తెలుగు వ్యుత్పత్తి కోశం"లో అర్థ విపరిణామం పొందని సంస్కృత సమాలు లేవు. ఈ శబ్ద రాశి సంఖ్య రమారమి 50,000. ఈ సంఖ్యను ఉపేక్షించలేము. అగ్ని, అనిలము, కాలము, ఛత్రము, తరువు, పయస్సు, విద్య, హలము మొదలైన సంస్కృత సమపదాలకు ఈ కోశంలో స్థానం లభించితేనే ఇది సమగ్రమవుతుంది. ఈ లోపాన్ని గుర్తించిన ఆచార్య లకంసాని చక్రధరరావుగారు "తెలుగు సంస్కృత సమవ్యుత్పత్తి కోశ పథక ప్రణాళిక"ను ప్రతిపాదించగా దాన్ని డాక్టర్ మద్ది గోపాలకృష్ణారెడ్డిగారు ఆమోదించగా, పదవీ విరమణ కావించినప్పటికీ ఈ పథకాన్ని పూర్తి చేయవలసిందిగా ఆచార్య రొక్కం రాధాకృష్ణగారు ఆజ్ఞాపించగా నెలకు ఒక రూపాయ జీతంతో ప్రస్తుతం వీరు తెలుగు సంస్కృత సమవ్యుత్పత్తి కోశ కార్యక్రమంలో నిమగ్నులై నిరంతర కృషి కావిస్తున్నారు.

13

సుప్రసిద్ధ నామవిజ్ఞాన శాస్త్రవేత్త ఆచార్య యార్లగడ్డ బాలగంగాధరరావు

ఆచార్య యార్లగడ్డ బాలగంగాధరరావు అంటే "నామవిజ్ఞానశాస్త్రం", "నామవిజ్ఞానశాస్త్రం" అంటే ఆచార్య యార్లగడ్డ బాలగంగాధరరావు అనే మాట నేడు ఆంధ్రలోకంలో స్థిరపడింది. "భాషాశాస్త్రం" పై విశేషమైన కృషి గావిస్తున్న ప్రముఖపరిశోధకుల్లో ఆచార్య యార్లగడ్డ వారు ఒకరు. రావుగారి అభిమాన విషయం "నామవిజ్ఞానం" (Onomastics). "నామవిజ్ఞానం" కేవలం పరిశోధనలకే పరిమితం అయిన స్థితిలో, దానికి పాఠ్యప్రణాళికను తయారుచేసి విశ్వవిద్యాలయ స్థాయిలో ఐచ్ఛిక పాఠ్యాంశంగా ప్రవేశపెట్టి, బోధించి, దేశవిదేశ భాషాశాస్త్రజ్ఞుల మన్ననల్ని, ప్రశంసల్ని పొందిన ఘనుడు ఈ ఆచార్యుడు.

బోధనాంశాలపై విశేషమైన కృషిచేసి, వాటి పరిధిని విస్తృతపరచడం ఒక ఎత్తు అయితే, అప్పటికి మొదలు పరిచయమేలేని నూతన విషయాన్ని లోతుగా పరిశోధించి, ఆ పరిశోధనా ఫలితాల ఆధారంగా దానికి శాస్త్రీయతను సంతరించి, పాఠ్యాంశ ప్రతిపత్తిని చేకూర్చడం మరోఎత్తు. రావుగారికి భాషా శాస్త్రంపై ఎంత అభినివేశం వుందో, సాహిత్య విషయాలపై కూడా అంత లోతైన అవగాహన వుంది. అంతేకాదు సాధారణంగా విద్యావేత్తలు, పరిశోధకులు, తమతమ వ్యాసంగాలకే పరిమితం కావడం కద్దు. కాని బాలగంగాధరరావుగారు అలాకాదు. సమకాలీన రాజకీయాలపైన, ఇతర సాంఘిక అంశాలపైన కూడా స్పష్టమైన అవగాహన ను పెంపొందించుకున్నారు. సామాజిక భాషాశాస్త్రవేత్త అనేమాట విస్తృతార్థంలో వారిపట్ల పూర్తిగా వర్తిస్తుందని చెప్పవచ్చు.

ఆచార్య యార్లగడ్డవారు 1-7-1940న కృష్ణాజిల్లా ఈడ్పుగల్లులో వారి మాతామహుల ఇంటిలో జన్మించారు. తల్లిదండ్రులు కృష్ణమ్మ, భూషయ్యగారలు.

భూషయ్యగారిది గన్నవరం తాలూకాలోని మదివాడ కాగా, తమ అక్కబావగార్లైన మాణిక్యమ్మ, నాగయ్యగార్లకు సంతానం లేనందున, తమ ఆస్తిని అమ్ముకొని, వారి స్వగ్రామమైన దివి తాలూకాలోని పెదప్రోలు చేరుకొన్నారు. ఇదంతా వీరు జన్మించడానికి పూర్వమే జరిగింది. అలా పెదప్రోలు వారి స్వగ్రామమైంది.

రావుగారి ప్రాధమిక విద్య సమీప గ్రామమైన కప్తానుపాలెంలోని శ్రీరామహిందూ ఎలిమెంటరీ పాఠశాలలో, దాని స్థాపకులైన కృత్తివెంటి సత్యనారాయణమూర్తిగారి పర్యవేక్షణలో జరిగింది. ప్రాధమిక విద్యాస్థాయిలో వీరి తొలి గురువులు పైవారితోపాటు కృత్తివెంటి రామలింగయ్య, మోపిదేవి నారాయణమూర్తి, పరుచూరి వెంకటసుబ్బయ్యగారలు. సభల్లో నిర్భయంగా, జంకుగొంకూ లేకుండా రావుగారికి మాట్లాడడానికి తగు శిక్షణనిచ్చిన వారు మోపిదేవి నారాయాణమూర్తిగారు. సెకండరీ విద్య మోపిదేవి జిల్లా బోర్డు హైస్కూల్‌లోనూ, చల్లపల్లి శ్రీమంతురాజా హైస్కూల్‌లోనూ (ఒక్క సంవత్సరం మాత్రమే) జరిగింది ఇంగ్లీషు గ్రామరు కొంతైనా నేర్చుకోవడం జరిగిందంటే దానికి కారకులు వీరమాచనేని పట్టాభిరామయ్య, పెదప్రోలు వేణుగోపాలకృష్ణమూర్తిగారలని, అలాగే తెలుగుపద్యం చదవడం నేర్చుకొన్నది కావూరి రామకృష్ణయ్య, తుమ్మల శ్రీరాములగార్ల వల్ల జరిగిందని వారు చెప్పుకుంటారు.

1958లో S S L C పాసైనవీరు, బందరు హిందూ కళాశాలలో P U C లో చేరినా, ఆ పరీక్ష పాస్ కాలేదు. తర్వాత 1960-62లో, బేసిక్ టీచర్ ట్రైనింగ్ (S P Basic Training School, Purushottomapatnam) పాసై, తాము చదువుకున్న చల్లపల్లి శ్రీమంతురాజా హైస్కూల్లో రెండేళ్ళు పనిచేసి, ఆతర్వాత కృష్ణా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో 1974 వరకు పని చేశారు. అయితే వాస్తవానికి పనిచేసింది 1969 వరకే. మిగిలిన కాలమంతా సెలవులోనే వున్నారు. తాడంకి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కాలంలో పి.యు.సి. (1966) బి.ఎ. (1969) పరీక్షలు (తెలుగు, ఇంగ్లీషు, చరిత్రలు అభిమాన పాఠ్యాంశాలుగా) పాసైనారు. ఇక్కడ పనిచేస్తున్న కాలంలోనే, అదే పాఠశాలలో ప్రథమశ్రేణి పండితులుగా పనిచేస్తున్న

జోస్యుల సూర్యనారాయణమూర్తిగారితో పరిచయం కలిగింది. బి.ఎ.కు సంబంధించిన తెలుగు పాఠ్యాంశాలు, ముఖ్యంగా బాలవ్యాకరణం, అలంకారాలు మున్నగు శాస్త్రగ్రంథాలు వీరివద్దనే చెప్పించుకున్నారు.

ఉద్యోగ బాధ్యతలకు సెలవుపెట్టి ఆంధ్ర విశ్వకళాపరిషత్తు తెలుగుశాఖలో చేరి (1969-71) M.A. పరీక్ష ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనారు. పిదప కొద్దికాలం ఉద్యోగ విధుల్లో చేరినా, ఆవెంటనే, తెలుగు వ్యుత్పత్తిపదకోశ నిర్మాణ సంస్థలో (1972 ఫిబ్రవరి) జూనియర్ రీసెర్చి అసిస్టెంట్‌గా చేరారు. అప్పుడు దాని పర్యవేక్షకులు ఆచార్య తూమాటి దొణప్పగారు. వీరివద్దనే "అనంతపురంజిల్లా గ్రామనామాలు" అనే అంశంపై పిహెచ్.డి. చేశారు. 1974 నవంబర్‌లో అసోసియేట్ లెక్చరరుగా నియమించబడ్డారు. అప్పట్లో M A విద్యార్థులకు మాండలిక విజ్ఞానం, భాషాచరిత్రలు బోధించడంతోపాటు, విస్కాన్సిన్ యూనివర్శిటీ విద్యార్థులకు తెలుగు బోధించారు. 1975లో లెక్చరర్‌గా నియమించబడ్డారు. 1976లో గుంటూరులోని పి.జి.సెంటర్, నాగార్జున విశ్వవిద్యాలయంగా రూపొందిన వేళ, కోరి అక్కడకు బదిలీ చేయించుకున్నారు. క్రమంగా పిహెచ్.డి. పట్టాని పొందడం, రీడర్‌గా, ప్రొఫెసర్‌గా పదోన్నతులు పొంది, 30-6-2000న పదవీ విరమణ చేశారు. కొంతకాలం ఆంధ్రవిశ్వ విద్యాలయం తెలుగుశాఖలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేసారు.

ఆచార్య బాలగంగాధరరావు గారి వద్ద 24 మంది విద్యార్థులు పిహెచ్.డి. పట్టాల్ని, 12మంది ఎం.ఫిల్ డిగ్రీల్ని పొందారు బాలగంగాధరరావు అనగానే, "నామవిజ్ఞానశాస్త్రం" మనకు గుర్తుకువస్తుంది. కాని వారు కావ్యాలు, నాటకాలు, వ్యాకరణం, ఇతర సామాజికాంశాలకు చెందిన పరిశోధక విద్యార్థులకు కూడా పరిశోధన విషయమై మార్గదర్శకత్వం వహించారు. చరిత్ర, సోషియాలజీ అంశాలకు చెందిన పరిశోధక విద్యార్థులకుకూడా సహ పర్యవేక్షక నిర్దేశకులుగా వ్యవహరించారు. వారి పర్యవేక్షణలో కాన్ఫరెన్సులు, సెమినార్లు నిర్వహించబడ్డాయి. అందులో మూడు జాతీయస్థాయి సదస్సులు (గ్రామనామాలు, ఇంటిపేర్లు) జరిగాయి. విశ్వనాథ జాషువాల శత జయంత్యుత్సవాలు ఘనంగా వీరు జరిపించారు. ఇవన్నీ విశ్వ విద్యాలయం ప్రాంగణంలో జరిగినవి. వీరు పోతన, నన్నయలపై సెమినార్లు

మంగళగిరి లోనూ, అన్నమాచార్య, గ్రామదేవతలపై సెమినార్లు వారి స్వగ్రామంలోనూ, చాలా ఘనంగా జరిపించారు.

రావుగారు కావ్యరెమ్సలు, సదస్సులు జరపడమేకాక, అలాంటి వాటికి హాజరై అనేక ఉత్తమ పరిశోధనా పత్రాలు సమర్పించారు. సభల్లో, సమావేశాల్లో భాషా సాహిత్యాది విషయాలపై అనేక ప్రసంగాలు చేశారు. రావుగారు ఆకాశవాణి, దూరదర్శన్ కార్యక్రమాల్లో అనేక ఉపన్యాసాలు ఇచ్చారు. రావుగారు రాసిన వ్యాసాలు ప్రముఖ పత్రికల్లో ప్రచురించ బడ్డాయి. మరెన్నో వ్యాసాలు ప్రత్యేక సంచికల్లో ముద్రించ బడ్డాయి. "తెలుగు" పత్రిక సంపాదక మండలి సభ్యులుగా కొంతకాలం వ్యవహరించారు. ప్రస్తుతం "కనకదుర్గప్రభ" గౌరవ సంపాదకులుగా వున్నారు.

ఆకాశవాణి (విజయవాడ)లో పద్దెనిమిది వారాలపాటు శ్రీనాథుని "హరవిలాసం" కావ్యపఠనం చేశారు. "వేయి వసంతాల తెలుగు" (సిద్ధార్థ కళాశాల, విజయవాడ), "దివి సాంస్కృతిక వైభవం" (అవనిగడ్డ) ఉత్సవాలకు వీరు రూపకల్పన చేసి సారథ్యం వహించారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాలంలో యు.జి.సి వారి ఆర్థిక సహకారంతో ఒక మేజరు ప్రాజెక్టు, ఒక మైనరు ప్రాజెక్టు కార్యక్రమాల్ని నిర్వహించారు. వివిధ కావ్యపాఠాల్ని పరిచూసుకొనే నిమిత్తం తంజావూరు సరస్వతిమహల్ గ్రంథాలయాన్ని ఆరుసార్లు సందర్శించారు. 'హేమాబ్జనాయికా స్వయంవరం' (మన్నారుదేవకృతి)లో చెప్పిన దేవి ఆభరణాల్ని చూసే నిమిత్తం ముమ్మారు మన్నారుగుడి వెళ్ళారు. అలా పరిశోధనల నిమిత్తం దారాపురం, తిరువయ్యారు, మధుర ప్రాంతాల్ని సందర్శించారు.

(1) ఒక ఊరి కథ (2) ఇంటిపేర్లు (3) మాట-మర్మం (4) అక్షర యజ్ఞం (5) నామ విజ్ఞానం (6) మన్నెసుల్తాన్ రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయుడు మొదలైనవి రావుగారి రచనలు.

ఇందులో "ఒక ఊరికథ" (1995), "ఇంటిపేర్లు"(2001) అనేవి పుస్తకరూపంలో రావడానికి పూర్వం ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రికలో ధారావాహికంగా

వెలువడ్డాయి. అయితే వాటిలో వెలువడినవాటికి మరిన్ని విషయాలు, విశేషాలు చేర్చి ప్రచురించారు. ఒక గ్రామనామాన్ని, ఒక ఇంటిపేరును గూర్చి వారు చేసిన విశ్లేషణ వల్ల పాఠకుడు అలాంటి మరిన్ని గ్రామనామాలు, ఇంటిపేర్లను అవగాహన చేసుకోవడానికి అవకాశముంది. అదీ ఈ పుస్తకాల ప్రత్యేకత.

"మాట-మర్మం" అనే గ్రంథం జూన్ 2000 లో ముద్రించబడింది. ఇది పరిమాణంలో చాలా చిన్న పుస్తకం. అయితే గుణంలో చాల మిన్న. 101 పదాల, పదబంధాల్ని గూర్చి విశ్లేషణాత్మకమైన వివరణ ఇందులో కన్పిస్తుంది. అన్నీ మన సాధారణ వుపయోగంలోనివే. అప్పడాలు-వడియాలు, వదిన-మరదలు, కొడుకు-కోడలు, యోగక్షేమాలు, ఆకాశరామన్న, బ్రహ్మశ్రీ వేదమూర్తులైన ఇద్దెనలు-ఉద్దెనలు, పూర్ణాలు-బూరెలు, ఊహాగానం, బట్టా-పాతా, మొ॥

"అక్షరయజ్ఞం" అనే గ్రంథం ఏప్రిల్ 2001లో ప్రచురించ బడింది.. ఇది నిజంగా అక్షరయజ్ఞమే. ఇందులో 26 వ్యాసాలున్నాయి. నాలుగు వ్యాసాలు సామాజిక సంబంధమైనవి. మిగిలినవి సాహిత్యానికి సంబంధించినవి, సామాజికాంశాల్లో వివాహం తర్వాత స్త్రీల ఇంటిపేర్లు మారాలా, బుద్ధుడు ఆంధ్రుడా అనేవి రెండు వ్యాసాలు. మిగిలిన రెండు గ్రామాలపేర్లను, ఇంటిపేర్లను గూర్చిన పరిచయవ్యాసాలు. స్త్రీల ఇంటిపేర్లు వివాహం తర్వాత మారడం లేదని, ఆప్రక్రియ మనకు ఇటీవలి కాలంలో, అంటే చదువుసంధ్యలు మొదలైనాక, సర్టిఫికేట్లలో నమోదు చేసే విషయంలో మొదట తండ్రి ఇంటి పేరు నమోదై అనంతరం వివాహం తర్వాత అది మారుతోందని భావిస్తున్నామని, నిజానికి స్త్రీకిగాని పురుషునికి గాని వ్యక్తులుగా వివాహానికి ముందు ఇంటి పేరులేదని, ఫలాని వారి సంతానంగా మాత్రమే గుర్తింపుఅని, వివాహానంతరం అంటే వారు కుటుంబీకులైనప్పుడే వారికి ఇంటిపేరు స్థిరీకరింపబడుతోందని, వివాహం తర్వాత స్త్రీకి పుట్టింటితో సంబంధంలేదని, తనదైన ప్రత్యేక కుంటుబానికి అధినేత్రి అవుతోందని అలా భర్త ఇంటిపేరు ఆమెకు సంక్రమిస్తోందని, వాస్తవానికి వివాహకాండతో ఇంటి పేరుకు ప్రాధాన్యంలేదని, గోత్రానికే ప్రాధాన్యమని వివరించారు. మారుతోందనే అపోహకులోనై దాన్ని

వ్యతిరేకిస్తున్న వివాహిత స్త్రీలు తమపేరు చివర భర్తపేరు చేర్చుకోవడం విడ్డూరమని, ఈ ప్రక్రియ ఇతర భాషా ప్రాంతాలనుండి సంక్రమించిందని, దానికి కారణం ఆయా భాషావ్యవహర్తలైన స్త్రీల పేర్ల తర్వాత వుండేవి వారి భర్తలపేర్లనే భ్రమకు గురికావడంఅని, వాస్తవానికి అవి వారి కుంటుంబనామాలేవని (ఇంటిపేర్లు) స్పష్టంచేశారు. ఇక బుద్ధుని విషయాన్ని చర్చిస్తూ, ఆంధ్రులు ఉత్తరాదివారని, వారు బుద్ధుని బోధనల్ని అనుసరించారనీ, ఆయన నిర్యాణానంతరం దక్షిణాదికి తరలివచ్చారని సోపపత్తికంగా నిరూపించారు.

భారతంలోని కొన్ని కథలపై, ముఖ్యంగా శకుంతలోపాఖ్యానం విషయంలో సాహిత్యలోకంలో దుష్యంతుడు శకుంతలను అన్యాయం చేశాడనే భావన నెలకొందని, అలాంటిదేమీ లేదని నిరూపిస్తూ, మొదలు ఆ కథను అంత సవిస్తరంగా చెప్పడానికిగల కారణాలను విశదీకరించారు. శ్రీనాథకవి సార్వభౌమునికి సంబంధించి ప్రధానమైన వ్యాసాలు ఐదు వున్నాయి. వాటిలో, శ్రీనాథుని జన్మస్థలాన్ని గూర్చి, ఆయన తన భాషను కర్ణాటభాష అనడాన్ని గూర్చి, ఆయన కృతుల వెనుకగల చారిత్రికాంశాల్ని, పద్యవిద్యపై ఆయనకుగల అభిప్రాయాన్ని నిరూపించారు. ఆయన స్వగ్రామం 'పాకల' అని సోపపత్తికంగా నిరూపించారు. కర్ణాటభాష అంటే తెలుగేనని, కృష్ణానదికి పెన్నానదికి మధ్యగల భూభాగాన్ని కర్ణాటకమంటారని, కర్ణాటక సంగీతబాణీ అంటే తెలుగు బాణీఅని, అది త్యాగరాజుస్వామి వారివల్ల ప్రాచుర్యం పొందిందని నిష్కర్ష చేశారు. అలాగే అనంతామాత్యుని స్వగ్రామం పెనుమకూరని నిర్ధారించారు. బాలగంగాధరరావుగారు ఈ గ్రంథంద్వారా ఎన్నో క్రొత్త విషయాల్ని నిర్ధారించి పాఠకలోకంముందుంచారు. సాధారణంగా పండితులు, అటు సాహిత్యానికో, ఇటు భాషాశాస్త్రానికో పరిమితమవుతారు. వీరు అలాకాక రెండింటికీ సమప్రాధాన్యమిచ్చారు.

"నామవిజ్ఞానం" అనే గ్రంథం నవంబర్ 2002లో ముద్రించ బడింది. "నామవిజ్ఞానం" అనేది భారతీయ భాషల్లోనే కాదు, ప్రపంచ భాషల్లోనే ప్రథమ గ్రంథం. ఒక క్రొత్త విషయానికి సార్వప్రణాళిక నిర్దేశించడం సామాన్యమైన విషయంకాదు. అది కూడా కేవలం తన బుద్ధిలో నుండి వచ్చింది. దాని నిరూపణకు

పూర్వగ్రంధాలుకానీ, సమాచారంకానీ లేదు. అలాంటి సందర్భంలో తాము ప్రతిపాదిస్తున్న విషయానికి ప్రామాణికతను సంతరించడంలో దాని వెనుక వారి కృషి ఎంతటిదో, సహృదయులు ఊహించకపోలేరు. కనుకనే ఆ గ్రంధాన్ని సమీక్షించిన వారందరూ దాన్ని వేనోళ్ళ కీర్తించారు.

"వాసిరెడ్డి వెంకటాద్రినాయుని"గారి చరిత్రను 2004లో జరిగిన కృష్ణాపుష్కరాల సందర్భంగా, అమరావతి ఆలయ ఆనువంశిక ధర్మకర్త శ్రీమంతురాజా యార్లగడ్డ హర్షవర్ధన ప్రసాదు గారి అభ్యర్ధనపై రాశారు.

రావుగారు కొండవీటి వాగు (గుంటూరు జిల్లా), పులిచింతల నిర్మాణాల విషయంపై రాసిన వ్యాసాలు సంచలనాన్ని సృష్టించాయి. కొండవీటివాగు ముంపువల్ల ఆ ప్రాంతంలో తీవ్ర నష్టం సంభవించడం పరిపాటి. దాన్ని నివారించడానికి ప్రఖ్యాత ఇంజనీరు కె.ఎల్.రావుగారు, సమీపంలోని సీతానగరం కొండనుతొలిచి, కృష్ణానది దిగువ ప్రవాహంలో దాన్ని కలిపే విధంగా ప్రణాళికను సూచించారు. కాని దాని వల్ల వుపయోగం లేదని, కృష్ణ ఎగువ ప్రవాహానికి, దిగువప్రవాహానికి నదీ గర్భమట్టంలో భేదంలేదని, అందువల్ల నదికి వరదలు వచ్చినప్పుడు ప్రవాహమట్టం సమానమని, ఆకారణంగా వాగునీరు నదిలో కలవదని, అలా అది వుపయోగం లేనిదని, అంతేగాక, సీతానగరం కొండను తొలిస్తే, తెనాలి, రేపల్లె తాలూకాలు నీటిముంపుకుగురై భౌతికంగా ఉనికిని కోల్పోతాయని, శాసనాల ఆధారంగా ప్రామాణికంగా నిరూపించారు. ఆవిధంగా కొన్నికోట్ల రూపాయల వ్యయాన్ని నిరోధించి, దానికి ప్రత్యామ్నాయం దుగ్గిరాలవద్ద తుంగభద్ర పూర్వపు ప్రవాహాన్ని పునరుద్ధరించడమొక్కటే మార్గమని చెప్పారు. దానిపై ప్రభుత్వం ఆపనిని నిలిపివేసింది. అలాగే పులిచింతల రిజర్వాయరుగా వుపయోగపడదని, పైగా దానివల్ల పర్యావరణానికి విపత్తు ఏర్పడుతుందని సోపపత్తికంగా నిరూపించారు. ఇదంతా, గ్రామనామాల అధ్యయనం వల్లే సాధ్యపడిందని నొక్కి వక్కాణించారు. కాబట్టి ఆ అధ్యయన ప్రాముఖ్యం ఎంతో మనం అంచనావేయవచ్చు.

డా॥రావుగారి ప్రతిష్ఠాత్మక కృషి మరోటి వుంది. అరకులోయ ప్రాంతంలోగల సాధారణ వ్యవహార భాషకు నిఘంటువును నిర్మించారు. అంతేకాదు, అక్కడి వనవాసులు తెలుగు నేర్చుకునే నిమిత్తం వాచకాలు, కథలు పుస్తకాలు సిద్ధంచేసారు. ఇది అపూర్వమైనది. భారతదేశం మొత్తంలో ఒక గిరిజన భాషపై వెలువడిన సమగ్ర నిఘంటువు ఇది. దీన్ని కెనడా వాస్తవ్యులు ఊవెగుస్టఫ్‌సన్‌గారు సమ్మర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లింగ్విస్టిక్స్ (Summer Institute of Linguistics) తరపున, డా॥రావు, స్థానిక గిరిజనుల సహకారంతో నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీషు, ఆదివాసి ఒరియా భాషల్లో ఆరోపాలను వాక్య వ్యవహార సరణిని కూడా చూపడం దీని ప్రత్యేకత. శ్రీ. గుస్టఫ్‌సన్‌గారు ఈ నిఘంటు నిర్మాణ విషయకంగా బాలగంగాధరరావు గారి కృషిని ఎంతగానో ప్రశంసించడం గమనార్హం.

ఆంధ్రదేశంలో, ఏ సామాజికవర్గం (కులం) వారైనా, తమ వర్గం పుట్టుపూర్వోత్తరాల్ని తెలుసుకోవాలంటే బాలగంగాధరరావుగారినే సంప్రదిస్తారు. దీన్నిబట్టి ఆ విషయాలపై వారికిగల అధికారమెంతో మనకు తెలుస్తుంది.

వీరికి తిక్కవరపు రామిరెడ్డి స్మారక పరిశోధన అవార్డు2000, (తెలుగు విశ్వవిద్యాలయం), కౌతా పూర్ణానందంస్మారక అవార్డు(2004), ఆచార్య గంగప్ప సాహిత్య అవార్డు(2004)లు లభించాయి.

వెలమల సిమ్మన్న గురించి...

పరిశోధకునిగా అధ్యాపకునిగా, బహువిద్యాయోగ్యతలు కలిగిన ఉత్తమవిద్యార్థిగా, పరిశోధనస్థాయి విద్యార్థులకు మార్గదర్శకునిగా, ఆకాశవాణిలో గళాన్ని వినిపిస్తూ, తనబాణీలో తెలుగు సాహితీ రంగంలో కలాన్ని నడిపిస్తూ, సభల్లో, సెమినార్లలో, ప్రసంగాల ద్వారా సాహితీ అభిమానుల్ని ఆకర్షిస్తూ, విశ్వవిద్యాలయ స్థాయిలో మూల్యాంకకునిగా మన్ననలు పొందుతున్న, ఆచార్య వెలమల సిమ్మన్న గారు శ్రీకాకుళం జిల్లా, తిమడాం గ్రామంలో 1955 సం లో శ్రీమతి వి. ఆరుద్రమ్మ, డాక్టర్ వి. కృష్ణమూర్తి పుణ్య దంపతులకు జన్మించారు. వీరి ప్రాథమిక విద్య అక్కడే పూర్తి చేశారు, ఇంటర్ నరసన్నపేట ప్రభుత్వజూనియర్ కాలేజిలోనూ, ఉన్నత విద్యాభ్యాసం విజయనగరం ఎం. ఆర్. కళాశాలలోనూ, ఎం. ఎ. ఆంధ్ర విశ్వకళా పరిషత్తులోనూ చదివారు. అంతటితో ఆగక "డాక్టరేట్ పట్టాను కూడ చేపట్టారు. ఆంధ్రవిశ్వ కళాపరిషత్ స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో తెలుగు శాఖలో అధ్యాపక ధర్మం నిర్వహిస్తూ, విద్యార్థుల మస్తిష్క క్షేత్రాల్లో అక్షరబీజాలు వెదజల్లుతూ, ఉత్తమ ఫలాలు అందుకుంటూ, తెలుగు సాహితీ సరస్వతికి సేవలందిస్తున్నారు. "A Teacher is always a learner" (ఉపాధ్యాయుడు నిత్యవిద్యార్థి) అన్న సూక్తిని సార్థకం చేస్తూ, సిమ్మన్న గారు అనేక డిప్లమోలు సాధించి విద్యార్థిలోకానికి ఆదర్శంగా నిలిచారు.

డాక్టర్. పి. వి. ఎల్. సుబ్బారావు. (ప్రవంతి)

ఎం. ఎ చదివే రోజుల్లో ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి బోధనా విధానానికి ఆకర్షితులై అదే రీతిలో పాఠ్యాంశ విశ్లేషణం వివరణం చెయ్యాలనే దీక్షతో పట్టుదలతో అధ్యయనం చేస్తున్న ‥శాన్ని కూలంకషంగా పరిశీలించి, క్లిష్టమైన పాఠ్యాంశాన్ని సైతం సులభమైన పద్ధతిలో దూరవిద్యా కేంద్రాల్లో ప్రత్యేకంగా నిర్వహించే తరగతుల్లో బోధిస్తున్నారు. సిమ్మన్న బోధనకు సంబంధించిన తరగతి ఉన్నదని తెలుసుకొన్న విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో హాజరవుతారని చెప్పడం సహజోక్తి మాత్రమే.

పిమ్మన్నలో జిజ్ఞాస మిక్కిలి ఎక్కువ. 'పట్టేనేన్ని విడిచి పెట్టరాదు'. అన్నట్టు, పట్టిన పట్టును సాధించటంలో ఉడుము కూడా పిమ్మన్నగారి ముందు తక్కువేనని చెప్పవచ్చు. ఎంత దీక్ష లేకపోతే ఆయన సంస్కృతం, హిందీ, తమిళం, ఉర్దూ, లింగ్విస్టిక్స్, ట్రాన్స్‌లేషన్, ఫంక్షనల్ ఇంగ్లీషు, మొదలైన అంశాల్లో 7 డిప్లొమోలు పొందగలుగుతారు. ఈ డిప్లొమోలు వారు రచించే "తెలుగు భాషా చరిత్ర"కు బహుముఖంగా ఉపకరించాయని చెప్పటంలో అతిశయోక్తిలేదు.

పిమ్మన్న గ్రంథాలు ఎక్కువగా తెలుగును ప్రత్యేకంగా అధ్యయనం చేస్తున్న విద్యార్థులకే కాకుండా సర్వీస్ కమిషన్ ద్వారా తెలుగును ప్రత్యేక విషయంగా పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. ఇంతకు ముందు తరంలో స్పెషల్ తెలుగు విద్యార్థులకు 'స్ఫూర్తిశ్రీ' భాస్కరరావు గారి గ్రంథాలు ఎంతో ఉపయుక్తంగా ఉండేవి. ఈ తరంలో పిమ్మన్న 'మరో స్ఫూర్తిశ్రీ' అని చెప్పటం సముచితం. ఏ అంశం మీద వ్యాసం రాయాలన్నా, ఏవిషయం మీద గ్రంథం రాయాలన్నా, పిమ్మన్న బహుగ్రంథ పరిశీలన చేస్తారు అని వారి రచనల్ని చదివినప్పుడు తెలుస్తుంది.

పిమ్మన్న ఒక సెమినార్‌కు వ్యాసం రాసినా, పాఠ్యాంశం మీద వ్యాసం రాసినా, ప్రత్యేక సదస్సులకు, సంచికలకు వ్యాసాలు రాసినా వాటిని పరిశోధనాత్మకమైన ప్రణాళికతో రాసి, గ్రంథరూపంలో తీసుకురావాలనే ఆలోచనతో ఉంటారని చెప్పటానికి, ఆయన ప్రచురించిన గ్రంథాలేసాక్ష్యం.

పరిశోధనా గ్రంథం రచనతో పరిపూర్ణత సాధించామని చేతులు దులుపు కొనే వారు లెక్కకు మిక్కిలిగ ఉన్న ఈ రోజుల్లో నిరంతర గ్రంథరచన, ప్రచురణ చేస్తూ ఆర్థికభారాన్ని సైతం లెక్కించకుండా సాహిత్య సేవ చేస్తున్న పిమ్మన్నగారు ప్రశంసనీయులు

డాక్టర్. గుమ్మా సాంబశివరావు. (విశాలాంధ్ర)

'కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహాపురుషులవుతారు" అనే ఆర్యోక్తికి ప్రబల నిదర్శనం ఆచార్య వెలమల పిమ్మన్న.

"గురువుని మించిన శిష్యులు" అని పెద్దలు అంటారు.మరి ఆ కోవలోకి వస్తారు ఆచార్య సిమ్మన్న. ఎందుకంటే కవి సార్వభౌముడు శ్రీనాథుడు అంటే ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తిని తెలుగు సాహిత్య లోకంలో గుర్తు చేసుకోని వారుండరు. తెలుగు సాహిత్య జ్యోతుల్ని ఆంధ్రలోకానికి పరిచయం చేసిన మహామహావులు ఆచార్య కొర్లపాటి. "అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న" అని పెద్దలు అంటారు. ఇది అక్షర సత్యం చేశారు ఆచార్య సిమ్మన్న. ఆచార్య కొర్లపాటి వారి శిష్యరికంలో తీర్చిదిద్దబడిన సాహితీ ఆణిముత్యం సిమ్మన్న.

ఆచార్య సిమ్మన్న గారి మూర్తిమత్వం చూస్తే ఇంత నిరాడంబరులా అన్పిస్తుంది మనకి. ఎప్పుడూ చెరగని చిరుదరహాసం కన్పిస్తుంది. వీరిలో పరిశోధనాశక్తి, రచనాశక్తి, బోధనాపటిమ, కొట్టొచ్చినట్లు కన్పిస్తాయి.

ఆచార్య సిమ్మన్న గారు నేటి వరకు వివిధ అంశాలపై 160కి పైగా పరిశోధన వ్యాసాలు రాశారు. 26 గ్రంథాలు ప్రచురించారు. వీరి గ్రంథాలు సంస్కృత కళాశాలలో తెలుగు, సంస్కృతం చదువుతున్న విద్యార్థులకూ, డిగ్రీ కళాశాలలో ప్రత్యేక అంశంగా తెలుగు అధ్యయనం చేస్తున్న విద్యార్థులకూ, మిక్కిలి ఉపకరిస్తాయి. అంతేకాదు సివిల్ సర్వీస్, యు. పి. ఎస్. సి; ఎ. పి. పి. ఎస్. సి. లాంటి సర్వీస్ కమీషన్ ద్వారా తెలుగు ప్రత్యేక విషయంగా పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి.

"దర్శిని" అనే పరిశోధనా గ్రంథాన్ని 1994లో ప్రచురించారు. దీనిలో ఎనిమిది వ్యాసాలున్నాయి. "సాహిత్యంలో స్త్రీ", "మాట అరవైఏళ్ళ తెలుగు జర్నలిజం", "ఉత్తమ వ్యాస స్రష్ట - బాపిరాజు", "సాహిత్యంలో చిత్రలేఖనం", "ఆంధ్రచిత్రకారులు, -అపూర్వ ప్రతిభ", "బాపిరాజు సాహిత్యం - బాపూజీ ప్రభావం", "సాహిత్యంలో నవ్వులు", "బాపిరాజు సాహిత్యం - మనోవిశ్లేషణ" అనే వ్యాసాలు, బాపిరాజు మీద రచయితకున్న ప్రత్యేక పరిశీలనాశక్తినీ, ఆసక్తినీ, రచయిత బహుముఖ ప్రజ్ఞాపాటవాల్ని దర్శింపజేస్తున్నాయి.

ఆచార్య సిమ్మన్న పిహెచ్. డి. పరిశోధనా గ్రంథం 'అడివి బాపిరాజు కథలు - కవిత్వం, పరిశీలన". ఈ గ్రంథం 1995 లో ప్రచురించబడింది. ఈ సిద్ధాంత

గ్రంధం 1985లో ఆంధ్ర విశ్వకళాపరిషత్ నుంచి రఘుపతి వెంకటరత్నం నాయుడు బంగారు పతకాన్ని పొందింది. సిమ్మన్నగారు ఈ సిద్ధాంత గ్రంథాన్ని మూడే మూడు అధ్యాయాల్లో అత్యద్భుతంగా వింగడించారు. మొదటి అధ్యాయంలో బాపిరాజు సాహితీ జీవితాన్ని గూర్చి వివరించారు. రెండో అధ్యాయంలో బాపిరాజు కథా వైశిష్ట్యంలో వస్తువైవిధ్యం, ఎత్తుగడలు, కథాకథనం, పాత్రలు, సంభాషణలు, వర్ణనలు, శీర్షికలు, ముగింపు, భాష - శైలి అనే ఉపవిభాగాలు చేసి వివరించారు. మూడో అధ్యాయంలో బాపిరాజు కవితా సొబగుల్ని వివరిస్తూ భావకవిత్వం, బాలగేయాలు, వచన కవిత్వం, ఛందస్సు అనే ప్రకరణాలుగా విశ్లేషించారు. ఈ సిద్ధాంత గ్రంథం ఎంతో మంది పరిశోధకులకు, ఆదర్శ ప్రాయమవుతుందని నిస్సంకోచంగా చెప్పవచ్చు. 1996 లో "కళాతపస్వి బాపిరాజు" అనే వ్యాస సంపుటిని ప్రచురించారు. అందులో "బాపిరాజును తీర్చిదిద్దిన త్రిమూర్తులు", నవలాకారుడుగా బాపిరాజు", "బాపిరాజు కథాశిల్పం", "దళితజనోద్ధారకుడుగా బాపిరాజు", "మహావక్తగా బాపిరాజు", ప్రథమాంధ్రచలన చిత్రకళా దర్శకుడుగా బాపిరాజు", "లలిత కళలు - బాపిరాజు", "తెలుగు సాహిత్యంలో బాపిరాజు స్థానం " అనే పది వ్యాసాలున్నాయి.

మధుర శ్రీనాథ, కవికోకిల, గుర్రం జాషువామీద అనేక మంది మేధావులు, వివిధ కోణాల్లో పరిశోధనలు చేశారు. వారిలో సిమ్మన్నగారు కూడా వుండడం మనం గమనించాలి. 'జాషువాపిరదౌసి - ఒక పరిశీలన' అనే గ్రంథాన్ని 1999లో ప్రచురింగారు. ఈ గ్రంథంలో అడుగడుగునా సునిశిత పరిశీలన కన్పిస్తుంది.

బాల వ్యాకరణం (సంజ్ఞ, సంధి, సమాస పరిచ్ఛేదాలు - విశ్లేషణ) అనే గ్రంధం 2000లో ప్రచురించబడింది. ఏ విద్యార్థి కూడా అమ్మో వ్యాకరణం అని భయపడకుండా సేద తీర్చేమార్గం చూపి, వివరణాత్మకంగా విశ్లేషించి, వెలువరించారు సిమ్మన్నగారు. ప్రముఖుల మన్ననల్ని ప్రశంసల్ని కూడా అందుకున్నారు.

ఆచార్య సిమ్మన్న గారిది ప్రణాళికాబద్ధమైన జీవితం, ఆయన్ని తరచిచూసిన ప్రతివారికీ ఈ విషయం అర్థమవుతుంది. ప్రబంధ సాహిత్యంమీద కూడా వారు దృష్టి సారించి 'రసతరంగిణి' అనే వ్యాస సంపుటిని 2000లో ప్రచురించారు. దీనిలో నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, నాచనసోమన, శ్రీనాథుడు, పోతన, అన్నమయ్య, తంజావూరు, నాయకరాజుల సాహిత్యంగూర్చి పరిశోధనాత్మకంగా వివరించారు.

'ప్రబంధ సాహిత్యం - వ్యాకరణం'లో ప్రబంధ సాహిత్యంపై సిమ్మన్న గారికున్న పటుత్వం, వ్యాకరణంపై ఎన్ని కోణాల్లో పరిశోధన చెయ్యవచ్చో తెలియజెప్పుతున్న తీరు బహుధా, ప్రశంసనీయం. ఒక విషయాన్ని తీసుకొని సునిశితంగా పరిశీలించి దాని అంతుచూడడం సిమ్మన్న గారి ప్రత్యేకత విశిష్టత కూడా. "తెలుగు సాహిత్య విమర్శ" 2001లో ప్రచురించారు.

డాక్టర్.॥ బి. గోవిందనాయుడు (భావవీణ)

'సాహితీకిరణాలు ' అనే వ్యాస సంపుటిని సిమ్మన్నగారు 2002 లో ప్రచురించారు. వివిధ సదస్సుల్లో సమర్పించిన పది పరిశోధనా పత్రాలు ఈ సంపుటిలో ఉన్నాయి. తొలి తెలుగు దళిత కవితా సంకలనంగా డా కొండపల్లి సుదర్శనరాజు సంకలనం చేసిన 'దళిత కవిత' ను నిర్ణయించటంలో ఎంతో విజ్ఞతను ప్రకటించారు. తెలుగు సాహిత్యంలో ముస్లింల పాత్రను గూర్చి, దువ్వూరి వారితాత్త్విక చింతనను గూర్చి, తెలుగు సాహిత్యంలో పేరడీనిగూర్చి, రాయల కవితా వైభవాన్ని గూర్చి, అష్టదిగ్గజ కవుల- రచనా వైశిష్ట్యాన్ని గూర్చి , చేమకూర రచనా చమత్కృతిని గూర్చి, మహోన్నత మూర్తి మాడపాటిని గూర్చి, జానపద సాహిత్యంలో పాశ్చాత్యుల కృషిని గూర్చి, ప్రముఖ పత్రికా సంపాదకుల సంపాదకీయాలను గూర్చి, సహృదయ పాఠకుల్ని రంజింపజేసే రీతిలో రచించారు. సిమ్మన్నగారి వ్యాసంలో స్పష్టత, చక్కటి ప్రారంభం, మంచి ముగింపు ముప్పేటలుగా అల్లుకొని ఉండి, అది ముచ్చట గొల్పేరీతిలో ఉంటుందని చెప్పడం సముచితం. "సహృదయలహరి" 2003లో ప్రచురించారు. విమర్శ- వివేచన, నాటకం - అనుశీలన, ఆధునిక సాహిత్య విమర్శ అనే గ్రంథాలు 2005లో ముద్రించారు. 2006లో తెలుగు భాషా దీపిక, ప్రముఖ భాషా శాస్త్రజ్ఞులు అనే రెండు గ్రంథాలు ప్రచురించారు.

డాక్టర్ ॥ గుమ్మా సాంబశివరావు. (విశాలాంధ్ర)

"తెలుగు సాహిత్యవిమర్శ"లో ఆచార్య వెలమల సిమ్మన్న గారికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. దీనికి కారణం ఇప్పటికే వివిధ పత్రికల్లో ప్రచురించిన వీరి పరిశోధనా వ్యాసాలు మాటఅరవైకి పైగా వున్నాయి. భారతి. నవభారతి, తెలుగు, తెలుగువాణి, తెలుగువిద్యార్థి. వాఙ్మయి, శ్రీవాణి, స్రవంతి, సమాలోచన, సాధన,

ప్రసారిక, జయంతి, భావవీణ, మూసీ, నడుస్తున్న చరిత్ర, చినుకు, విశాలాంధ్ర, ఆంధ్రపత్రిక, ఆంధ్ర ప్రభ, ఆంధ్రజ్యోతి మొదలైన అనేక పత్రికల్లో నేగాక, ప్రత్యేక, విశిష్ట, షష్టి పూర్తి సంచికల్లో వీరి వ్యాసాలు ముద్రణకు నోచుకున్నాయి.

ఇంతకంటే విశేషించి పేర్కొనలసిన విషయమేమంటే ఆచార్య సిమ్మన్నగారు అడివి బాపిరాజు సాహిత్యంపైనే అరవైకిపైగా పరిశోధనా వ్యాసాల్ని రాయడం. అవన్నీ వివిధ పత్రికల్లో అచ్చుకావడం "వెయ్యేళ్ళ తెలుగు సాహిత్య చరిత్ర"లో ఒక రికార్డు.

ఆచార్య సిమ్మన్నగారు రఘుపతి వెంకటరత్నం నాయుడు "బెస్ట్ థీసిస్" (1985) అవార్డు, ఆంధ్ర విశ్వకళాపరిషత్ "బెస్ట్ రిసెర్చర్" (1995) అవార్డు అందుకున్నారు. అంతేగాక డాక్టర్ పిల్లి శాంసన్ స్మారక సాహితీ పురస్కారం (గుంటూరు-2003), సాహితీ మిత్రులు పురస్కారం (మచిలీపట్నం-2005), "ఆంధ్రప్రదేశ్ సాహితీ సాంస్కృతిక సమాఖ్య" ఉగాది పురస్కారం (శ్రీకాకుళం-2005) ఆచార్య రొక్కం రాధాకృష్ణ సాహితీ పురస్కారం (అనకాపల్లి -2005), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషా సంఘం - ముఖ్యమంత్రి చేతులమీదుగా "భాషావిశిష్ట పురస్కారం" (హైదరాబాద్ - 2006), ఆంధ్ర సారస్వత సమితి "ఉగాది సాహిత్య ప్రతిభా పురస్కారం" (సాహిత్య విమర్శలో) (మచిలీపట్నం - 2006) లాంటి అనేక పురస్కారాల్ని, సన్మానాల్ని, అవార్డుల్ని వీరు పొందారు. వీరు నలభైకి పైగా యు.జి.సి. జాతీయస్థాయి సదస్సుల్లో పాల్గొని విలువైన, విశిష్టమైన పరిశోధనా పత్రాల్ని సమర్పించారు. ముప్పైఐదుకిపైగా రేడియో ప్రసంగాలిచ్చి ప్రముఖుల ప్రశంసల్ని అందుకున్నారు. వీరి సమర్థవంతమైన పర్యవేక్షణలో అనేక మంది డాక్టరేట్, ఎం.ఫిల్ డిగ్రీల్ని పొందారు. ఎంతటి క్లిష్ట విషయాన్నయినా అతి సరళంగా, సుబోధకంగా వ్యక్తీకరించగల నేర్పు ఆచార్య సిమ్మన్నగారి సొంతం. వీరు భాషా శాస్త్రానికి సంబంధించి 1. తెలుగు శబ్ద పరిణామం (1997), 2. తెలుగు భాషా చంద్రిక (1998) 3. తెలుగు భాషా కౌముది (2001) 4. తెలుగు భాషాతత్త్వం (2002) 5. బాపిరాజు భాషావైదుష్యం (2002) 6. ప్రపంచభాషలు (2003) 7. సంధి - తులనాత్మక పరిశీలన (2003) 8. తెలుగు భాషా దర్పణం (2004) 9. తెలుగు భాషా సంజీవిని (2004) 10. తెలుగు భాషా చరిత్ర (2004), 11. భాషా శాస్త్ర వ్యాసాలు (2004) 12.

ప్రముఖ భాషా శాస్త్రవేత్తలు (2006) 13. తెలుగు భాషా దీపిక (2006) అనే గ్రంధాల్ని రాశారు. భాషా శాస్త్రానికి సంబంధించి పదమూడు గ్రంథాల్ని తెలుగు భాషకు అందించిన ఆచార్య వెలమల సిమ్మన్న గారు అభినందనీయులు. తెలుగు భాషకు వీరుచేసిన సేవలు చిరకాలంగా వుంటాయనడంలో అతిశయోక్తిలేదు.

డాక్టర్ కొండపల్లి సుదర్శన రాజు (విశాలాంధ్ర)

"తెలుగు భాషా చరిత్ర" (2004)

ఇప్పటిదాకావున్న భాషాశాస్త్ర పుస్తకాల కంటె ఆచార్య వెలమల సిమ్మన్న రాసిన "తెలుగు భాషాచరిత్ర" భిన్నమైంది. గత ఇరవై సంవత్సరాలుగా భాషాశాస్త్రం బోధిస్తున్నారు. విద్యార్థుల నాడిని పసిగట్టారు. అన్ని పోటీపరీక్షలకు "ఆల్ ఇన్ వన్"గా సిమ్మన్న పుస్తకం రాశారు. ఈ గ్రంథం విద్యార్థులకీ, పోటీ పరీక్షల అభ్యర్థులకూ ఉపకరిస్తుంది. భాషాశాస్త్రాన్ని బోధించే అధ్యాపకులకూ మార్గదర్శకంగా వుంటుంది. ఎన్నో పుస్తకాలు చదివి, ఆకళింపుచేసుకొని అవసరమైన అంశాల్ని ఒక క్రమంలో కూర్చి అందరికీ అర్థమయ్యే విధంగా రాశారు. సిమ్మన్న ఎంతో శ్రమపడి రాశారు. అందరూ చదివేలా రాశారు. అదే సిమ్మన్న గొప్పతనం.

డాక్టర్ ద్వా. నా. శాస్త్రి(వాఙ్మయి)

ఆచార్య సిమ్మన్నగారి శైలి పఠనీయంగా, కడు కమనీయంగా సాగుతుంది. వ్యావహారిక భాషలో చెప్పదలచుకున్న అంశం మీద పూర్తి అవగాహనను పెంపొందించుకుని పాఠకులకు ద్రాక్షాపాకంగా అందిస్తారు. వాక్య విజ్ఞానాన్ని వివరించే సందర్భంలో వీరు తమదైన ధోరణిలో ఇచ్చిన ఉదాహరణలు వీరి ప్రత్యేక ఆలోచనా ధోరణికి, అభ్యుదయ దృక్పథానికి తార్కాణాలు. ఇన్ని మాటలెందుకు? ఆచార్య సిమ్మన్న గారి "తెలుగుభాషాచరిత్ర" భాషావిజ్ఞాన సర్వస్వం.

అన్ని విశ్వవిద్యాలయాల్లో ఎం.ఏ స్థాయి విద్యార్థులకు ఇది పరమ ప్రామాణిక గ్రంథం. అలాగే సివిల్, గ్రూప్ I&II, నెట్ (నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్), స్లెట్ (స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్), లాంటి అనేక పోటీ పరీక్షలకు ఇది ఎంతగానో వుపకరిస్తుంది.

కొత్తవారికి పరిచయ ప్రాయంగా, లోతు పాతులెరిగిన వారికి హృదయరంజక పునశ్చరణగా, సామాన్యులకు ఆహ్లాదకరంగా ఈ రచన కొనసాగుతుంది.

విశ్వవిద్యాలయాచార్యులుగా, విశిష్టబోధనానుభవం గడించడమే కాక, పరిశోధకులుగా, పర్యవేక్షకులుగా, విమర్శకులుగా విశేష గుర్తింపు పొందారువీరు. ఆచార్య వెలమల సిమ్మన్నగారి ప్రతిభకు, పరిశ్రమకు ఈ గ్రంథం నిలువెత్తు నిదర్శనంగా భాసిల్లుతుంది.

డాక్టర్ కొండపల్లి సుదర్శనరాజు (పీఠిక)

ఆచార్య వెలమల సిమ్మన్నగారి "తెలుగుభాషాచరిత్ర" అనే గ్రంథం అర్థ సంవత్సరంలోపే పునర్ముద్రణకు, సిద్ధం కావటం నిజంగా అభినందనీయం. ఈ గ్రంథంలో సిమ్మన్నగారి బహుముఖప్రతిభ, అవిశ్రాంత అభ్యాసం, స్పష్టమైన ప్రణాళిక ముప్పేటలుగా మూర్తీభవించాయి. ప్రసారమాధ్యమాల ప్రభావంతో పుస్తకపఠనం తగ్గిపోతున్నదనుకొంటున్న ఈ రోజుల్లో "తెలుగు భాషాచరిత్ర" గ్రంథం అచిరకాలంలోనే పాఠకులమన్ననల్ని పొందటానికి కారణం, దానిలో లభించే స్పష్టమైన సమాచార సమగ్రత్వమేనని చెప్పవచ్చు. అంటే ఇది "తెలుగుభాషాసమగ్రదర్శిని". ఇన్ని మాటలెందుకు? సిమ్మన్న "తెలుగుభాషాచరిత్ర" భాషాభిమానులకు కరదీపిక. విద్యార్థులకు వెలుగుబాట. పరిశోధకులకు ప్రామాణికం. అధ్యాపకులకు ఆధారగ్రంథం.

డాక్టర్ గుమ్మా సాంబశివరావు (పీఠిక)

సిమ్మన్నగారు "తెలుగు భాషాచరిత్ర"ను సమగ్రంగా, సులభరీతిగా విశ్లేషణాత్మకంగా వివరించారు. ఈ పుస్తకంలో సమాచారాన్ని అంశాల వారీగా విభజించడం అనేది తెలుగు సాహిత్యంతో గానీ, భాషా చరిత్రతో గానీ పరిచయంలేని వారికి సైతం ఆసక్తిని కలిగించేలక్షణం. ఓ మంచి పుస్తకం పదిమంది స్నేహితులతో సమానం. సిమ్మన్న 'తెలుగు భాషాచరిత్ర'లో ఆ సమాచారం పదిమంది భాషాశాస్త్రవేత్తల పుస్తకాల్లోని విజ్ఞానానికి సమానమని చెప్పడానికి ఏమాత్రం సందేహం లేదు. "తెలుగు భాషాచరిత్ర" మీద ఈమధ్య కాలంలో వచ్చిన గ్రంథాల్లో ఈ పుస్తకం "మేలిమిబంగారం"గా చెప్పొచ్చు.

శ్రీ సైదులు ఐనాల (ప్రజాశక్తి)

క్రీస్తుపూర్వం నుంచి నేటి వరకు జరిగిన తెలుగుభాషా వికాస, పరిణామాలను, అభివృద్ధి చరిత్రను సాంగోపాంగంగా సమగ్రంగా వెల్లడించిన గ్రంథం "తెలుగు భాషా చరిత్ర". ఇరవై సంవత్సరాల పాటు తెలుగు ఎం.ఏ విద్యార్థులకు "ఆంధ్రభాషా చరిత్ర"ను బోధించిన ఆచార్య సిమ్మన్న అనుభవంతో సాధికారికంగా ఈ గ్రంథాన్ని రచించారు.

డాక్టర్ కె.వి. రాఘవాచార్య (ఆంధ్రజ్యోతి)

ఒకప్పుడు "భాషా చరిత్ర" చదవాలంటే చాలా భయం. కాని ఇప్పుడు ఆచార్య సిమ్మన్నగారి "తెలుగు భాషా చరిత్ర" వల్ల మనకు ఆ భయం పూర్తిగా తొలగింది. 2004 జనవరిలో ప్రథమ ముద్రణ పొంది. అనతికాలంలోనే అంటే ఆరు నెలలు వ్యవధిలోనే ద్వితీయ ముద్రణ పొందడంలో ఈ గ్రంథం గొప్పతనం వెల్లడవుతుంది. త్వరలో ఈ గ్రంథం ముచ్చటగా మూడో ముద్రణకు నోచుకోబోతుంది.

పంచదారకన్నా, పనస తొనల కన్నా తెలుగు భాష మిన్న అంటారు. పెద్దలు, అది నిజమే అన్పిస్తుంది. తేనె కంటె తియ్యనైన మధుర్యాన్ని రుచి చూశారు కాబట్టే సిమ్మన్నగారు దాన్ని అందరికీ పంచే ప్రయత్నం చేశారు. ప్రపంచ భాషల్లో ఏ భాషకీ లేనంత గొప్పతనం, మాధుర్యం, విశిష్టత తెలుగు భాషకు వుంది. దాన్ని మరింత సులభతరం చేశారు సిమ్మన్నగారు. ఆ వైనం చూడాలంటే "తెలుగు భాషా చరిత్ర" పుటల్ని తెరవవలసిందే మరి.

వీరు రాసిన "తెలుగుభాషాచరిత్ర"లో 42 అంశాలున్నాయి.నిజంగా చెప్పాలంటే ఇందులో వున్న ఒక్కొక్క అంశం ఒక్కొక్క గ్రంథం. ఎందుకంటే ఆయా అంశాలు అంత విస్తృతంగా వున్నాయి. భారతీయ భాషలతో మొదలు పెట్టారు వీరు. భాషలు - వర్గీకరణల పట్టిక చూస్తే భాషా భేదాలు మనకు కళ్ళకు కట్టినట్లు కన్పిస్తాయి. ఇండో ఆర్యన్ భాషా కుటుంబానికి చెందిన వైదిక సంస్కృతం, లౌకిక సంస్కృతం, పాళీ, ప్రాకృతం, అపభ్రంశ, భాషలు, నవీనోత్తరాహభాషలు, ద్రావిడ భాషా కుటుంబం, ఆస్ట్రో - ఏషియాటిక్ భాషా కుటుంబం, టిబెటో - బర్మన్ (బర్మీస్) భాషా కుటుంబాల వర్గీకరణ వివరంగా ఇచ్చి చాలా చక్కగా విద్యార్థులకు అనుగుణంగా విశ్లేషించారు.

బ్లూం ఫీల్డు, పాణిని వ్యాకరణం "మానవ మేధాశక్తికి మహత్తర గోపురం" అన్నట్లే భాషా శాస్త్ర విద్యార్థి పరిశోధనాశక్తికీ, పరిశీలనా శక్తికీ సిమ్మన్న గారి "తెలుగుభాషా చరిత్ర" మంచి ప్రేరకం అనక తప్పదు.

ఆంధ్రం - తెలుగు - తెనుగు పదాలకు గల వివరణ చాలా విస్తృతంగా, ఆధార సహితంగా వివరించారు. ఆంధ్ర శబ్దాన్ని జాతి వాచకంగా , దేశ వాచకంగా, భాషా వాచకంగా చక్కగా విశదీకరించారు సిమ్మన్నగారు. "తెలుగు " పదాన్ని వివరిస్తూ విద్యానాధుని "ప్రతాప రుద్రీయం" , విన్నకోట పెద్దన "కావ్యాలంకార చూడామణి" లతో పాటు 'అప్పకవీయం' "లక్ష్మణరాయ వ్యాసావళి" లోని ఆధారాల్ని చూపుతూ విపులంగా రాశారు. తెలుగు పదానికి వున్న మొత్తం పదకొండు దేశీయ వ్యుత్పత్తుల్ని వివరంగా తెలిపారు.

'ప్రాఙ్నన్నయ యుగ భాషా స్వరూపం' అనే అంశంలో మరుగున పడుతున్న చాలా విషయాల్ని మరలా వెలికితీసే ప్రయత్నం చేశారు ఆచార్య సిమ్మన్న 'నాగబు' పదాన్ని గూర్చి విశ్లేషణ నూతన రీతిలో ఆవిష్కరించారు. ఱ వర్ణం, ..., వలవల గిలక, గ్రామ నామాలు, వ్యక్తుల నామాలు, సంఖ్యా వాచకాలు, వాక్యనిర్మాణాన్ని ఆధార సహితంగా నిరూపించారు. ఇప్పుడు మనం వ్యావహారికం అంటున్న పదాలు నన్నయకు పూర్వం కూడా శాసనాల్లో వున్నట్లు సోదాహరణంగా నిరూపించారు.

ఫ్రాన్సిస్ వైట్ ఎల్లిస్, రాస్మస్ క్రిష్టియన్ రాస్క్, రాబర్ట్ కాల్డ్వెల్, సర్ జార్జ్ గ్రియర్సన్, స్టెన్ కానో మొదలైన పాశ్చాత్య భాషావేత్తలు గూర్చి క్లుప్తంగా ఇచ్చిన వివరణ విద్యార్థులకూ భాషా చరిత్ర తెలుసుకో గోరిన పాఠకోత్తములకూ, పోటీ పరీక్షార్థులకూ అత్యంత ఉపయోగకరం.

ద్రావిడ భాషా కుటుంబ వర్గీకరణ చక్కగా చేశారు. ఉత్తర ద్రావిడ భాషలు, మధ్య ద్రావిడ భాషలు, దక్షిణ ద్రావిడ భాషలు, వాటి వ్యవహర్తలు గూర్చి స్పష్టంగా విపులంగా చారిత్రకాధారాలతో నిరూపించడమే కాకుండా ఇతర భాషల ప్రభావాల్ని కూడా చెప్పిన తీరు బాగుంది.

"ద్రావిడ భాషలపై ఆర్య భాషల ప్రభావం" అనే అధ్యాయంలో పదజాలం, సంధి, సమాస రచన, వ్యాకరణం, ఛందస్సు, సర్వనామాలు, విభక్తులు మొదలైన

అంశాలపై సంస్కృత భాషా ప్రభావం స్పష్టంగా కన్పిస్తున్నట్లు సోపపత్తికంగా నిరూపించారు.

"ఆర్య భాషలపై ద్రావిడ భాషల ప్రభావం", అనే అధ్యాయంలో ధ్వనులు, పదజాలం, క్రియా నిర్మాణం, సర్వనామాలు, విభక్తులు, వచనం, ధ్వన్యనుకరణ పదాలు, జంట పదాలు, తరతమ ప్రయోగం, వాక్య నిర్మాణం మొదలైన పది అంశాల్లో వున్నట్లు నిరూపించారు. "తెలుగు కన్నడ భాషల సంబంధాలు" గూర్చి చక్కగా పరిశీలించారు.

"సంధి" అనగానే మొట్టమొదట తెలుగులో గుర్తొచ్చేది శ్రీ కోరాడ రామకృష్ణయ్య గారే. తర్వాత సిమ్మన్నగారే. వీరు తెలుగు భాషలో గల సంధి నాలుగు విధాలని ఉదాహరణ పూర్వకంగా పట్టిక రూపంలో తెలిపారు.

సంధి , సమాసం, సర్వనామాలు, సంఖ్యావాచకాలు, విశేషణం, క్రియ - రూప నిర్మాణం, విభక్తి విధానం, అవ్యయం, వచనం, ఔప విభక్తికాలు, తెలుగులో పదజాలం మొదలైన అధ్యాయాల్లో గల అంశాలు పట్టికలతో సహాసోదాహరణంగా వివరించిన తీరు బాగుంది. అనేక భాషాశాస్త్ర గ్రంథాల్ని రంగరించి కాచి, వడపోసి మేలిమి బంగారంలా తయారుచేసి "తెలుగు భాషా చరిత్ర" ను మనకందించారు ఆచార్య సిమ్మన్న. భాషా విషయ వ్యావహారికంలో ఇంత వివరంగా ద్రాక్షపండులా నోటికందించిన సిమ్మన్నగారు అభినందనీయులు.

తెలుగులో పదజాలం అనే అధ్యాయంలో తెలుగు భాషా సాహిత్యాలు సంస్కృత ప్రభావానికి లోనైన తీరుమా, తెలుగు వ్యాకరణాలపై సంస్కృత వ్యాకరణాల ప్రభావాన్ని ప్రాచీన వ్యాకర్తలు వింగడించిన రీతిని సిమ్మన్నగారు చాలా స్పష్టంగా తెలిపారు.

"వాడుక భాషా పరిణామం" అనే అధ్యాయంలో 11 వ శతాబ్దం నుంచి వచ్చిన రచనల్ని నిశితంగా పరిశీలించి చెప్పిన విధానం, ప్రదర్శించిన తీరు, ఎందరెందరికో మార్గదర్శకంగా వుంది.

తెలుగు భాష గొప్పతనం గూర్చి విదేశీయులెవరో చెప్పేనంతవరకు మనం గుర్తించలేక పోవడం మన దురదృష్టం. వ్యావహారిక భాషోద్యమానికి కూడా ప్రేరణ జె. ఏ. ఏట్స్ అని తెలిపారు పిమ్మన్న. రాసే భాషకూ, మాట్లాడే భాషకు తేడా వుండడం సహజమే. కాని ఈ భేదాలు ఎక్కువైతే భాషా ప్రయోగ వ్యవస్థలో సంక్షోభం వస్తుంది. తెలుగు భాషలోనూ ఇదే జరిగింది.

"ఊరి బయట" చిన్న చిన్న గుడిసెలే కడజాతి వాళ్ల బడులు. అక్కడే వాళ్లు అక్షరాలు నేర్చుకోవాలి. వాళ్ళకు లేని అణాలు లెక్క పెట్టడానికి కూడా గ్రాంధిక భాషేనేర్పుతున్నారు. గొప్ప కులాల్లో సైతం చదువకోని వాళ్ళుగానీ, చదువుకున్న వాళ్లు గానీ, ఎప్పుడూ వాడని భాష ఆ కడజాతి వాళ్ళకు ఎందుకు నేర్పుతున్నారో నాకు అర్థం కాదు. వాళ్ళకు నేర్పడానికి అధునిక భాష పనికిరాదా ? అని ఎట్స్ అన్నట్లుగా పిమ్మన్న గారు తెలిపారు. ఆచార్య పిమ్మన్న నిర్ద్వంద్వంగా, నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా ఇక్కడ విషయం కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు.

"మాండలికాలు" అనే అధ్యాయంలో మాండలిక భేదాల్ని స్పష్టంగా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో భాషా పరంగా వుండే నాలుగు మండలాలు గూర్చి ఇచ్చిన వివరణ చాలా బాగుంది. వారి సునిశిత దృష్టికి ఇది నిదర్శనం. చదువరి చదువుతుంటే ఇంకా చదవాలి, తెలుసుకోవాలి అనే తపనతో శ్రమ లేకుండా ముందుకు నడిపిస్తుంది.

ఆచార్య పిమ్మన్న "ప్రామాణిక భాష" అనే అధ్యాయంలో ప్రామాణిక భాష గూర్చి చక్కగా వివరించారు. ఒక దేశం లేదా ప్రపంచం భౌగోళిక పరిస్థితులు, చరిత్ర తెలుసుకోవడానికి అట్లాస్ ఉపయోగపడినట్లుగా ప్రామాణిక భాష ఉపయోగపడుతుంది.

"తెలుగు భాషా చరిత్ర" లో అన్ని అధ్యాయాల్ని సాధారణ స్థాయి వ్యక్తి సైతం చదివి అర్థం చేసుకొనేంత సులభంగా , సరళంగా, సుబోధకంగా పద పట్టికలతో రచన చెయ్యడం ఆచార్య పిమ్మన్న గారి ప్రత్యేకత, విశిష్టత, కూడా.

ఆదాన ప్రదానాలు, అన్య దేశ్యాలు, అర్థ పరిణామం, ధ్వని పరిణామం మొదలైన అధ్యాయాలు 'తెలుగు భాషా చరిత్ర' లో పరీక్షార్థులకు, ముఖ్యాతిముఖ్యం.

ఏ పోటీ పరీక్షలోనైనా, అర్థ పరిణామం, ధ్వని (శబ్ద) పరిణామాలకు సంబంధించి ప్రశ్నలు లేకుండా ప్రశ్న పత్రం వుండదు. మరి అలాంటి విషయాల్ని చాలా కూలంకషంగా అభ్యర్థులకు ఉపయోగకరంగా చర్చించారు ఆచార్య సిమ్మన్న.

ప్రౌఢ వ్యాకర్త చెప్పిన 'వాక్యపరిచ్ఛేదాన్ని', అమెరికా దేశానికి చెందిన ఆధునిక భాషా శాస్త్రజ్ఞుడు నోమ్ ఛామ్స్కీ స్థాపించిన 'పరివర్తన వ్యాకరణాన్ని', ఆచార్య చేకూరి రామారావు గారి 'తెలుగు వాక్యాన్ని', 'వాక్య నిర్మాణం' అనే అధ్యాయంలో సిమ్మన్న గారు ప్రత్యేకంగా విశ్లేషించారు.

'అధికార భాషగా తెలుగు' దాని ఆవిర్భావ వికాసాలు, తెలుగు భాషా పరిస్థితిని, స్థితిగతుల్ని చక్కగావివరించారు. అధికార భాషా సంఘం, పాలకులు, భాషా వేత్తలు, మేధావులు, కళాకారులు, విద్యార్థులు, విద్యావేత్తలు, సాంస్కృతిక శాఖ, సేవా సంస్థలు ఇన్నెందుకు ఆంధ్రుడై పుట్టిన ప్రతి వ్యక్తి చేపట్టవలసిన, చేయదగిన కార్యాన్ని వివరిస్తూ 'అధికార భాషగా తెలుగు' అనే అధ్యాయంలో ఆచార్య సిమ్మన్న వివరించిన తీరు అందరిని ఆలోచింప చేస్తుంది. 'అధికారభాషగా తెలుగు' అనే అధ్యాయంలో సిమ్మన్న గారు తెలుగు భాష గూర్చి రాసిన తీరు, సూచించిన, సలహాలు, తెలుగు భాష పట్ల వారి ఆవేదనలకు దర్పణం.

అధికార భాషగా తెలుగు, ఆధునిక ప్రసార సమాచార మాధ్యమాలు, అనువాదం, తెలుగు లిపి పరిణామం, నామవాచకాలు, మాండలిక భాషా ప్రయోగాలు, తెలుగు భాషా చరిత్ర యుగవిభజన మొదలైన అధ్యాయాలూ ఆచార్య సిమ్మన్నగారి పరిశీలనా శక్తికీ, పరిశోధనాశక్తికీ మచ్చుతునకలు.

ఆచార్య సిమ్మన్న గారి 'తెలుగు భాషా చరిత్ర' తెలుగు ప్రత్యేకాంశంగా చదువుతున్న విద్యార్థులకూ, సర్వీస్ కమీషన్ నిర్వహించే పోటీ పరీక్షలకు వెళ్లే పరీక్షార్థులకూ, తెలుగు భాష గూర్చి తెలుసు కోవాలనుకునే ఆసక్తిపరులకూ, బోధకులకూ వరాలనిచ్చే కల్పవృక్షమని చెప్పొచ్చు. ముఖ్యంగా ఈ పుస్తకంలోని పట్టికలు చదువరులకు మంచి అవగాహన కలుగజేస్తూ విషయాన్ని గుర్తు పెట్టుకోనేందుకు ఉపయోగపడతాయి.

"తెలుగు భాషా చరిత్ర" కష్టమైన పేపర్. అది గుర్తుండదు. దాన్ని చదవలేం

అనుకునే వారం ఒకప్పుడు. ఇప్పుడు ఆ బాధేలేదు. ఇటీవలి కాలంలో కనీవిని ఎరుగని రీతిలో "తెలుగు భాష పుట్టుపూర్వోత్తరాలు" దగ్గర నుండి "తెలుగు పత్రికలు - భాషా పరిణామం " వరకు అన్నింటికీ వేరే పుస్తకం వెదుక్కోకుండా చాలా చక్కగా వెలమలవారు రాశారు. ప్రతి ఒక్కరి దగ్గర వుండవలసిన " భాషా విజ్ఞాన సర్వస్వం" ఆచార్య సిమ్మన్నగారి 'తెలుగు భాషా చరిత్ర'.

డాక్టర్ బి. గోవిందనాయుడు (పత్రిక)

"తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు" (2005)

కొందరి అభ్యాసం ఉద్యోగ సంపాదనతో సరి. మరికొందరు తమకంటూ ఒక స్థానం ఏర్పడే వరకు శ్రమిస్తూనే ఉంటారు. "You can improve the faculty by practice or impair it by negligence" అని అంటాడు మౌల్టన్ పండితుడు. ప్రజ్ఞకు నిరంతరం పదును పెడుతుండాలి. ఇలాంటి కృషికి ప్రతీక ఆచార్య వెలమల సిమ్మన్నగారు. వారికి నైసర్గికమైన ప్రతిభతో పాటు సారస్వత వ్యవసాయంలో నిరంతరం మునిగితేలే పట్టుదల కూడా పుష్కలంగా ఉంది. ఇంతవరకు ఆయన వ్యవసాయంలోని ఫలసాయం 26 గ్రంధాలపైనే.

ఏ శాస్త్రమైనా విద్యార్థి దగ్గరకు తీసుకువెళ్లడమే ఆచార్య సిమ్మన్నగారి ప్రతిభ. మొన్న "బాలవ్యాకరణా"నికి వ్యాఖ్యానం రాసి విద్యార్థులకు ఇంతేనా అన్పించి ఆశ్చర్యపరిచారు. నిన్న "తెలుగుభాషాచరిత్ర" రాసి ఆసక్తి కలిగించారు. ఈగ్రంధం ముచ్చటగా మూడో ముద్రణకు నోచుకోబోతుంది. దీన్ని బట్టి వీరి ప్రజ్ఞాపాటవాలు వ్యక్తమౌతున్నాయి. ఈ రోజు "సాహిత్యవిమర్శశాస్త్రం" రాసి పాఠకుల ముందు ఉంచుతున్నారు. దర్శనం కలిగిన వాడే ప్రదర్శించగలడని శాస్త్రం. శాస్త్రం లోతుల్ని దర్శించి వాటిని వివరణద్వారా, పట్టికల ద్వారా, నూతన విషయాల్ని ఆవిష్కరించడం ద్వారా చెప్పడమే వీరి ప్రత్యేకత. విశిష్టత కూడా. ఈ విధానమే పఠితను చేరదీసి ఆదరిస్తుంది.

ఆచార్య సిమ్మన్నగారి కృషికీ, శాస్త్రాభినివేశానికీ, పట్టుదలకూ ప్రతీక "తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు" (Principles of Telugu Literary Criticism) .ప్రాచ్యపాశ్చాత్య అలంకారిక ఉక్తి సహితం. ఆధునిక ప్రక్రియాసహిత విమర్శనా సిద్ధాంత సమ్మిళితం. కావ్య స్వరూప నిరూపణాత్మకం. సమగ్ర నాటక లక్షణోపేతం. ఆధునిక సాహిత్యప్రక్రియా స్వరూప వివరణం ఈ గ్రంథం.

విమర్శతో ప్రారంభమైన ఈ గ్రంథం వివిధ సాహిత్య ప్రక్రియల్ని విశ్లేషించి సిద్ధాంతీకరించడంతో పూర్తి కావడం గ్రంథ సమగ్రతకు దారి తీసింది. తెలుగు సాహిత్య విద్యార్థికి శాస్త్రపఠనంలోని జంకును ఈ గ్రంథం పోగొడుతుందనడంలో సందేహం లేదు.

డాక్టర్ డి. మీరాస్వామి (పీఠిక)

సాహిత్య విమర్శ ఎందరికో ముఖ్యంగా సాహిత్య విద్యార్థులకు, సాహితీజిజ్ఞాసువులకు 'అందని మ్రాని పండు'లానేవుంది. ఆలోటును తీర్చడానికి భాషా, సాహిత్య వ్యాకరణ రంగాల్లో విశేషకృషి చేసి, లబ్ధ ప్రతిష్ఠులైన ఆచార్య సిమ్మన్నగారు, 'తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు" అనే గ్రంథాన్ని రాశారు. ఈ బృహత్ గ్రంథం దురవగాహమైన సంస్కృత ఆలంకారిక సిద్ధాంతాల్ని, ఆధునిక విమర్శా సిద్ధాంతాల్ని పాఠకులకందరికి 'కరతలా మలకం' చేస్తుందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఇరవై సంవత్సరాలుగా ఎం. ఏ తెలుగు విద్యార్థుల కందించిన బోధనానుభంతో విద్యార్థుల గ్రహణ శీలతను, సాహిత్యాభిమానుల ఆసక్తి అభిరుచుల్ని అవగాహన చేసుకొని దురవబోధమై ప్రాచీన భారతీయ ఆలంకారిక సిద్ధాంతాల్ని, సరళ భాషా శైలితో ప్రతి విషయాన్ని అరటి పండు ఒలిచి నోటికందించినట్లు ఈ గ్రంథాన్ని పాఠకలోకానికందించారు.

డాక్టర్ నూతలపాటి చంద్రశేఖరం (వాఙ్మయి)

సాహిత్యరంగంలో విమర్శకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ప్రాచ్య, పాశ్చాత్య,

ప్రాచీన, అలంకారశాస్త్ర విషయాల్ని ఆధునిక సాహిత్య ప్రక్రియల్ని విమర్శనాత్మక దృష్టితో అధ్యయనం చేయాలన్న లక్ష్యంతో 41 అంశాలతో 'తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు' పేరిట పుస్తకం వెలువరించారు వెలమల సిమ్మన్న. నిర్దుష్ట రీతిలో విమర్శ నిర్వచనం, ప్రయోజనం, భేదాలు, విమర్శకుని లక్షణాలు చెప్పడంలో రచయిత నిశిత దృష్టి, నేర్పు కన్పిస్తాయి. విషయ అవగాహనకు తోడ్పడేలా శీర్షికల వర్గీకరణ ఉంది. వివిధ ఆలంకారికుల నిర్వచనాలు, లక్ష్యాలు, లక్షణాలు, హేతువులు, భేదాలు, కావ్యాత్మ, ప్రయోజనం, నిర్మాణం, వస్తువైవిధ్యం వంటి అంశాలను వ్యావహారిక భాషలో పొందుపరిచారు. ప్రాచ్య, పాశ్చాత్య నాటక లక్షణాలు, ట్రాజెడీ వంటి అంశాల వివరణలో రచయిత పరిశోధనా పటిమ కన్పిస్తుంది. ఆధునిక ప్రక్రియలుగా పేరొందిన కథానిక, నవల, వ్యాస లక్షణాలను కూడా వివరించి చెప్పడం బాగుంది. భావకవిత్వం మంచి హైకూలు, నానీల దాకా కవితా ప్రక్రియను పరామర్శించారు.

శ్రీ తిరునగరి శ్రీనివాస్ (ఈనాడు)

తెలుగు సాహిత్య విమర్శశాస్త్రానికి ప్రతి బింబం ఆచార్య సిమ్మన్న "తెలుగు సాహిత్యవిమర్శ సిద్ధాంతాలు."

సాహిత్య విమర్శ చదవాలంటే నాటి నుండి నేటివరకు సాహిత్య విద్యార్థులందరికీ భయమే. ఎందుకంటే విద్యార్థి చదివి, ప్రశ్నకు జవాబు రాయగలమనే నమ్మకం ఇంత వరకు ఎవ్వరూ కలిగించలేదు.

కానీ నేటి నుండి ఆ పరిస్థితిలేదు. ఎందుకంటే మనకు అరటిపండు తొక్కతీసి నోటికి అందించినట్లుగా మరింత సులభంగా, సరళంగా, సుబోధకంగా, ఆచార్య సిమ్మన్న గారు రాశారు. ఇంతవరకు విమర్శ శాస్త్రంపై ఎవరూ చేయలేని కృషిని వారు చేసి చూపారు. వారు ఏం చేశారు.? అందులో ఏయే అంశాలున్నాయో తెలియాలంటే ఆచార్యవెలమల సిమ్మన్నగారి "తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు" తప్పనిసరిగా చదవాల్సిందే.

"తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు" అనే గ్రంథంలో 41 అంశాలున్నాయి. ఇందులో ఉన్న ఒక్కొక్క అంశం ఒక్కొక్క గ్రంథం. ఈ గ్రంథాన్ని "విమర్శ - నిర్వచనం" అనే అధ్యాయంతో మొదలు పెట్టారు. అసలు సాహిత్య విమర్శ అంటే కావ్య నిర్వచనం. కావ్య హేతువులు, కావ్య ప్రయోజనాలు, కావ్యభేదాలు, కావ్యాత్మ, రససిద్ధాంతం, ధ్వని సిద్ధాంతం అనే అంశాలు చదివితే చాలు అనుకునే వాళ్ళం. సంస్కృత ఆలంకారికాలు చెప్పినవే విమర్శ సిద్ధాంతాలు అని అనుకునే వాళ్ళం. కాని అవి మాత్రమే కాదు విమర్శ శాస్త్రం చాలా విస్తృతమైందని ఆచార్య సిమ్మన్నగారు ఈ గ్రంథంలో నిరూపించారు. ప్రతి అంశాన్ని సోపపత్తికంగా వివరించడం సిమ్మన్నగారికి వెన్నతో పెట్టిన విద్య.

తెలుగు సాహిత్య చరిత్ర లో విమర్శ ప్రక్రియ పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో వచ్చిందని నొక్కి వక్కాణించారు. అది నేడు బహుళ ప్రచారంలో వుందన్నారు సిమ్మన్నగారు. ఇది అక్షర సత్యం.

ఒక గ్రంధానికి విమర్శ లేకపోతే ఆ గ్రంథంలోని విషయాలు అన్నీ సహృదయ పాఠకునకు అర్థం కాక పోవచ్చు అని స్పష్టంగా మాటిగా కావ్య ప్రయోజనాన్ని వివరించారు. ఈ గ్రంథం పరీక్షార్థులకు అత్యంత ఉపయోగకరం. మూడు, నాలుగు, ఐదు అధ్యాయాల్లో ఉత్తమ విమర్శకుని లక్షణాలు, విమర్శభేదాలు, ఆధునిక విమర్శ పద్ధతుల్ని సరికొత్త కోణంలో పారకోత్తములకూ, విద్యార్థులకూ ఉపయోగపడే విధంగా రూపొందించడం అత్యంతముదావహం.

విమర్శ అనగానే మనకు కుందుకూరి వారి "విగ్రహతంత్ర విమర్శనం" గుర్తుకు వస్తుంది. తెలుగుకు వెలుగు కల్పించి, భాషా ప్రయుక్త రాష్ట్రాల్లో భాష పేరుతో తెలుగు జాతికి చిరస్మరణీయంగా ఆంధ్ర విశ్వ కళాపరిషత్‌ను నెలకొల్పడంలో స్థిరచిత్తం, దృఢవైఖరి, కనపరచి, విమర్శ అంటే ఏమిటో "కవిత్వ తత్త్వ విచారం" ద్వారా తెలుగు లోకానికి కనువిప్పు కలిగించిన అగ్రగేణి విమర్శకులు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు. వారు నెలకొల్పిన విశ్వకళాపరిషత్‌లోని

ఆచార్యులే (సిమ్మన్న) మరల ఒక కొత్త ఒరవడిని సృష్టించారు. ఈ పరిణామం మెచ్చుకోదగ్గది.

లలిత కళలు, కావ్యహేతువులు, కావ్యవస్తువు, కావ్య లక్షణాలు, కావ్యాత్మ మొదలైన అధ్యాయాల్లో పట్టికలు ఇస్తూ చాలా చక్కగా వివరంగా విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా ఆచార్య సిమ్మన్నగారు రాశారు. విమర్శ శాస్త్రం అంటే ఇంతేనా అనే విధంగా సరళంగా సులభంగా ఉదాహరణంగా విశ్లేషించారు.

ఆచార్య సిమ్మన్న రాసిన ఈ గ్రంథం మన దగ్గర ఉంటే చాలు సాహిత్య విమర్శలో, ఏ ప్రశ్నలు, ఎలా ఇచ్చినా రాయొచ్చు అని విద్యార్థులు, ఏ విషయాన్నైనా చక్కగా ఆకళింపు చేసుకోవచ్చునని పాఠకోత్తములు, అనుకునే విధంగా కూర్చారు. రస సిద్ధాంతం అనే అధ్యాయాన్ని చాలా వివరంగా , విస్తృతంగా మనముందుంచారు.

వ్యంగ్యం ప్రధానంగా ఉన్నది ధ్వని కావ్యం. వ్యంగ్యం అప్రధానంగాఉన్నకావ్యం గుణీభూత వ్యంగ్యం, వ్యంగ్యం అసలే లేకపోతే చిత్రకావ్యం అని ధ్వని గూర్చి చెప్తూతూ ధ్వని భేదాల్ని పట్టిక ద్వారా వివరించి చెప్పడం విశేషం. ధ్వని సిద్ధాంతాలపై చర్చవిపులంగా వుంది.

ఈ గ్రంథంలో సిమ్మన్న గారు ప్రాచ్య, పాశ్చాత్య నాటకోత్పత్తి వికాసాన్ని, ఆధునిక నాటక స్వరూప స్వభావాల్ని వివరించినతీరు అత్యద్భుతంగా వుంది. భారతీయ నాటకం ప్రాచీనమైంది. తెలుగు నాటకం ఆధునికమైందని వివరించడం వల్ల విద్యార్థి అనాయాసంగా తేడాని గుర్తించి ఆకళింపు చేసుకొనే అవకాశం కల్పించారు ఆచార్య సిమ్మన్న గారు. అంతేకాక దశవిధరూపకాల్ని చక్కగా వర్గీకరించి విశ్లేషించారు.

ఆంగ్ల ప్రభావంతో వచ్చిన నవల, కథ, వ్యాసం మొదలైన ప్రక్రియల గూర్చి ఆరంభ వికాసాల్ని , భేదాల్ని విశదీకరించిన తీరు పరిశోధనాత్మకంగావుంది. వెయ్యి సంవత్సరాల తెలుగు సాహిత్యంలో ఎనిమిది వందల సంవత్సరాల సాహిత్యం సంస్కృత ప్రభావంతో వచ్చింది. మిగిలిన రెండువందల సంవత్సరాల సాహిత్యం

ఆంగ్ల ప్రభావంతో వచ్చింది. ఆచార్య సిమ్మన్న గారు ప్రాచీన సాహిత్య విమర్శ సిద్ధాంతాలనే కాక, ఆధునిక సాహిత్య విమర్శ సిద్ధాంతాల్ని, ధోరణుల్ని విడమరచి విస్తరించి విశ్లేషించి చూపారు. ఆధునిక కవితా ధోరణుల్ని పూవ గుచ్చినట్లు విశదీకరించారు.

ఈ విమర్శ గ్రంథంలో సంఘసంస్కరణ, కాల్పనిక, హేతువాద, అభ్యుదయ, దిగంబర, చేతనావర్త, విప్లవ, స్త్రీవాద, దళిత , ముస్లిం, మినీ, హైకూ, నానీ, మున్నగు కవిత్వ విమర్శలు చోటుచేసుకున్నాయి.

ఈ గ్రంథం తెలుగు ప్రత్యేకాంశంగా చదువుతున్న విద్యార్థులకూ, ఎం. ఏ. తెలుగు విద్యార్థులకూ, సి.విల్. సర్వీస్ విద్యార్థులకూ, పోటీ పరీక్షలకు,వెళ్ళే పరీక్షార్థులకూ, తెలుగు సాహిత్య విమర్శ దాని నేపథ్యం తెలుసుకోవాలనుకునే ఆసక్తి పరులకూ, బోధకులకూ ఎంతో ఉపయోగపడుతుంది.

"విమర్శ " గూర్చి ఎన్ని నిర్వచనాలు చదివినా అంతా కలగాపులగంగా ఉ న్నాయని, ఏమీ గుర్తుండడం లేదని వాటిని చదవలేం అనుకొనే వాళ్ళం ఒకప్పుడు. కానీ ఇప్పుడు ఆ బాధలేదు. తెలుగు సాహిత్యంలో ఎన్ని ప్రక్రియలున్నాయో అన్ని ప్రక్రియలు గుర్చి వివరంగా , వివరించిన గ్రంథం ఇది. తెలుగు విద్యార్థి , తెలుగు సాహిత్య పాఠకుడు, తెలుగు అధ్యాపడుకు, తెలుగు ఆచార్యుడు అన్న ప్రతిఒక్కరి దగ్గర వుండవలసిన మంచి పుస్తకం ఇది. ఒక్క మాటలో చెప్పాలంటే వెయ్యి సంవత్సరాల తెలుగు సాహిత్య విమర్శ శాస్త్రానికిప్రతిబింబం ఈ గ్రంథం.


ఏదో ఒక సర్టిఫికేట్ వస్తే చాలు ఒక ఇంక్రిమెంటు కలుస్తుంది. ఏదో ఎమ్. ఫిల్ పూర్తయితే చాలు పిహెచ్. డి. పూర్తయితే చాలు మనమే గొప్ప పరిశోధకులం అని భావించే వారు కొందరయితే , ఏదో ఒక పరిశోధన వ్యాసం రాసి, దానికే నేను చాలా గొప్పవాడనని జబ్బలు చరచుకునేవారు మరికొందరు. ఇలాంటి కాలంలో 26 గ్రంథాలు ముద్రించి , 16 గ్రంథాలు ముద్రణకు సిద్ధపరుస్తూ, 160కి పైగా పరిశోధన వ్యాసాలు ప్రచురించి, ఒక పక్క నిరంతరం తరగతులు బోధిస్తూ,

మరోప్రక్క ఎం. ఫిల్. , పిహెచ్. డి. విద్యార్థులకు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తూ తెలుగు భాషకూ , సాహిత్యానికీ ఎనలేని సేవచేస్తున్న ఆచార్య సిమ్మన్నగారు మిక్కిలి ప్రశంసాపాత్రులు.

ప్రాచీనసాహిత్యానికి సంబంధించికానీ, ఆధునిక సాహిత్యానికి సంబంధించికానీ, వ్యాకరణానికి సంబంధించి కానీ, భాషాచరిత్రకు సంబంధించికానీ, భాషా శాస్త్రానికి సంబంధించికానీ, సాహిత్యవిమర్శకు సంబంధించికానీ, ఏదో ఒక రంగంలో నిష్ణాతులు అన్పించుకున్నావారు పెక్కుమంది వున్నారు. అయితే పైన పేర్కొన్న అన్ని అంశాల్లోనూ, నిష్ణాతులు ఆచార్య వెలమల సిమ్మన్న గారు. ఇదే ఆయనగొప్పతనం. వారిలోని ప్రత్యేకత కూడా.

"కృషితో నాస్తి దుర్భిక్షం" అనే ఆర్యోక్తి ఊరికే పోదు. సిమ్మన్నగారిలాంటి నిరంతర కృషికులే దీనికి సాక్ష్యం.

డాక్టర్ బి. గోవింద నాయుడు (భావవీణ)



ఆధార గ్రంథాలు

ఆంధ్ర భాషా చరిత్రము - 1,2 భాగాలు - డా। చిలుకూరి నారాయణ రావు

ఆంధ్ర భాషా వికాసము - ఆచార్య గంటిజోగి సోమయాజి

ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు - ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యం

కళాప్రపూర్ణగిడుగువేంకటరామమూర్తి - శ్రీ గిడుగువేంకట సీతాపతి

గిడుగు రామమూర్తి జీవితం-ఉద్యమం - డా। అక్కిరాజు రమాపతిరాజు

గిడుగురామమూర్తివిమర్శనాత్మకపరిశీలన - డా వి. జానకి

గురుశిరోమణిఆచార్య తూమాటిదొణప్ప - డా ద్వా.నా. శాస్త్రి

చిలుకూరినారాయణరావు వాఙ్మయసూచిక - ఆచార్య. జి.యస్. మోహన్

జి. ఎన్. రెడ్డి. జీవితరేఖలు - తిరుపతి

జి. ఎన్. రెడ్డి. షష్ట్యబ్దిప్రత్యేకసంచిక - తిరుపతి

తెలుగు భాషా చరిత్ర(సంపాదకులు) - ఆచార్యభద్రిరాజుకృష్ణమూర్తి

తెలుగు భాషా చరిత్ర - ఆచార్య వెలమల సిమ్మన్న

తెలుగు వ్యుత్పత్తిపదకోశం(సంపాదకులు) - ఆచార్యలకంసాని చక్రధరరావు

తెలుగులో అచ్చయిన తొలి పుస్తకాలు - డా జోలెపాళెం మంగమ్మ

తెలుగు వాక్యం - ఆచార్య చేకూరి రామారావు

దొణప్పషష్ట్యబ్ది ప్రత్యేక సంచిక - అభినవసమితి

ద్రావిడభాషలు - ఆచార్య పి.యస్. సుబ్రమణ్యం

నామవిజ్ఞానము - ఆచార్య యార్లగడ్డ బాలగంగాధరరావు

ప్రపంచ భాషలు - ఆచార్య వెలమల సిమ్మన్న

బాపిరాజు భాషావైదుష్యం - ఆచార్య వెలమల సిమ్మన్న

బూదరాజు రాధాకృష్ణ రచనలు

"మనచేరా" అభినందన సంచిక - ఖమ్మం

మరోసారి గిడుగురామమూర్తి(సంపాదకులు) - ఆచార్య చేకూరిరామారావు

మూడు అరవైల దొణప్ప - అభినందనసమితి

వైకృత పద స్వరూప నిరూపణ - ఆచార్య తూమాటి దొణప్ప

సంధి - శ్రీకోరాడ రామకృష్ణయ్య

సంధి - ఆచార్య వెలమల సిమ్మన్న

రేడియో కేంద్రాల్లోని వ్యాస్యాలు :

విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ కేంద్రాలు మొ॥

త్రైమాసిక పత్రికలు :

వాఙ్మయి, తెలుగు మొ।

మాస పత్రికలు :


భారతి, కిన్నెర, ప్రతిభ,. సాహితి, ఆంధ్రపత్రిక, తెలుగు ,స్రవంతి, ఆంధ్రప్రదేశ్, భావవీణ, నడుస్తున్నచరిత్ర , మూసీ,పత్రిక, చినుకు, మొ ।


వార పత్రికలు :

ఆంధ్ర పత్రిక , ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, నవ్య. మొ

దిన పత్రికలు :

ఆంధ్ర పత్రిక, ఆంధ్ర ప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, విశాలాంధ్ర, ప్రజాశక్తి, ఈనాడు, ఉదయం, వార్త. మొ।







ప్రొ॥ వెలమల సిమ్మన్న

రచనలు

1.	దర్శిని	1994
2.	అడివిబాపిరాజు కథలు, కవిత్వం - పరిశీలన	1995
3.	కళాతపస్వి బాపిరాజు	1996
4.	తెలుగు శబ్ద పరిణామం	1997
5.	తెలుగు భాషా చంద్రిక	1998
6.	జాషువా పిరదౌసి - ఒక పరిశీలన	1999
7.	బాలవ్యాకరణం (సంజ్ఞ, సంధి, సమాస పరిచ్ఛేదాలు - విశ్లేషణ)	2000
8.	రస తరంగిణి	2000
9.	తెలుగు సాహిత్య విమర్శ	2001
10.	తెలుగు భాషా కౌముది	2001
11.	తెలుగు భాషా తత్త్వం	2002
12.	సాహితీ కిరణాలు	2002
13.	బాపిరాజు భాషా వైదుష్యం	2002
14.	ప్రపంచ భాషలు	2003
15.	సంధి - తులనాత్మక పరిశీలన	2003
16.	సహృదయలహరి	2003
17.	తెలుగు భాషా దర్పణం	2004
18.	తెలుగు భాషా సంజీవిని	2004
19.	తెలుగు భాషా చరిత్ర	2004
20.	భాషా శాస్త్ర వ్యాసాలు	2004
21.	విమర్శ - వివేచన	2004
22.	నాటకం - అనుశీలన	2005
23.	ఆధునిక సాహిత్య విమర్శ	2005
24.	తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు	2005
25.	ప్రముఖ భాషా వేత్తలు	2006
26.	తెలుగు భాషా దీపిక	2006